"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 1[illegible] పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44—00	....	రు. 58—00
6 నెలలకు	22—00	....	29—00
3 నెలలకు	11—25	....	14—50
[illegible]	3—75	....	5—00

VISALAANDHRA Phone 5301
ఉదయం
★★ Regd No. H. 201

విశాలాంధ్ర

703094

సంపుటి 19 సంచిక 220] విజయవాడ 31—10—1969 శుక్రవారం [6 పేజీలు 12 పై.

ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీ నంబూద్రిపాద్ విముఖత

మద్రాసు, అక్టోబరు 30

కేరళలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సమస్యే లేదని శ్రీ నంబూదిరిపాద్ నేడు యిక్కడ అన్నారు.

బెంగాల్‌లో రాజకీయ పరిస్థితి [illegible] వున్నదని అన్నారు. శ్రీ నంబూద్రిపాద్ కలకత్తాలో [illegible] సమావేశానికి హాజరై తిరువనంతపురం వెళ్తూ యిక్కడ ఆగారు.

కాంగ్రెస్ కార్యవర్గంలో ఆర్థిక సమస్యపై సమగ్ర చర్చ

సిండికేటుతో నిజలింగప్ప మంతనాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 30

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఈ ఉదయం సిండికేట్ వర్గానికి చెందిన నాయకులు కామరాజ్, ఎస్. కె. పాటిల్‌లతో వేరువేరుగా చర్చలు జరిపారు.

గతరాత్రి చాలా పొద్దుపోయిన తరువాత నిజలింగప్ప బెంగుళూరునుంచి ఇక్కడికి వచ్చారు. అదేరాత్రి శ్రీ మురార్జితో చర్చించారు.

రిక్విజిషన్‌కు గుజరాత్ కాంగ్రెస్ విముఖత

శ్రీ నిజలింగప్ప స్థానంలో కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకొనేందుకు ప్రత్యేక ఎ. ఐ సి సి. సమావేశం ఏర్పాటును కోరే రిక్విజిషన్ నోటీసును బలపరచబోమని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ప్రకటించారు.

రిక్విజిషన్ నోటీసుపై సంతకాలు చేయించేందుకు కొందరు కేంద్రమంత్రులు తమ అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నారని ఆయన అన్నారు.

చండీఘర్‌లో విద్యార్థుల ప్రదర్శన

చండీఘర్, అక్టోబరు 30

[illegible] కమిషనర్ ఆఫీసుముందు దాదాపు 500 మందికి పైగా కాలేజీ విద్యార్థులు నేడు ప్రదర్శన జరిపారు.

"చండీఘర్ పంజాబుదే" "[illegible]" "ఇందిరాగాంధీ [illegible]" నినాదాలు చేశారు.

శ్రీ నిజలింగప్ప సూచనకు ప్రధాని అంగీకారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 30

ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన సమస్యలన్నింటిని నవంబరు ఒకటవ తేదీన యిక్కడ సమావేశమయ్యే కాంగ్రెస్ కార్యవర్గం చర్చించదలచిన పక్షంలో చాలా సంతోషిస్తానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యీనెల 27న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు తెలియజేశారు.

అక్టోబరు 24 న శ్రీ నిజలింగప్ప రాసిన లేఖకు ప్రధాని పై సమాధానమిచ్చారు.

దశ సూత్ర పథకంలోని అంశాల అమలుపై నోటు పంపవలసిందిగా శ్రీ నిజలింగప్ప ప్రధానికి రాసిన లేఖలో కోరారు. శ్రీ నిజలింగప్ప లేఖకు ప్రధాని ఈ క్రింది జవాబు రాశారు:

మీరు బెంగుళూరు నుండి ఈ నెల 24 న రాసిన లేఖ నేడే (27 వ తేదీన) అందింది. బెంగుళూరు ఎ. ఐ సి. సి తీర్మానంతో పాటు దశసూత్ర పథకం, ఆర్థిక అభివృద్ధి పై కాంగ్రెస్ కార్యవర్గం చర్చిస్తుందని తెలిపిన విషయాలను నేను చదివాను. నాకు చాలా ముందుగా తెలియపరిచినచో ఈ విషయంపై సమగ్రమైన వివరణ సిద్ధం చేసేందుకు వీలుండేది. తగిన సమయం లేక పోయినప్పటికి ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన సమస్యలన్నిటినీ కార్యవర్గం చర్చించ దలచినచో నేను సంతోషంగా అంగీకరిస్తున్నాను.

శ్రీ నిజలింగప్ప లేఖ

అక్టోబరు 24 న శ్రీ నిజలింగప్ప ప్రధానికి ఈ క్రింది విధంగా లేఖ రాశారు:

వచ్చే నెల ఒకటవ తేదీన సమావేశం కానున్న కాంగ్రెస్ కార్యవర్గంలో చర్చనీయాంశాల్లో ఒకటి, ఆర్థికాభివృద్ధి అనే విషయం మీకు తెలిసిందే. అందులో దశసూత్ర పథకం, బెంగుళూరు ఎ ఐ సి.సి తీర్మానం కూడా వుంది. ఇవి ఎంతవరకు అమలు పెట్టబడిందో కార్యవర్గం తెలుసుకోవలసిన అవసరాన్ని మీరుగూడా అంగీకరిస్తారని అనుకుంటున్నాను. కాంగ్రెస కార్యవర్గానికి సమర్పించేవిధంగా దయచేసి మీరు ఆర్థికాభివృద్ధిపై నోటు పంపగలరు.

శ్రీ నిజలింగప్ప రాజీనామా చేయాలి

శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

హైదరాబాద్, అక్టోబరు 30

కాంగ్రెసు అధ్యక్ష పదవి నుండి శ్రీ నిజలింగప్ప తనంత తానుగా వైదొలగాలని అఖిలభారత కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య నేడిక్కడ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

కాంగ్రెసు సంస్థ అధిపతులు, కాంగ్రెసు ప్రభుత్వాల అధిపతులు కలిసికట్టుగా పని చేయాలని, దురదృష్టవశాత్తు ప్రస్తుతం అది జరగటంలేదని ఆయన చెప్పారు.

తన ఇంటివద్ద సమావేశమైన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆర్థికవిధానాలను అమలుజరపటంలో తనకుపూర్తి స్వాతంత్ర్యం లభించటం లేదని ఇందిరాగాంధి భావిస్తున్నారని ఆయన తెలియజేశారు.

ప్రాంతీయ కాంగ్రెసు నాయకులు నిరంకుశ అధికారాలను చలాయించటంతో, ప్రస్తుతం కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయని, కాంగ్రెసు నాయకులపట్ల ఇది ప్రజలిచ్చిన తీర్పని ఆయన వర్ణించారు.

ప్రస్తుతం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రజలలో నూతన చైతన్యాన్ని కల్గించారు. విప్లవవాది అయిన శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో మన దేశానికి ఆశాజనితమైన భవిష్యత్తు ఉందని ప్రజలు గుర్తించారు. ఇక ముందు కాంగ్రెసు సంస్థ ఉత్సాహ భరితమైన స్వేచ్ఛా వాతావరణంలో పయనిస్తుందని శ్రీ సంజీవయ్య చెప్పారు.

దేశం యావత్తూ ప్రస్తుతం శ్రీమతి ఇందిరాగాంధి వెనుకవుంది అని ఆయన ఉద్ఘాటించారు.

భారతదేశ ప్రజల మనస్సులను దక్షిణాది ఉత్తరాది అనే విషభావంతో కలుషితం చేయటానికి కొందరు అగ్రనాయకులు ప్రయత్నిస్తున్నారు. జాతీయ సమగతకు ప్రతి ఒక్కరూ హృదయపూర్వకంగా కృషి [illegible] కూడా కేవలం తమ స్వప్రయోజనాల కోసం ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు.

రాయలసీమకు చట్టబద్ధ బోర్డు

శ్రీ సంజీవయ్య డిమాండ్

హైదరాబాద్, అక్టోబరు 30

దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమ సమస్యలను పరిష్కరించేందుకు యింకా ఎక్కువ జాప్యం జరిగితే అవాంఛనీయమైన [illegible] అది దారితీయవచ్చునని మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేడిక్కడ హెచ్చరించారు.

పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ యిటీవల ఏర్పాటు చేయబడిన రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధి బోర్డు పట్ల తనకు ఎటువంటి విశ్వాసం లేదని శ్రీ సంజీవయ్య అన్నారు. అందువలన ఆ బోర్డుతో తాను అసోసియేట్ అవటంలేదని ఆయన పేర్కొన్నారు.

ఉపయోగకరమైన విధంగా బోర్డు పని చేయాలంటే దానికి చట్టబద్ధ అధికారాలు యివ్వాలని శ్రీ సంజీవయ్య డిమాండ్ చేశారు. రాయలసీమ అభివృద్ధిని పరిశీలించేందుకు ప్రత్యేక మంత్రిత్వ శాఖనుకూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

రాయలసీమ ప్రాంతం భారత దేశంలో బాగా వెనుకబడిన ప్రాంతమని, అందువలన ఆ ప్రాంతంపట్ల ప్రత్యేక శ్రద్ధను చూపించాలని ఆయన అన్నారు.

శ్రీశైలం, తుంగభద్ర హైలెవల్ కాలువ నిర్మాణం త్వరలో పూర్తిచేయాలని ఆయన అన్నారు. గ్రామీణ విద్యుద్దీకరణకు, భూసంపద వినియోగానికి ప్రాధాన్యతను యివ్వాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

గిద్దలూరు, మార్కాపురం తాలూకాలను కొత్తగా ఏర్పాటుచేసిన ఒంగోలు జిల్లాలో కలుపుటను కర్నూలు జిల్లావాసి [illegible] శ్రీ సంజీవయ్య [illegible]దారు.

ప్రజావసరాలు తీర్చ గలిగితేనే పార్లమెంటరీ ప్రజాస్వామ్య మనుగడ

అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్ మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 30

సమాజ అవసరాలను తీర్చగలిగినపుడే పార్లమెంటరీ ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమవుతుందని రాష్ట్రపతి శ్రీ వి వి. గిరి అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్ 57 వ మహాసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

యుద్ధం, ఆకలికి వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించడానికిచేతులు కలపవలసిందిగా రాష్ట్రపతి శ్రీగిరి, ఉపరాష్ట్రపతి శ్రీ పథక్, లోక్‌సభ స్పీకరు శ్రీ థిల్లాన్, అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్ అధ్యక్షులు ఆండ్రీ తమ తమ ప్రసంగాలలో పార్లమెంటేరియన్లకు విజ్ఞప్తి చేశారు.

రాజ్యాంగ నిర్వహణ ఒక్కటి మాత్రమే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ధ్యేయంకాదు. న్యాయసమ్మతమైన సామాజిక జీవనంలో కలసి మెలసి వుండే ప్రయోజనానికి యిది ఒక మార్గం అని ఆయన తెలిపారు.

మానవతా వ్యక్తి విలువను, ప్రాధాన్యత, భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కుకు ప్రాధాన్యత నిచ్చిన పార్లమెంటరీ విధానంలో భారత్‌కు విశ్వాసమున్నదని శ్రీ గిరి పునరుద్ఘాటించారు.

స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు మనమంతా ఉమ్మడిగా అంకితం కావాలని, తద్వారా [illegible] న్యాయం. సహకారం సూత్రాల ప్రాతిపదికపై ప్రయోజనాత్మకమైన సమాజాన్ని రూపొందించ గలుగుతామని చెప్పారు.

యుద్ధం, దారిద్ర్యంలేని ప్రపంచనిర్మాణ లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆయన ఉద్ఘాటించారు.

జాతి శక్తిని దురాక్రమణ భావాలకు అనుగుణంగాకాక శాంతికి అనుగుణంగా వినియోగించాలని ఆయన చెప్పారు.

శాంతి సాధన కర్తవ్యం ప్రతిచిన్న, పెద్దదేశ ప్రజల, నాయకులపై ఆధారపడి ఉన్నదని అన్నారు.

శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానంతో మానవుడు కనుగొన్న వాటి ఫలితాలు [illegible]

(మిగతా 2 వ పేజీలో)

కో-ఆపరేటివ్‌లకు వాణిజ్య బ్యాంకుల సహాయం

హైదరాబాద్, అక్టోబర్ 30

వ్యవసాయదారులకు రుణాలిచ్చేందుకుగాను ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోవున్న [illegible] వాణిజ్య బ్యాంకులు భవిష్యత్తులో ప్రైమరీ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలకు ఆర్థిక సహాయాన్నిస్తాయి.

మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలకు ఎరువుల వినియోగం, అధికోత్పత్తినిచ్చే విత్తనాల కొనుగోలు, యింకా యితర అభివృద్ధి విధానాల అమలుకు రైతుల అవసరాలు తీర్చేందుకు బ్యాంకులు ప్రధానంగా ఈ ఆర్థిక సహాయాన్నిస్తాయి.

జాతీయం చేయబడిన బ్యాంకుల కస్టోడియన్లు, ప్రతినిధులు రిజర్వుబ్యాంక్ డిప్యూటీ గవర్నరు సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రతినిధులు నిన్నటి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి శ్రీ యం. టి రాజు, కో-ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారు కూడ సమావేశానికి హాజరు అయ్యారు.

ఫారెస్టు బంజర్ల సాధనకై దీర్ఘకాల పోరాటం

దలో జరిగిన బ్రహ్మాండమైన హిరంగసభలో శ్రీ రాజశేఖరరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, అక్టోబరు 03

ఫారెస్టు బంజర్లకై ప్రజలు దీర్ఘకాల పోరాటాన్ని సాగించాలని అదిలాబాద్‌జిల్లా బోదలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి ఉద్ఘాటించారు.

అక్టోబర్ 21 వ తేదీన జరిగిన ఈ బహిరంగసభలో 2 వేలమంది స్త్రీలతోపాటు 0 గ్రామాలకు చెందిన 12000 మంది [illegible] హాజరయ్యారు.

బహిరంగసభకు ముందు ఫారెస్టు బంజర్ల రక్షణ పోరాటాన్ని బలపరుస్తూ 5 వేల మందికిపైగా ప్రదర్శన జరిపారు.

ఫారెస్టు బంజర్లను పంచాలనే ప్రజల డిమాండ్‌పై ఎటువంటి వాగ్దానం చేసేందుకు నిరాకరిస్తున్న ప్రభుత్వం ప్రజల డిమాండ్‌ను అంగీకరించే విధంగా చేసేందుకే దీర్ఘకాల తీవ్రపోరాటం అవసరమయిందని శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రజలు దీర్ఘకాల పోరాటాన్ని చేసేందుకు, ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొనేందుకు తయారుగా వుండాలని శ్రీ రెడ్డి ఉద్బోధించారు.

ఒక్క బోద్ తాలూకాలోనే యిప్పటికే 2 వేల మంది జైళ్ళలో వున్నారు. ఎక్కువ సంఖ్యలో అరెస్టు చేసినవారిని రెండు రోజులపాటు [illegible] వుంచవలసి వచ్చింది మరి కొంతమందిని పోలీసులు అరెస్టు చేసి లారీలలో తీసుకొనివెళ్ళి, వాళ్ళ ఇళ్ళకు 20 మైళ్ళ దూరంలో వదిలివేయటం జరిగింది. పోలీసుల నిర్బంధ కాండ ప్రజలను భయపెట్టలేదు. దాదాపు 5 వేలమంది ప్రజలు అరెస్టు అయ్యేందుకు వచ్చారు. సాగువార్ల పోరాటం ఒక తాలూకా నుండి మరొక తాలూకాకు విస్తృతమవుతుంది. ఇప్పటికే మూడు తాలూకాల్లోని ప్రజలు పోరాటంలో చేరారు.

అదిలాబాద్ జిల్లాలో సాగు భూములలోకి ఫారెస్టులు చొరబడుతున్నాయి. గతంలో వచ్చిన క్షామంవలన, చెరువుల గట్లు తెగటం వలన తాత్కాలికంగా ప్రజలు ఖాళీచేసిన 176 గ్రామాలను కూడా ఫారెస్టు ప్రాంతాల క్రింద ప్రకటించటం జరిగింది. సారవంతమయిన భూ[illegible]గల ఈ జిల్లాలో దాదాపు [illegible] 150 మంది ప్రజలు వుంటున్నప్పటికి సాగు చేసేందుకు భూమిలేదు. ఎందుకంటే ఫారెస్టు ప్రాంతంగా ప్రకటించినభూములు సాగు భూములకన్న ఎక్కువగా వున్నవి.

కొన్ని ప్రాంతాలలో స్థానిక కాంగ్రెసువాదులు, ఫారెస్టు అధికారులు చెట్లను కొట్టవలసిందిగా సత్యాగ్రహులను ప్రోత్సహిస్తున్నారు. సత్యాగ్రహంలో తప్పు చూపించేందుకే వీరు ఈవిధంగా చేస్తున్నారని, దానిని ప్రజలు గుర్తించాలని శ్రీ రెడ్డి హెచ్చరిక చేశారు. మన పోరాటం ఫారెస్టులను కొట్టివేయటం కాక, ఖాళీ ప్రదేశాలను ఆక్రమించుకోవటమే అని ఆయన గుర్తు చేశారు.

క్రమశిక్షణతోను, ధైర్యంతోను పోరాటాన్ని నిర్వహించవలసిందిగా ప్రజలకు శ్రీ రాజశేఖర రెడ్డి విజ్ఞప్తి చేశారు.

తరువాత శాసనసభ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ప్రసంగిస్తూ భూమిలేని పేదల ఉద్యమం వలన ఫారెస్టులను ధ్వంసం చేయటం జరుగు

మిగతా 2 వ పేజీలో

బంజరు సత్యాగ్రహం తాత్కాలికంగా విరమణ

బంజర్ల ఆక్రమణ కొనసాగింపు: కార్యాచరణకమిటీ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 30

బంజరు ఉద్యమంలో భాగమైన సత్యాగ్రహాన్ని నవంబరు 1 వ తేదీనుంచి తాత్కాలికంగా విరమిస్తూ బంజరు భూముల కార్యాచరణ కమిటీ నేడు నిర్ణయించింది.

అయితే బంజర్ల ఆక్రమణ పోరాటం కొనసాగుతుందని తెలిపింది.

పై నిర్ణయాన్ని కార్యాచరణ కమిటీ నేడిక్కడ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసింది.

ప్రభుత్వ బంజరు భూములను వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ పేదలకు పంపిణీ చేయుటంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఫల్యంచెందింది పేదలు బంజరు భూములను ఆక్రమించి సాగుచేస్తున్నచోట్ల ప్రభుత్వం వారికి పట్టాలను మంజూరు చేయుటానికి బదులు [illegible]భరించరాని పెనాల్టీలనువసూలుచేస్తున్నది కొన్ని ప్రాంతాలలో బెదఖళ్ళకు పాల్పడింది. భూస్వాములు, స్థానిక ధనికులు చట్ట విరుద్ధంగా భూములను ఆక్రమించి మోసపూరితంగా పట్టాలను సంపాయించారు. వారంతే ప్రభుత్వ [illegible], ఈభూములను సాగు చేయుటానికి ధనికులను అనుమతిస్తున్నదని ఆ ప్రకటనలో నిశితంగా విమర్శించారు.

ఈ ప్రభుత్వ భూస్వామ్య అనుకూల విధానాలలో విసిగిన గ్రామీణ పేద ప్రజలు వ్యవసాయ కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘం, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన బంజరు భూముల ఆక్రమణ ఉద్యమం. ఆక్రమించుకున్న భూములకు పట్టాలను

[మిగతా 2వ పేజీలో]

భద్రాచలంలో 3 వేల మంది పికెటింగ్

భద్రాచలం, అక్టోబరు 30

బంజరు భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన దాదాపు మూడువేల మంది భూమిలేని కార్మికులు కలెక్టర్ భవనంముందు పికెటింగ్ చేశారు.

ప్రదర్శకులు ఎర్రజెండాలు చేబూని దిక్కులు పిక్కటిల్లేటట్లు నినాదాలు చేశారు.

ఈ పికెటింగ్ దళానికి శ్రీయుతులు పి నాగేశ్వరరావు, భూపతిరావు నాయకత్వం వహించారు.

వినుకొండలో 26 మంది అరెస్టు

వినుకొండ, అక్టోబరు 30

రెవిన్యూ బంజర్లు పంచాలని, ఇండ్ల స్థలాలకు పట్టాలు యివ్వాలని కోరుతూ వినుకొండ తాలూకా ఆఫీసువద్ద పికెటింగు జరిపిన 28 మంది వాలంటీర్లను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

శ్రీయుతులు అల్లిపూడి, పఠాన్ లాల్ ఖాన్, ముద్దా బసవయ్య, వెంకటేశ్వర్లు గార్లు నాయకత్వం వహించారు.

నిన్న అరెస్టుచేసిన 13 మందిని 14 రోజులు రిమాండ్‌లో వుంచారు.

పిడుగురాళ్ళ సత్యాగ్రహులకు జైలుశిక్ష

పల్నాడు తాలూకా పిడుగురాళ్ళ సత్యాగ్రహులు 22 మందికి ఒక వారం జైలు శిక్షను విధించారు.

ఒంగోలులో 200 మంది సత్యాగ్రహం

ఒంగోలులో నేడు 200 మందితో ఊరేగింపు జరిగి తదనంతరం తాలూకా ఆఫీసు వద్ద సత్యాగ్రహం జరిగింది సత్యాగ్రహంలో 25 మంది మహిళలు కూడా పాల్గొన్నారు. అరెస్టులు ఏమీ జరగలేదు.

తహసిల్దారుకు బంజరు ఉద్యమనాయకులు ఒక మెమోరాండం సమర్పించారు. సమస్యలను పరిశీలించగలనని తహసిల్దార్ హామీ యిచ్చారు.

శ్రీయుతులు ముక్కల వెంకటసుబ్బయ్య, ఎద్దు సుబ్బారావు, కరాటి బలరామరెడ్డి, నల్లూరి అంజయ్య, నాతాని వెంకటస్వామి పిన్నిక మల్లయ్య సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు.



పురజనుల కోరికపై "మనుషులు మారాలి" చిత్రం విజయవాడ - లీలా మహల్‌లో 5 వ వారం పొడిగింపు

గుంటూరు గౌరీశంకర్ హొటల్ కార్మికుల సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 30

గుంటూరులో చాంబర్ ఆఫ్ కామర్సు భవనం సమీపంలోవున్న గౌరీశంకర్ కాఫీ హోటల్ యజమాని కార్మికవ్యతిరేక చర్యల్ని నిరసిస్తూ ఆ హోటల్ కార్మికులు సమ్మె సాగిస్తున్నారు.

ఈ హోటల్ యజమాని 21 వ తేదీరాత్రి ముగ్గురు పనివారిని నోటీసులేకుండా అక్రమంగా పనినుండి తొలగించారు. హోటల్లో ఆదివారంనాడు యజమాని పాచిపోయిన అన్నంపెట్టి కార్మికులను తినమన్నారు దానికి కార్మికులు నిరాకరించినందుకు కక్షతో యజమాని ఈ చర్యను తలపెట్టారని తెలియవచ్చింది.

యజమాని ఈ రోజున పోలీసులను రంగంలోకిదించి హోటల్ను నడిపిస్తున్నారు. కార్మికులను బానిసలకన్నా హీనంగా చూసే గుంటూరులోని సెంట్రల్ కేఫ్ యజమాను ఈ యజమానికి వత్తాసుగా గౌరీ శంకర్ కాఫీ హోటల్ముందు చేరి కార్మికులను రెచ్చగొట్టే పనులకు పూనుకొంటున్నారు.

సరకుల మార్పిడిపై భారత్-తూ. జర్మనీల ఒప్పందం

తూర్పుబెర్లిన్, అక్టోబరు 21

1970 లో సరకుల మార్పిడికి సంబంధించిన ఒప్పందంపై భారత్ - తూర్పు జర్మనీలు నేడు సంతకాలు చేశాయని తూర్పు జర్మనీ వార్తాసంస్థ తెలిపింది.

తూర్పుజర్మనీ విదేశాంగ మంత్రిత్వశాఖ డైరెక్టరు జనరల్ గూంటెర్ వెటూస్కాచ్, భారతీయ అధికారి శ్రీ యన్. వి పైనల్ ఒప్పందానిపై ఉభయదేశాల తరపున సంతకాలు చేశారు.

ప్రధానంగా యంత్రపరికరాలు, పాలిగ్రాఫిక్ యంత్రాలు, ట్రాక్టర్లు, ఎరువులను తూర్పు జర్మనీ సరఫరా చేస్తుంది. కాఫీ, తేయాకు, జనపనార, కుట్టుమిషన్లు, బ్యాటరీలు, జౌళి లాంటి పారిశ్రామిక ఉత్పత్తులను భారతదేశం సరఫరా చేస్తుంది.

దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ నిజామాబాదు మీటర్ గేజ్ సెక్షన్లో చికనూర్ తలమాడుల స్టేషన్ల మధ్య గూడ్సు రైలు వ్యాగన్ ఒకటి నేడు పట్టాలు తప్పింది. 21 వ్యాగన్లు తలకిందులయ్యాయి.

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగం

(వ పేజీ తరువాయి)

తుందనే వార్తలను ఖండించారు.

ఫారెస్టు బంజర్లు పాడవటానికి ఫారెస్టు శాఖ కాని, కాంగ్రెసు వర్గంలోను వున్న ఆపీసీతే కారణమని ఆయన పేర్కొన్నారు. ఫారెస్టు కంట్రాక్టర్లు అయిన కాంగ్రెసు నాయకులు మనకు తెలియదా? పలేషలాదాలు సంపాదించేందుకు వారు అటవీసంపదను పాడుచేయటంలేదా? అని శ్రీ రాజేశ్వరరావు ప్రశ్నించారు.

తీవ్ర పోరాటం లేనిదే ప్రభుత్వం ప్రజలకు ఏమీ యివ్వదని శ్రీ రాజేశ్వరరావు అన్నారు. మొదట వ్యతిరేకించి, నిర్బంధ విధానాలను అమలుజరిపినప్పటికి ప్రజలు పెద్ద సంఖ్యలో పోరాటం జరిపితే, ప్రభుత్వం వారి కోర్కెలను ఆమోదించక తప్పదని అన్నారు.

శాసనసభలో మీకొరకు మేము పోట్లాడుతాం. ఇక్కడ మీరుజరిపే పోరాటమే మాకు బలాన్నిస్తుంది.

భూస్వామ్య విధానాలను నిర్మూలించేందుకు, భూసంస్కరణలకు జరిగే పెద్ద పోరాటంలో బంజర్లకై పోరాటం ప్రారంభం మాత్రమేనని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం కార్యదర్శి శ్రీమతి బ్రిజ్ రాణి గౌడ్ ప్రసంగిస్తూ బంజరు పోరాటంలో మహిళలు నిర్వహించినపాత్రను అభినందించారు. ఈ పోరాటంలో స్త్రీలు పాల్గొనటం ద్వారా పోరాటానికి ప్రోత్సాహం లభించింది, ప్రోత్సాహం కలిగిస్తే మరి కొంత మంది మహిళలు పోరాటంలో పాల్గొంటారు అని ఆమె అన్నారు.

విజయాన్ని సాధించేందుకు మరికొన్ని అడ్డంకులు, అవరోధాలు, యిబ్బందులు ఎదుర్కొనేందుకు తయారుగా వుండవలసిందిగా సభకు అధ్యక్షత వహించిన శ్రీ రాజిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఫారెస్టు బంజర్ల ఆక్రమణ పోరాటం క్రమంగా ఉధృతమవుతున్నది. మూడు తాలూకాల్లోని 30 కేంద్రాలకు వ్యాపించింది. యిప్పటికి 7000 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు.

ఉల్బ్రిక్ట్‌తో చర్చలకు బ్రాంట్ సంసిద్ధత

హాంబర్గ్, అక్టోబరు 29

తూర్పుజర్మనీ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు వాల్టరు ఉల్బ్రిక్ట్‌తో చర్చలు జరిపేందుకు తనకేమీ అభ్యంతరంలేదని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్ నేడు ఒక పచ్చిత వారపత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

చదవండి! చదివించండి!!

లెనిన్ శత జయంతి సందర్భంగా

సాహిత్య వారోత్సవం

1969 నవంబరు 2 నుండి

25% ప్రత్యేక తగ్గింపు

1.	సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం	1–80
2.	రష్యాలో విప్లవ దినాలు	2–00
3.	చదువు జగచ్చతువు	0–90
4.	విప్లవ పదజాలం	1–20
5.	సోవియట్ యూనియన్లో అంటువ్యాధులను అదుపులోకితెచ్చుట.	0–50
6.	శాంతియుత సహజీవనం	0–90
7.	నా బాల్యసేవ	3–20
8.	లెనిన్ గురించి ఆత్మబంధువుల స్మృతులు	1–80
9.	లెనిన్ గురించిన సంస్మృతులు	0–55
10.	మార్క్సు ఏంగెల్సు మార్క్సిజం	2–70
11.	మిత్రుని హృదయం	1–80
12.	నా విశ్వవిద్యాలయాలు	1–70
13	షోలకోవ్ కథలు	1–30
14.	మనకు వినబడని ధ్వనులు	0–60
15.	సోషలిజం వర్తమానం భవిష్యత్తు	0–20
16.	లెనిన్ సంక్షిప్త జీవిత చరిత్ర	0–80
17.	తొలి ఉపాధ్యాయుడు	0–70
18.	బ్రెస్టుదుర్గ వీరులు	0–95
19.	తల్లి భూదేవి	0–90
20.	అయిలీత	1–75
21.	గొడ్డ కాపరిగాథ	0–80
22.	తిమూరు అతనిదళం	1–30
23.	సెర్యోష	1–00
24.	తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	1–70
25.	మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	4–00
26.	పచ్చాయి పంచిరోజులు	3–00
27.	సోవియట్ విద్యాలయాలు–బోధనా సమస్యలు	3–00
28.	ఐకోస్లోవేకియాసంఘటనలు	0–15
29.	మార్క్సిస్టు తత్వశాస్త్రము	5–00
30.	గతితార్కిక భౌతిక వాదం సంగ్రహ పాఠం	2–00
31.	భారతదేశం రష్యా విప్లవం	2–50
32.	పార్టీ విద్యాలయాల పాఠ్యక్రమం 1వ భాగము	0–60
33.	,, ,, 2వ భాగము	1–50
34.	సోవియట్ శాస్త్రపరిశోధనలు	4–50
35.	రవీంద్రుని రష్యాలేఖలు	1–00
36.	సోషలిస్టు సమాజపు ఆర్థిక ప్రగతి	1–80
37.	మధ్య ఆసియాలో సోషలిజం	1–00
38.	ఆసియా జాగృతి	0–75
39.	చుక్ గెక్ అన్నదమ్ములు	1–50
40.	శాంతిదళం నిజస్వరూపం	0–75

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

ADMARK

రాష్ట్రమంతటా మహోధృతంగా బంజరు పోరాటం:

నూజివీడు లాఠీఛార్జీలో 100 మందికి గాయాలు : ఒకని పరిస్థితి విషమం

విజయవాడ, అక్టోబరు 29

ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వాన రాష్ట్ర వ్యాపితంగా మహోధృతంగా సాగిపోతున్న బంజర్ల ఆక్రమణ పోరాటంలో భాగంగా యీనెల 27 నుండి ప్రారంభం అయిన రెండవ ఘట్టం ఉచ్ఛ స్థాయికి చేరుకొంటున్నది.

అనేకచోట్ల బంజరు ఆక్రమణలు సాగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలముందు సత్యాగ్రహం, పికెటింగ్‌ల రూపంలో ప్రత్యక్ష కార్యాచరణ జరుగుతున్నది. పలుచోట్ల లాఠీచార్జీలు, వేలాదిమంది అరెస్టులు జరుగుతున్నాయి. నూజివీడులో నేడు పోలీసులు అమానుషంగా లాఠీచార్జి జరిపి 100 మందని గాయపరిచారు. దివి తాలూకాలో మూడుచోట్ల 1500 మంది సత్యాగ్రహం చేశారు. విజయవాడ, మధిర, ఖమ్మం, కొత్తపేట, వినుకొండ, జనగాం, నర్సంపేట, కందుకూరు, నర్సారావుపేట, బందరు, సిరిసిల్ల, వరంగల్, రేపల్లె, తెనాలి, ఒంగోలు, గన్నవరం, ములుగు, మెదక్ తదితర ప్రాంతాలలో అప్రతిహతంగా ప్రత్యక్ష కార్యాచరణ జరుగుతున్నది.

నూజివీడు లాఠీఛార్జీలో 100 మందికి గాయాలు

రేపల్లె, ముక్కొలపాడు, అన్నవరం, చొప్పలపాడు, గొల్లపల్లి, రంగనగూడెం లకు చెందిన 200 మంది బంజరు సాగుదార్లు తాశీల్దారు ఆఫీసు ముందు నేడు పికెటింగ్ జరిపారు.

తాలూకా బంజరు ఉద్యమ నాయకులు శ్రీయుతులు చలసాని జగన్నాధరావు, కలగర గంగాధరరావు, పోడిమెల్ల పుష్పనాథం, ఏమండ సుబ్బయ్య, పల్లెపాము సుబ్బారావు, ఎలమర్తి పరమానందం, జోగి శోభనాద్రి, పత్తిపాటి బాలసుందరం, పసుపులేటి నారాయణ, శ్రీమతి చలసాని అన్నపూర్ణ పికెటింగుకు నాయకత్వం వహించారు. శాంతియుతంగా పికెటింగ్ జరుగుతుండగా పోలీసులు అమానుషంగా లాఠీచార్జి జరిపారు. వంద మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి. శ్రీ బల్లా వెంకయ్య అనే 85 సంవత్సరాల బంజరు సాగుదారుని పరిస్థితి తీవ్రంగావుంది. శ్రీ జగన్నాధరావుని పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీయుతులు ముల్లంగి సంగీతరావు, ముల్లంగి వెంకయ్య, మెరుగు సోమయ్య, చేబత్తిన ఆంథోని, ముల్లంగి లక్ష్మయ్య, కలపాల సిద్ధయ్య, చౌటపల్లి బాలసుందరం, అగ్నిపర్తి నాగేశ్వరరావు ముల్లంగి దాసు, పేరపూడి దాసు, కాటూరి ప్రకాశం, ఏమండ సుబ్బయ్య, ఎలమర్తి పరమానందం, పసుపులేటి నారాయణ జాలిపర్తి రాఘవయ్య, పత్తిపాటి బాలసుందరం, దువ్వూరి నాగయ్య ప్రభృతులు గాయాలు తగిలినవారిలో వున్నారు.

రోడ్డుమీద వెళుతున్న ప్రజల్ని సైతం పోలీసులు విడిచిపెట్టలేదు.

గాయాలు తగిలిన వారందరిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

నూజివీడు పౌరులు, గ్రామస్తులు, పోలీసుల అమానుష లాఠీచార్జిని ప్రత్యక్షంగా చూశారు. పోలీసుల లాఠీచార్జిని ఖండించారు.

వరంగల్‌లో 25మంది బంజరు సాగుదార్లు అరెస్టు

వరంగల్, అక్టోబరు 29

వరంగల్ తాలూకా పెద పెండ్యాల, తాటికాయల, తేళ్ళగామ మొదలైన ప్రాంతాలకు చెందిన బంజరు సాగుదార్లు నేడు కలెక్టర్ కార్యాలయంవద్ద సత్యాగ్రహం జరిపారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మాండ, భోమేలు, కె. నరసయ్య నారాయణ సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. పోలీసులు 24 గురు సత్యాగ్రహుల్ని అరెస్టుచేశారు.

సత్యాగ్రహానికి ముందు సమావేశం జరిగింది.

శ్రీయుతులు ఎన్. మోహనరావు, బి. అబ్రహం, మండా నారాయణ, బంజరు ఉద్యమంపై ప్రసంగించారు.

పేద రైతులకు బంజరు పట్టాలు తక్షణం ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నరసరావుపేటలో 47 మంది అరెస్టు

(విశాలాంధ్ర విలేకరి)

నరసరావుపేట, అక్టోబరు 29

గుంటూరుజిల్లా నరసరావుపేట తాలూకా బుచ్చికొండ రేంజి కొప్పరం అటవీ బంజర్లను నేడు జాలరికుంట ప్రాంతంలో 47 మంది బంజరు సాగుదార్ల రెండవ దళం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీకోరాంజేసుదాసు నాయకత్వాన ఆక్రమణ జరిపి అరెస్టయ్యారు.

బంజరు సాగుదార్లు బంజరలో ప్రవేశించి అరుణపతాక ప్రతిష్ఠాపన గావించి, నినాదాలతో వ్యవసాయ పనులు ప్రారంభించగానే పోలీసులు 47 మందినీ అరెస్టుచేశారు.

జాలరికుంటవద్ద 400 ఎకరాల ఆక్రమణ

నరసరావుపేట, అక్టోబరు 29

జాలరికుంట ప్రాంతంలోగుత్తికొండ అడవి భూములను సంతగుడిపాడు, కుంకలగుంట, కొత్తపల్లి, అడ్డరోడ్డు, దొంగపాడు గ్రామాలకు చెందిన 100 మంది పేద వ్యవసాయ కార్మికులు 400 ఎకరాలను ఆక్రమణ జరిపారు. ఈ పేద ప్రజలు శ్రీయుతులు మద్దం సైదులు (కుంకలగుంట) గంగూరు వెంకటేశ్వర్లు (కొత్తపల్లి) సీలి తంబయ్య (నరసరావుపేట) కోటరాజు (సంతగుడిపాడు)ల నాయకత్వాన అరుణపతాకాలు చేతబూని నినాదాలు చేస్తూ బంజరుభూములలో ప్రవేశించి పొలం పనులు ప్రారంభించారు. అయితే ఇక్కడ అరెస్టులు జరగలేదు.

మహబూబాబాదులో

మహబూబాబాదు, అక్టోబరు 29

మహబూబాబాద్‌లో పేదప్రజలకు బంజరు పంచాలనీ, బంచరాయి సాగుదార్లకు పట్టాలివ్వాలనీ డిమాండ్‌చేస్తూ నేడిక్కడ జరిగిన సత్యాగ్రహంలో 150 మంది పాల్గొన్నారు. వారికి నాయకత్వం వహించిన శ్రీయుతులు పిట్టల నాగయ్య ధర్మపురి రామచంద్రం, కోలేరు లక్ష్మీనారాయణ, పిట్టల కాలేబు రాథారాం, నాంపల్లి వెంకటయ్య, ఒద్దుల మల్లయ్య, నాగిలి సోమయ్య, యాదనం రంగయ్య అనే 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

సత్యాగ్రహులు బంజరు సాగుదార్లకు పట్టాలివ్వాలని దిక్కులు పిక్కటిల్లేటట్టు నినాదాలు గావించారు.

గన్నవరంలో 150 మంది సత్యాగ్రహం

గన్నవరం, అక్టోబరు 29

కృష్ణాజిల్లా గన్నవరంలో నేటి మధ్యాహ్నం ఉయ్యూరు, గన్నవరం ఫిర్కాల నుండి వచ్చిన 150 మంది వ్యవసాయ కార్మికులు, పేదలు బంజర్లను, ఇండ్లస్థలాలకు పట్టాలివ్వాలని కోరుతూ తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు.

సత్యాగ్రహులకు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ కరెడపు సులేమాన్, కార్యదర్శి శ్రీ పెనమకూరు కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీ కొట్రాడ్డి వీరరాఘవయ్య నాయకత్వంవహించారు.

సత్యాగ్రహులు ఉయ్యూరు ఫిర్కాలోని చోరగుడి, అగినపర్రు, కపిలేశ్వరపురం, హనుమంతపురం, మంటాడ, ఉయ్యూరు, గండిగుంట, కాటూరు, సైదికొండల గ్రామాలనుండి సుమారు 30 మైళ్ళ దూరం నుండి సైకిళ్ళపై ప్రచార యాత్ర జరుపుకుంటూ గన్నవరం చేరారు. గన్నవరం ఏరియాలోని గొల్లపల్లి, పురుషోత్తపట్నం బహుబలేంద్రగూడెం తదితర గ్రామాలనుండి వచ్చినవారు కలిసి జైజై నినాదాలతో తాలూకా ఆఫీసులో ప్రవేశించి పనిని స్తంభింపజేశారు. నేడు అరెస్టులు ఏమీజరగలేదు. నేటి సత్యాగ్రహం పట్టణ ప్రజల దృష్టిని ఆకర్షించింది.

తదనంతరం తాలూకా ఆఫీసు ఎదుట జరిగిన బహిరంగ సభకు శ్రీ సులేమాన్ అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ జె. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా గత రెండు నెలలుగా కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకత్వాన మహోద్యమంగా బంజర్ల ఆక్రమణ ఉద్యమం జరుగుతూందనీ, ఈ సత్యాగ్రహోద్యమం అందులో భాగమనీ అన్నారు. ప్రభుత్వం బంజర్లను పూర్తిగా పంచే వరకు, పట్టాలు యిచ్చే వరకు ఈ ఉద్యమం ఆగదనిఅన్నారు. శ్రీపెనమకూరుకృష్ణమూర్తి, విశాలాంధ్ర ఉపసంపాదకులు శ్రీ వరకాల పట్టాభి రామారావు, శ్రీ సులేమాన్‌గార్లు కూడా బంజర్లపోరాటం గురించి మాట్లాడారు.

30 వ తేదీన బుద్ధవరం, అజ్జంపూడి మంతెన గ్రామాలనుండి వచ్చినవారు సత్యాగ్రహం చేస్తారు.

దివి తాలూకాలో 1500 మంది సత్యాగ్రహం

చల్లపల్లి, అక్టోబర్ 29

దివి తాలూకా కృష్ణలంకల బంజర్లమీద నేడు 15 వందలమంది నిరుపేద వ్యవసాయ కూలీలు కమ్యూనిస్టుపార్టీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వాన సీతపెదలంక, ఇసుకలంక, ఇల్లెళ్ళ లంకలలో సామూహిక సత్యాగ్రహం చేశారు.

ఈ సత్యాగ్రహంలో తాలూకాలో ఒక మూలనున్న విడుమోలునుంచి, ఈ మధ్య తీవ్రమైన ముంపుకు గురైన మంగళాపురం గ్రామాలలో వారుకూడా పాల్గొన్నారు.

నిమ్మగడ్డనుంచి 108 మంది వెలివోలు నుంచి 100 మంది నడకుదురు, పురిటిగడ్డ నుంచి 25 మంది మహిళలు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకూ తాలూకా అన్ని మూలల నుంచి నడకుదురు సెంటరుకు బ్యాండ్ మేళాలతో సత్యాగ్రహులు వచ్చారు.

ఈ సత్యాగ్రహానికి తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. భాస్కరరావు, కృష్ణాజిల్లా వ్యవసాయకార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కాకుమాను దేవసుందరరావు, తాలూకా పార్టీ నాయకులు శ్రీ మంటపాల ప్రతాప్, గోపీచంద్, ఎం. రామసుబ్బయ్య, చిన్నకేశవరావు నాయకత్వం వహించారు.

మహిళా దళానికి మాలెంపాటి వసుమతి, నాదెళ్ళ వెంకటసుబ్బమ్మ నాయకత్వం వహించారు. మొత్తం 18 మంది అరెస్టయ్యారు. 16 గురిని తరువాత విడుదల చేశారు.

సాయంత్రం 5 గంటలకు కృష్ణా నది ఇసుకతిన్నెల్లో శ్రీ చండ్ర రామలింగయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు ప్రసంగించారు.

బందరులో మూడవ రోజున 150 మంది సత్యాగ్రహం

మచిలీపట్నం, అక్టోబరు 29

మచిలీపట్నంలో నేడు మూడవ రోజున 150 మంది బంజరు సాగుదార్లు తాలూకా ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు.

సత్యాగ్రహంలో పాల్గొన్న 150 మందిలో 50 మంది మహిళలుకూడావున్నారు.

బలరామున్నపేట తొమ్మిదవ వార్డుకు చెందిన పేద ప్రజలుకూడా సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

తహసీల్దార్ తన గది నుంచి బయటకు వచ్చి ఈ విషయం ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ కుందేటి సుబ్బారావు, శ్రీమతి చిలి సమాధానం జొన్నలగడ్డ శేషగిరిరావు తొమ్మిదవ వార్డు కమ్యూనిస్టు నాయకుడు గండా రాములు, తురగా వీరయ్య, కాకి నాంచారయ్య, కొల్లాప చిరంజీవులు, కరవ వెంకటేశ్వర్లు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు.

50 మంది కుటుంబాలు పిల్లలతో ప్రదర్శనలో పాల్గొన్నారు. నినాదాలుచేస్తూ తాలూకా ఆఫీసుకు చేరుకుని సత్యాగ్రహం జరిపారు.

నైనలలో 6 గురి అరెస్టు

ఉపయోగంలేని ఫారెస్టు భూములను కొట్టివేసి, జొన్న పంట వేసిన నైనల గ్రామ సాగుదార్లపై అత్యాచారాలు జరిపేందుకు ఇంగురితి ఫారెస్టు రేంజర్, సెంట్రల్ రిజర్వు పోలీసులతో నైనల వెళ్ళి 6 గురిని అరెస్టు చేశారు.

ఈ గ్రామం నెల్లిముడుదు పోలీసుస్టేషన్ కిందకు వస్తుంది. భూమి తగాదాలతో సెంట్రల్ రిజర్వుపోలీసులకు అసలు సంబంధంలేదు.

నైనల వ్యవసాయ కార్మికుల నాయకుడు శ్రీ కృష్ణారెడ్డిని పట్టుకొని కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

గ్రామంలో పరిస్థితి చాల ఉద్రిక్తంగా వున్నది. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని, అత్యాచారాలను ఆపాలని కోరుతున్నారు.

మహబూబాబాదులో

మహబూబాబాదు తాలూకా కార్యాలయం ముందు ఈ నెల 28న రెండవరోజు 150 మంది సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహ దళానికి నాయకత్వం వహించిన 8 మందిని అరెస్టు చేశారు. మిగతా వారిని కొద్దిసేపు కస్టడీలో వుంచి వదిలివేశారు.

కొత్తపేట

కొత్తపేట, అక్టోబరు 29

కొత్తపేట తాలూకా కార్యాలయంముందు వానపల్లికి చెందిన 60 మంది బంజరు సత్యాగ్రహులు నేడు పికెటింగ్ జరిపారు. శ్రీయుతులు సదనాల నరసింహమూర్తి, దొమిటి సత్యనారాయణ, వడ్డి మోహనరావుల నాయకత్వాన సత్యాగ్రహులు అరుణపతాకాలు చేబూని బంజరు సాగుదార్లకు పట్టాలివ్వాలి, ఫారెస్టు బంజర్లను పంచాలి అంటూ నినాదాలిచ్చారు. తాలూకా కార్యాలయంలో పనికి అంతరాయం కల్గింది.

సిరిసిల్లలో 500 మంది సత్యాగ్రహం

సిరిసిల్ల, అక్టోబరు 29

బంజరు పట్టాలకై 500 మంది బంజరు సత్యాగ్రహులు నేడు తహసిల్దారు కార్యాలయంముందు సత్యాగ్రహం జరిపారు.

తహసిల్దార్ కార్యాలయానికి సత్యాగ్రహులు ఊరేగింపుగా వెళ్ళారు.

వేములవాడ పంచాయితీ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ బి. నారాయణ, మర్రిపల్లి సర్పంచ్ శ్రీ కె. ఇతల్, ఊరేగింపుకు నాయకత్వం వహించారు. మల్లారం, లింగంపల్లి, మర్రిపల్లి, వేములవాడ, అయ్యావారుపల్లి, జగపాక, శంకాపల్లి, గ్రామాలకు చెందిన శ్రీయుతులు జి. పుల్లయ్య, పులి రాజయ్య, ఎస్. నరసయ్య ప్రభృతులు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

పోలీసులు వీరందరిని అరెస్టుచేసి రెండు గంటల అనంతరం విడుదల చేశారు.

రోశ్శకల్లులో 50 ఎకరాలు ఆక్రమణ

వరంగల్ తాలూకా రోశ్శకల్లుగ్రామంలో ఈ నెల 27 న 100 మంది భూమి లేని వ్యవసాయ కార్మికులు 50 ఎకరాల భూమిని ఆక్రమించుకొని పైరు వేసినారు.

ఈ ఆక్రమణకు శ్రీయుతులు అజ్మీర టూక్యా, గాండ్ల మల్లయ్యలు నాయకత్వం వహించారు.

భూస్వాముల ఆక్రమణలోవున్న బంజర్లను కూడా ఆక్రమించుకోవాలని కార్మికులకు నాయకులు ఉద్బోధించారు.

భూముల ఆక్రమణకు 11మందితో కార్యాచరణ కమిటీని వ్యవసాయ కార్మికులు ఎన్నుకున్నారు. ఈ గ్రామంలో 20 మంది ధనిక రైతులు 20 ఎకరాల మాగాణి బంజరు భూమిని ఆక్రమించుకొని లాభం పొందుతున్నారు.

కలెడ గ్రామంలో

వరంగల్ తాలూకా కలెడ గ్రామంలో ఈ నెల 27 న 60 మంది వ్యవసాయ కార్మికులు 40 ఎకరాల బంచరాయిని ఆక్రమించుకున్నారు. వీరికి శ్రీయుతులు టూక్యా, గాండ్ల మల్లయ్య నాయకత్వం వహించారు. ఈ గ్రామంలో యింకా 200 ఎకరాల బంజరు వుంది, దానిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు జరుగుచున్నాయి.

చింతనెక్కొండ గ్రామంలో లోగడ వ్యవసాయ కార్మికులు 60 ఎకరాలలో వేసిన పెసర చేలను భూస్వాములు పశువులను తోలి మేపించారు. అదే బంజరు భూమిలో తిరిగి వ్యవసాయ కార్మికులు [illegible] పెసర వేశారు.

మహబూబాబాద్‌లో మూడవ దళం అరెస్టు

మహబూబాబాద్‌లో పది గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది బంజరు సాగుదార్లు ఈనెల 29 న తహసిల్ ఆఫీసు ముందు సత్యాగ్రహం చేశారు. దీనికి శ్రీయుతులు పిట్టల మంగయ్య, పొదిలె వెంకయ్య ప్రభృతులు నాయకత్వం వహించారు.

నాయకత్వం వహించిన 8 మందిని పోలీసులు అరెస్టుచేసి మిగతావారిని వదలివేశారు.

రేపల్లెలో 94 మంది పికెటింగ్

రేపల్లె తాలూకా ఆఫీసుముందు నేడు పికెటింగ్ చేసిన 94 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని సాయంత్రం 5 గంటలకు వదిలివేశారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి అబ్దుల్ జబ్బార్, తాలూకా వ్యవసాయకార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ముద్దాం వెంకటేశ్వర్లు తాలూకా యువజన సంఘ కార్యదర్శి శ్రీ గోగినేని సుబ్బారావుల నాయకత్వాన పికెటింగుకు ముందు పార్టీ ఆఫీసునుండి ప్రధాన వీధులలో ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో 300 మంది పాల్గొన్నారు.

మెదక్ లో

మెదక్ జిల్లాలో వేల ఎకరాల బంజర్లను ఆక్రమించుకుని దాదాపు 10, 20 సంవత్సరాలనుండి సాగుచేస్తున్న పేద ప్రజలకు యింతవరకు పట్టాలు ఇవ్వలేదు.

చెట్టు, చేమ లేకున్నా, సాగుచేస్తున్న భూములు ఫారెస్టు భూములని ఫారెస్టు అధికారులు పేర్కొనటం పట్టాలు యివ్వకపోవటానికి ముఖ్యమైన కారణం.

దానికి వ్యతిరేకంగా మెదక్ తాలూకాలో 13 వ తేదీ నుండి సత్యాగ్రహం, పికెటింగ్ జరుగుతున్నది.

29 వ తేదీన నత్పల్లికి సంబంధించిన 20 మంది పేద ప్రజలు, మరినగరం, రంగంపేటకు సంబంధించిన 30 మంది హరిజనులు జిల్లా ఫారెస్టు ఆఫీసు ముందు పికెటింగ్ చేశారు. పికెటింగ్ సాయంత్రం 5 గంటల వరకు జరిగింది.

ములుగులో 25 మంది అరెస్టు

వరంగల్, అక్టోబరు 30

ములుగు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సోమ పుల్లయ్య నాయకత్వాన వెంకటాపురంకు చెందిన 25 మంది ఫారెస్టు సాగుదార్లు నిన్న తాహశీల్‌దార్ కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు.

సత్యాగ్రహులందరిని పోలీసులు అరెస్టు చేశారు.

సత్యాగ్రహానికి ముందు ములుగుకు 4 మైళ్ళదూరంలోవున్న వెంకటాపురం నుండి 200 మంది బంజరు సాగుదార్లు ఎర్రజెండాలతో ప్రదర్శన చేసుకుంటూ వచ్చారు. వారిని ఉద్దేశించి యల్. వెంకట్రామయ్య ప్రసంగించారు. ఉద్రిక్తంగా వున్న ములుగులో సాగుదార్ల ప్రదర్శన బాగా ఆకర్షించింది. అక్టోబర్ 30, 31 తేదీలలో సత్యాగ్రహం చేసేందుకు సన్నాహాలు సాగుతున్నాయి ప్రదర్శకులనుద్దేశించి ములుగులో శ్రీ కొండపల్లి గోపాలరావు ప్రసంగించారు.

200 ఎకరాల్లో ఫారెస్టు కొట్టివేత

కోయగూడ, పందికుంట బంజరు సాగుదార్లు 200 ఎకరాల కోయగూడ రిజర్వు ఫారెస్టును కొట్టివేశారు.

ఫారెస్టు అధికారులు దాడిచేసి కరంగంటి కొమరయ్య, కుసుమ భద్రయ్య, కనగొండ వెంకటయ్య, గుండిరర్సింహారెడ్డి, యానల యాదగిరి, షేక్ ఇమామ్, తుమ్మ బాలరెడ్డి, నాన వెంకటేశ్వర్లు, సుదర్శనరెడ్డి, పారెడ్డి మల్లయ్యలను 28వ తేదీన అరెస్టు చేశారు.

అరెస్టు చేసినవారిని వరంగల్ మేజిస్ట్రేట్ ముందు 29 న హాజరుపరిచారు. అక్టోబరు 30వ తేదీన తిరిగి కోర్టుముందు హాజరుపరచవలసిందిగా మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు. అంతవరకు ఇంటిలో అరెస్టు చేసిన వారిని వుంచారు.

గన్నవరంలో 75 మంది సత్యాగ్రహం

గన్నవరం తాలూకా ఆఫీసుముందు అక్టోబరు 30 వ తేదీన 70 మంది సత్యాగ్రహం చేశారు.

సత్యాగ్రహంలో బుద్ధవరంకు చెందిన 45 మంది, మంతెనకు చెందిన 25 మంది పాల్గొన్నారు.

సత్యాగ్రహానికి తాలూకా కమ్యూనిస్టు సమితి శ్రీ జె. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కరెడపు సులేమాన్, తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ కంభంపాటి రామబ్రహ్మం, రావెళ్ళ వెంకటరత్నం కొండ కోటేశ్వరరావు, విశంకి గిరిరాజులు నాయకత్వం వహించారు.

సత్యాగ్రహుల తరుపున నాయకులు స్థానిక సమస్యలను తహశీల్‌దారుకు వివరించగా, వాటిని పరిష్కరించగలనని ఆయన హామీనిచ్చారు. యితర సమస్యలను పై అధికార్లకు చెప్తానని సమాధానం చెప్పారు.

రేపటి సత్యాగ్రహంలో దావాజీగూడెంకు చెందిన దళం పాల్గొంటుంది.

జనగామలో

శ్రీ మల్లారెడ్డి, శ్రీ సి. అప్పలాచారి నాయకత్వాన జనగామ తహశీల్‌దార్ కార్యాలయం ముందు నేడు పికెటింగ్ చేసిన 31 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ డి వి. గౌడ్ నాయకత్వాన నిన్న పికెటింగ్‌చేసి అరెస్టు అయిన 31 మందికి 17 రోజుల జైలుశిక్షను విధించారు.

తెనాలిలో

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యల్. వెంకటేశ్వరరావు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సాంబశివరావుల నాయకత్వాన 100 మంది తాలూకా ఆఫీసు ముందు నేడు సత్యాగ్రహం చేశారు ఫారెస్టు, రివెన్యూ బంజర్లను పంపిణీ చేయాలని, పేదలకు ఇండ్ల స్థలాలు యివ్వాలని ఈ సందర్భంగా అరెస్టు అయిన సత్యాగ్రహులను విడుదల చేయాలని కోరుతూ సత్యాగ్రహులు డిప్యూటీ తహశీల్‌దారుకు మెమొరాండం సమర్పించారు.

వివిధ రాష్ట్రాలలో రిక్విజిషన్‌పై సంతకాల వివరాలు

పాట్నా, అక్టోబర్ 29

బీహారులోని మెజారిటీ ఎ. ఐ. సి. సి సభ్యుల సంతకాలను సేకరించటంలో రిక్విజిషనిస్టులు కృతకృత్యులయ్యారు.

ప్రధాని అనుయాయుల్లో ఒకరైన శ్రీ ఎ. పి శర్మ నేడు పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ, బీహారులోని 70 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులలోను 33 మంది రిక్విజిషన్‌పై సంతకాలు చేశారని తెలియజేశారు.

సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రచారం చేయడానికి కేంద్ర కార్మికమంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ ఇక్కడకు వచ్చి తిరిగి విమానంలో ఢిల్లీ చేరుకున్నారు.

మహారాష్ట్రలో

మహారాష్ట్రలో 52 మంది ఎ. ఐ. సి. సి సభ్యులకుగాను 51 మంది రిక్విజిషన్‌పై సంతకం చేశారు.

ఈ విషయాన్ని మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వసంతరావు పాటిల్ తెలియజేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీమోహన్‌ధారియా సంతకాలు పెట్టిన రిక్విజిషన్‌ను నేడు ఢిల్లీ తీసుకువెళ్ళారు.

తమిళనాడ్ లో

తమిళనాడులో 55 మంది ఎ.ఐ.సి.సి. సభ్యులకు గాను 18 మంది రిక్విజిషన్‌పై సంతకం చేశారు.

మణిపూర్ లో

మణిపూర్‌లో 6 గురు ఎ. ఐ. సి. సి. సభ్యులకు గాను 5 గురు రిక్విజిషన్‌పై సంతకం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్‌లో 51 మంది ఎ.ఐ.సి.సి. సభ్యులకుగాను 34 గురు రిక్విజిషన్‌పై సంతకం చేశారు.

నవంబర్ 1న కొండా లక్ష్మణ్‌చే నిరాహార దీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 30

నవంబర్ 1 వ తేదీ నుండి 11 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తానని శ్రీ కొండా లక్ష్మణ్ నేడిక్కడ ప్రకటించారు.

తెలంగాణా ప్రజలకు యిచ్చిన హామీలు అమలు జరపటంలో ప్రభుత్వ వైఫల్యం, పొందటానికి, తెలంగాణా ఆందోళనను అణచటానికి ప్రభుత్వం అనుసరించిన నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా తాను ఈ నిరాహారదీక్ష చేస్తున్నట్లు శ్రీ లక్ష్మణ్ తెలియజేశారు.

బంజర్ల సత్యాగ్రహం వాయిదా

(1 వ పేజీ తరువాయి)

సంపాదించుకొనడానికి సత్యాగ్రహం సాగించదని తెలిపారు.

ప్రజాసీకానికి అభినంద[illegible]

ఈ ఉద్యమంలో పాల్గొన్న [illegible] బంజరు భూముల పోరాట నిర్[illegible] రూపొందిన కార్యాచరణ కమిటీ [illegible] చింది. ఈ పోరాటకాలంలో ఉత్సాహాన్ని ప్రదర్శించిన వారికి అభినందనలు తెలిపింది.

ఈ పోరాటంలో వేలాది ఎకరా[illegible] ఆక్రమించడం, భూములకు పట్టాల[illegible] సంపాదించుకొనడానికి వేలాది మంది అరె[illegible] కావడం జరిగింది. పట్టాలసాధనకు దాదాపు 60 కేంద్రాలలో సత్యాగ్రహ ఉద్యమం సాగించినట్లు ప్రకటన తెలిపింది.

ఈ ప్రజాఉద్యమం వత్తిడికి లొంగి, ప్రభుత్వం అత్యవసర బంజరు భూముల పంపిణీ కార్యక్రమాన్ని ప్రకటించవలసి వచ్చింది. అయితే ఆ కార్యక్రమం అసమగ్రముగా నున్నది అత్యంత కీలకమైన ప్రభుత్వ బంజర్ల పంపిణీ సమస్యను ప్రభుత్వం ప్రజల దృష్టికి తేవడంలో మన ఉద్యమం విజయవంతమైంది అని తెలిపారు.

ఉద్యమంలో భాగమైన సత్యాగ్రహాన్ని నవంబరు 1 వతేదీ నుంచి ప్రస్తుతానికి వాయిదా వేస్తూ కార్యాచరణ కమిటీ నిర్ణయించింది. అయితే బంజర్ల ఆక్రమణను కొనసాగించటానికి నిర్ణయించుకొన్నది.

బంజర్ల ఆక్రమణను కొనసాగిస్తున్న సమయంలోనే ఆక్రమించుకున్న భూములకు పట్టాలను సంపాదించుకొనడానికి ప్రభుత్వం ప్రకటించిన అత్యవసర కార్యక్రమంలో పరిమితులున్నప్పటికీ దానిలోనినిబంధనలను వినియోగించుకో[illegible] వ్యవసాయ కార్మికులను, గ్రామీణ [illegible]లను ఆదేశించింది.

వ్యవసాయ కార్మికుల, గ్రామీణ [illegible] న్యాయ సమ్మతమైన ఉద్యమాన్ని బలపర్చవలసినదిగా ప్రజాస్వామిక ప్రజా[illegible] కార్యాచరణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

అంతర్జాతీయ పార్లమెంటరీ మహాసభ

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమాలను, కార్యక్రమ సరళిని రూపొందించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

శాస్త్రీయ పురోగమనం, సాంకేతికాభివృద్ధి నేడు అత్యంత వేగంగా సాగుతున్నందున, యే దేశం కూడ ఏకాకిగా మనజాలదని శ్రీ గిరి తెలిపారు.

శ్రీ ధిల్లాన్ ప్రసంగం

ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞాన నిపుణత ద్వారా ఆకలిని నిర్మూలించాలని లోక్ సభ స్పీకర్ శ్రీ జి యస్. ధిల్లాన్ తెలిపారు.

ప్రపంచంలో జీవనప్రమాణం మెరుగుదలకు సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారం, ప్రాథమికమైన మానవ సమస్యలకు పై దృక్పథాన్ని పరిశీలించాలని అన్నారు.

ధనిక, పేద దేశాల మధ్యనున్న అగాధం శాంతికి ప్రమాదకారి అని హెచ్చరిస్తూ పరస్పర సహకార దృక్పథాన్ని నెలకొల్పుకోవాలని అన్నారు.

అన్ని దేశాలశాంతికి పార్లమెంటేరియన్లు అందరూ పనిచేయాలని, మానవజాతి పురోభివృద్ధికి భీతి లేని ప్రపంచం అవసరమని అన్నారు.

మహాత్మాగాంధీ అహింసా సందేశాన్ని జ్ఞాపకం చేస్తూ మానవ జాతిని తుడిచిపెట్టగలిగిన శక్తివంతమైన అణ్వాయుధాల ప్రమాదం ప్రపంచ శాంతికి ఎదురైన నేడు సత్యం, అహింస, ఇతరుల హక్కులను గౌరవించడం, ప్రేమ అనే గాంధీ బోధనలకు మరెన్నడూ లేనంత అర్థవంతమైన ప్రయోజనం ఉన్నదని చెప్పారు.

రంగు, జాతి, రాజకీయ సిద్ధాంతాల విభేదం లేకుండా ప్రపంచ ప్రజలు శాంతియుత సహజీవన సూత్రాన్ని ఆమోదించి నేర్చుకొననిదే చిత్తశుద్ధితో కూడిన శాంతిగాని లేదా పురోగమనంగాని సాధ్యంకాదు. ఆయన ఉన్నత లక్ష్యాలను అనుసరించాలి అని చెప్పారు.

శాంతియుత పరివర్తనా సాధనం

శాంతియుత పరివర్తనకు పార్లమెంటు శక్తివంతమైన సాధనం. పౌర హక్కులకు సంరక్షకురాలు అని శతాబ్దాల అనుభవం తెలుపుతున్నదని ఉప రాష్ట్రపతి శ్రీ జి.యస్. పథక్ తెలిపారు.

పార్లమెంటు ప్రజలను చైతన్యవంతం చేసింది. అది ప్రజాభిప్రాయాన్ని సృష్టించి అభివృద్ధి పరచింది. రాజకీయ భావాల పరివర్తన పెంపుదలకు, వైరుధ్యాల నివారణకు

(మిగతా 5 వ పేజీలో)

సింగరేణి గని కార్మిక విజయం

యూనియన్ కృషి ఫలితంగా

అధిక వేతనాలు సాధింపు

కొత్తగూడెం, అక్టోబరు 28

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కృషి ఫలితంగా మైనింగ్ సర్దార్ల గ్రేడు, సర్వీసు యింక్రిమెంట్లు, లాడీస్ కార్మికుల రేటు తదితర సమస్యలపై కార్మికులకు అనుకూలంగా పరిష్కారం కుదిరింది.

ఈ అంగీకారం ఫలితంగా వేజ్‌బోర్డు ప్రకారం సర్వీసు యింక్రిమెంట్లు లెక్కకట్టుటకు 1967 ఆగస్టు 15 వరకుగల సర్వీసు లెక్క కట్టబడును.

గతంలో 1960 అక్టోబరు 1 వరకు సర్వీసు లెక్కకట్టబడింది. ఆ విధంగా వచ్చిన సర్వీసు యింక్రిమెంట్లు బకాయీలు (15-8-67 నుండి) మూడు నెలలలోగా చెల్లించబడును.

మైనింగ్ సర్దార్లకు రు. 180 బేసిక్‌కు బదులుగా రు. 205 బేసిక్ గ్రేడులో ప్రారంభించుటకు అంగీకరించారు. మైనింగ్ సిబ్బంది అందరకూ ఓవర్‌టైమ్ చెల్లించే పద్ధతి పరిశీలించబడును.

లాడీసు పనివారికి లీడు, లిఫ్టు జీతాలు, ప్రత్యేక జీతంగా గుర్తించి పై మొత్తం క్వార్టర్లీ బోనసులో కలిపి చెల్లించుటకు అంగీకరించారు. నవంబరులో చెల్లించే 3 వ క్వార్టరు బోనసు పై విధంగా లెక్కకట్టబడును.

జీతాల బకాయీలు బోనసులో లెక్కకట్టి నవంబరులో చెల్లించే 3 వ క్వార్టరు బోనసు నుండి యివ్వబడును.

లాడీస్ కార్మికుల పుషింగ్ అలవెన్సు జీతాల బకాయీలతో లెక్కకట్ట కూడదన్న సమస్యపై చీఫ్ లేబర్ కమీషనరు తిరిగి పరిశీలించి త్వరలో వారి నిర్ణయాన్ని ప్రకటిస్తారు.

1959 - 60 లో సమ్మె సందర్భంగా సర్వీసు కోత లేకుండా పూర్తి సర్వీసుకు గ్రాట్యుటీ చెల్లించుటకు అంగీకరించారు.

మరికొన్ని సమస్యలపై మేనేజిమెంటు, యూనియన్ కన్సిలియేషన్ పద్ధతుల ద్వారా పరిష్కారమార్గం కనుగొనబడుతుంది.



సైకిల్‌పై భారత్ పర్యటన

శ్రీ ఎ. వి. శర్మచే

విజయవాడ, అక్టోబరు 30

రూర్కెలాలోని హిందుస్థాన్ ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యోగి శ్రీ ఎ. వి. శర్మ (కళింగా సైకిల్ టూరిస్టు) సైకిలుమీద యావద్భారత దేశం, సింహళం, మలేషియా, ఇండోనేషియా, బర్మాలలో పర్యటిస్తున్నారు. ఆ కార్యక్రమంలో భాగంగానే యీ నెల 28న ఆయన విజయవాడ వచ్చారు.

మార్కాపురం, అక్టోబరు 21

శ్రీ బెల్లాకుల వెంకటేశ్వర గుప్త భాగవతార్‌కి శ్రీ గంధేర రఘురామ గుప్త అధ్యక్షతన మార్కాపురంలో ఈ నెల 20 వ తేదీన సన్మానం జరిగింది. శ్రీయుతులు తన్నీరు వెంకటసుబ్బయ్య, బొగ్గరపు శేషయ్య, కొప్పరపు నరసింహ గుప్త, గుంపల్లి రామచంద్రుడు భాగవతార్‌ను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

ప్రముఖ కమ్యూనిస్టు అల్లూరు చిన వెంకట కృష్ణంరాజు మృతి

మల్కిపురం, అక్టోబరు 21

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకాలో ప్రముఖ కమ్యూనిస్టుగా, రైతు సంఘ నాయకుడుగా పనిచేసిన శ్రీ అల్లూరు చిన వెంకట కృష్ణంరాజు ఈ నెల 19వ తేదీన తమ స్వగ్రామమయిన అంతర్వేది పాలెంలో మరణించారు.

వీరు దేశ స్వాతంత్ర్యం కొరకు జాతీయోద్యమంలో పనిచేసి, జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులుగా వుండేవారు. 1938 లో కాంగ్రెసు అభ్యర్థిగా జిల్లా బోర్డుకు ఎన్నికైనారు.

వీరు మొదట కాంగ్రెసు సోషలిస్టుపార్టీలోను, తర్వాత కమ్యూనిస్టుపార్టీలోను సభ్యులుగా చేరారు. రాజోలు తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ ప్రారంభదినాల నుండి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. తాలూకా రైతుసంఘ కార్యదర్శిగా చాలా కాలం పనిచేశారు.

1948 లో కాంగ్రెసు ప్రభుత్వం పార్టీపై సాగించిన హింసాకాండ సందర్భంగా, వీరిని అరెస్టుచేసి కడలూరు జైలులో నిర్బంధించింది. జైలునుండి విముక్తులైన తర్వాత, తాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శివర్గ సభ్యులుగా చాలాకాలం పనిచేశారు. పార్టీ కార్యకర్తలపట్ల వీరు ఎంతో ఆప్యాయత, వాత్సల్యం ప్రదర్శించేవారు

రాజోలు తాలూకా మల్కిపురంలో యిటీవల జరిగిన జనరల్‌బాడీకి భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు వచ్చినప్పుడు, తమ వ్యాధితో బాధపడుతున్నా, వీరు జనరల్ బాడీకి హాజరయ్యారు. తర్వాత రాజేశ్వరరావు వారిని వారి యింటికివెళ్ళి చూచివచ్చారు.

వీరి వయస్సు 63 సంవత్సరాలు. వీరికి ఇద్దరు కుమారులు. భార్యవున్నారు. తాలూకా కమ్యూనిస్టు ఉద్యమానికి వీరి మృతివల్ల ఎంతోనష్టం వాటిల్లింది. (వి. వి)

నెల్లూరులో నృత్య సంగీత పోటీలు

నెల్లూరు, అక్టోబరు 28

నెల్లూరు నవ్యకళాభారతి ఆధ్వర్యాన వచ్చే నవంబర్‌లో రాష్ట్రస్థాయిలో కర్ణాటక గాత్రం, లలిత సంగీతం, భరతనాట్యం, కూచిపూడి నృత్యాలలో పోటీలు జరుగుతాయి.

పూర్తి వివరాలకు యం. రాజారావు, కార్యదర్శి, నవ్యకళాభారతి, బృందావన్ నెల్లూరు నుండి తెలుసుకోవచ్చును.



నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా మహిళా సభ జరిగిన సందర్భంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మరికొంతమంది ముఖ్య కార్యకర్తలతో రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యదర్శిని శ్రీమతి గుజ్జుల సరళాదేవి.

విజయవాడ వార్తలు

శ్రీ మద్ది సుదర్శనంకు సన్మానం

విజయవాడ, అక్టోబరు 30

ప్రపంచ పర్యటన ముగించుకు వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్త పార్లమెంటు సభ్యుడు శ్రీ మద్ది సుదర్శనంకు యిటీవల ఇక్కడ సన్మానం జరిగింది. రోటరీ ఆడిటోరియంలో జరిగిన ఈ సభకు వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ పద్దిపురపు వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఆర్. వి. రాఘవరావు జి. కామత్, ప్రభృతులు శ్రీ సుదర్శనం సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

దాస ప్రకాశ్ ఐస్‌క్రీమ్

దాస ప్రకాశ్ సంస్థవారు తయారుచేసే ఐస్‌క్రీం విజయవాడలో సరఫరాకు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రారంభోత్సవం చేశారు. కీ.శే. కె. సీతారామరావు హోటల్ పరిశ్రమను ఎంత అభివృద్ధి పరచిందీ ఆయన వివరించారు.

విజయవాడలో దాసప్రకాశ్ ఐస్‌క్రీమ్ ఉత్పత్తి కేంద్రం తరపున శ్రీ వాసుదేవరావు పరిచయం చేశారు. శ్రీ బాలకృష్ణరావు స్వాగతం చెప్పారు. శ్రీ సంజీవరావు సందేశాలు చదివారు, శ్రీ మురళీధరరావు వందన సమర్పణ చేశారు.

వి. సి. సి. స్టోర్సు నిర్వాహకవర్గం

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు సంస్థ నిర్వహణను గావించే నిమిత్తం సహకార సంఘాల రిజిష్ట్రార్ హైదరాబాదు ఈ క్రింది వారితో మేనేజింగ్ కమిటీని నామినేట్ చేశారు.

జిల్లా రెవిన్యూ అధికారి ([illegible]) శ్రీయుతులు సి. చక్రవర్తి (ఉపాధ్యక్షులు (ప్రభుత్వ పీఠకు) మండవిల్లి చిట్టి, అక్కినేని భాస్కరరావు, పెదిబాబయ్య (శాసన సభ్యులు) అప్పికట్ల జోసఫ్) శాసనమండలి సభ్యులు) విజయవాడ సబ్‌కలెక్టర్, విజయవాడ సెంట్రల్ కో-ఆపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిష్ట్రార్, ఎ. వి. సి. స్టోర్స్ మేనేజింగ్ డైరెక్టర్.

ప్రస్తుతం స్టోర్స్ డిప్యూటీ రిజిష్ట్రార్‌గా వ్యవహరిస్తున్న శ్రీ కె వి. కృష్ణమూర్తిని స్టోర్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఒక సంవత్సరంపాటు నియమించారు.

బంజరు పట్టాల సాధనకు సన్నద్ధం

భద్రాచలం డివిజన్‌లో ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ సమావేశాల నిర్ణయం

భద్రాచలం, అక్టోబరు 30

బంజర్ల పంపకం, బు. ఎ. భూములకు పట్టాలు సాధించుట ఉద్ధృతమైన ఉద్యమాన్ని నిర్వహించుటకు భద్రాచలం డివిజన్‌లోని పలుప్రాంతాలలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశాలు జరిగాయి.

బూరాయిగూడెం దాపున వున్న ఆర్లగూడెంలో ఈ నెల 24 వ తేదీ జరిగిన జనరల్‌బాడీ సమావేశానికి శ్రీ పడగయ్య అధ్యక్షత వహించారు. 14 గ్రామాలనుండి 120 మంది కార్యకర్తలు గిరిజన ముఖ్యులు హాజరైనారు.

ఆర్లగూడెం, చిన ఆర్లగూడెం, చిమ్మలగూడెం, కమలాపురం, ఎర్రబోరు, రేగుంట, సింగారం, కలరం, అడివి రామవరం, కొత్తూరు, రాజుపేట మొదలగు గ్రామాలవారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నెల్లిపాక సమావేశం

నెల్లిపాక గ్రామంలో 25 వ తేదీ జరిగిన జనరల్‌బాడీ సమావేశానికి శ్రీ బుడ్డుల బొర్రయ్య అధ్యక్షత వహించారు. 8 గ్రామాలనుండి 82 మంది కార్యకర్తలు హాజరైనారు.

రేగిబల్లి సమావేశం

రేగిబల్లిగ్రామంలో 26వ తారీఖు జరిగిన సమావేశానికి శ్రీ బిర దంద్రయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి 22 మంది హాజరైనారు. ఆరోజు రాత్రే దలకదంతెన గ్రామంలో మరొక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శ్రీ తేగల జాన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి 30 మంది రైతులు. పార్టీ సభ్యులు హాజరైనారు.

21 వ తేదీన వీరాయిగూడెంలో గిరిజనుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాజుపేట, మేడివాయి, తోగ్గూడెం, గుండువారి గూడెం, వీరాయిగూడెం గ్రామాల గిరిజనులు హాజరైనారు. ఈ సమావేశానికి శ్రీ ముత్తయ్య అధ్యక్షత వహించారు.

పై సమావేశాలు అన్నింటికీ డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. భూషణరావు హాజరైనారు. వీరితో పాటు శ్రీ కర్రి వెంకయ్య, కన్నయ్య, చీపు తిరుపతి హాజరైనారు.

అభివృద్ధి పథకాల యెడల అశ్రద్ధ

కాళహస్తి శాసన సభ్యుని విమర్శ

కాళహస్తి, అక్టోబరు 21

కాళహస్తి తాలూకాలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రద్ధవహించడంలేదని కేటాయించిన నిధుల ఎక్కువ భాగం ప్రభుత్వోద్యోగుల జీతాల (క్రిందనే ఖర్చు) కాబడుతున్నవని. రాష్ట్ర పంచాయత్‌రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి ఇక్కడికి వచ్చిన సందర్భంలో స్థానిక శాసన సభ్యుడు శ్రీ బి. జి. సుబ్బరామిరెడ్డి ప్రసంగిస్తూ ఫిర్యాదు చేశారు.

రాష్ట్ర పంచాయత్‌రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి ఇటీవల ఇక్కడకు వచ్చిన సందర్భంలో పలువురు ఆయన్ను కలుసుకొని మెమోరాండం సమర్పించారు.

కాళహస్తి పంచాయితీ సమితి ఆఫీసు భవనానికి రు. 25 వేలు గ్రాంటు మంజూరు చేయవల్సినదిగానూ, లేకపోతే జనరల్ నిధులనుండి రు. 15 వేలు ఖర్చుపెట్టుటకు అనుమతి ఇవ్వవలెనని సమితి అధ్యక్షులు మెమోరాండం సమర్పిస్తూ కోరారు

ఇంకా వివిధ సమస్యలు ఆ మెమోరాండంలో పేర్కొనటం జరిగింది.

అధిక వర్షాల వలన 9 చెరువులు, 8 రోడ్లకు గండ్లు పడినందున పునర్నిర్మాణానికి రు. 65 వేలు మంజూరు చేయాల్సినదిగా ఆ మెమోరాండంలో పేర్కొనబడినది.

రేడియో

శనివారం నవంబరు 1

శక 1891 ★ కార్తిక 10

విజయవాడ

357.1 మీ (840 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం. [illegible]దయం. ప్రసార విశేషాలు: 6.10 భక్తిరంజని. శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్: 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 పొలం పనులు, 7.00 తె. వా: 7.15 సంగీతశిక్షణ. దేశభక్తి గేయం: 7.30 పాలవెల్లి: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 డాక్టర్ శ్రీరామమూర్తి: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12 00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు: 12.15 విరామ సంగీతము: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వాద్య బృందం: 1.30 ఆం. వా: 1.40 పసిడి పంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 డాక్టర్ శ్రీరామమూర్తి: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా. 6.05 ప్రాం. వా: 6.15 స్వాతి తిరునాళ్ సాహిత్యం: 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం: 6.30 కల్పలత: 7.00 తె. వా: 7.15 పంటసీమలు: 7.45 'నాటకం విన్నారు' - నాటిక: 8.00 బసవయ్య సాధకాలు - ప్రజాస్వామ్యం ప్రసంగం. 8.15 రేడియో న్యూస్‌రీల్: 8.25 ప్రాదేశిక్ సుగమ సంగీత్: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 సమస్యా పూరణం: 9.30 రేడియో సంగీత సమ్మేళనము: 10.30 ఆం. వా: 10.35 విరామ సంగీతం: 11.00 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

62.50 మీ (4800 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.35 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 లయవిన్యాసం, యెల్లా వెంకటేశ్వరరావు: మృదంగం: షేక్ దావూద్: తబ్లా: 7.45 సంకీర్తనం: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 విజయవాడ వలె: 9.00 వాతావరణ సూచన సమాప్తి.

మధ్యాహ్నం: ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు: 12.25 విరామసంగీతం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 వి. యస్. లక్ష్మీనారాయణన్: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, మీరుకోరిన పాటలు: 2.30 బాలానందం: 3 00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు: 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ - కడప మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 గ్రామసీమలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 చిత్రసీమ: 7.45 నాటకం విన్నారు (నాటిక): 8.00 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్: 8.45 హిం. వా: (కడప-విశాఖపట్టణాలు మాత్రం): 9.00 ఆం. వా: 9.15 సమస్యాపూరణం: 9 30 రేడియో సంగీత సమ్మేళనం ఢి. రిలే: 10 30 ఆం. వా: 10.35 వాద్యసంగీతం: 10.45 రేడియో సంగీత సమ్మేళనం ఢి. రిలే: 11.50 వాతావరణ సూచన, జనగణమన. సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.40 ఆం. వా: 6.45 ప్రాదేశిక్ సంగీత్, 7.00 భక్తిసంగీత్. 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రపట్ సే: 2.10 ఉ. వా: 2.20 కన్నడములో కార్యక్రమము: 2.45 మరాఠీ కార్యక్రమము: 3.10 సమాప్తి.

రాత్రి 8.00 హసన్ మొహమ్మద్: కాష్ఠతరంగ్: 8.15 రేడియో న్యూస్‌రీల్: 8.25 హసన్ మొహమద్: కాష్ఠతరంగ్: 8.45 హిం. వా: 9.00 చిత్రపట్ సే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 పాశ్చాత్య సంగీతము: 10.30 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి: 7.30 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి.

211.3 (మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం: 1.30 ఆం వా: 1.40 వాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211 3 మీ. (1420 కిలో సై)

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ [illegible]: 6.30 విసమయి - సాహిత్య కార్యక్రమం: 7.00 తె. వా: 7.15 వాద్య సంగీతము. పమెరిన్ యుగళం: 7.30 చిత్రగానం: 8.00 గీతాంజలి: 8.15 రేడియో న్యూస్ రీల్: 8.25 పాటలు: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 పాశ్చాత్యసంగీతం: 10.30 ఆం. వా: 10.35 పాశ్చాత్య సంగీతం: 11.00 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాదులో హరిజన హాస్టలు నిర్మించ తలపెట్టినందుకు శ్రీ సదానందం హర్షం

హైదరాబాదు, అక్టోబరు 29

సంవత్సరాల తరబడి దుర్భర పరిస్థితులలో జీవిస్తూవచ్చిన హరిజన విద్యార్థులకు సుమారు రు. 7 లక్షల వ్యయంతో ప్రభుత్వం ఎట్టకేలకు హైదరాబాదు పట్టణంలో హాస్టలు నిర్మించ తలపెట్టినందుకు ప్రదేశ్ సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. సదానందం ప్రకటనలో తెలిపారు.

ఈ సమస్యపైన పలుసార్లు ప్రభుత్వ అధికార్ల వద్దకు రాయబారం వెళ్ళడం జరిగిందనీ, త్వరలోనే హాస్టలు భవనాన్ని నిర్మించబోతున్నట్లు సంక్షేమ మంత్రిత్వశాఖ తెలియజేయడం జరిగిందనీ, కానీ ఫలితం లేకపోయిందనీ తెలిపారు. ఇంక ఏ మాత్రం నిర్మాణంలో ఆలస్యం జరిగినా చూసూరుకోడం సాధ్యంకాదని తెలిపారు.

కోర్కెల సాధనకై పోరాటం

నర్సాపురం ఆర్. టి. సి. పనివారి నిర్ణయం

నర్సాపురం, అక్టోబరు 30

అపరిష్కృత సమస్యల్ని త్వరగా పరిష్కరించకపోతే "నిరసనదినం" నిరాహారదీక్షలు తదితర ఆందోళనా కార్యక్రమాలు చేపట్టాల్సి వుంటుందని నర్సాపురం ఆర్. టి. సి. డిపో వర్కర్ల సర్వసభ్య సమావేశం హెచ్చరించింది.

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం ఆర్. టి. సి. డిపో వర్కర్ల సర్వసభ్య సమావేశం 21 వ తేదీన శ్రీ కె. నారాయణరాజు అధ్యక్షతను జరిగింది.

రాష్ట్ర, జిల్లా నాయకులు శ్రీయుతులు మార్కెల నరసింహారావు. ఫరీద్. మీరా, కార్మికులు ఐక్యతను కంటి పాపలా కాపాడుకోవాలని ఉద్బోధించారు.

నర్సాపురం శాసనసభ్యులు శ్రీ ఆర్. సత్యనారాయణరాజు కూడా సమావేశంలో పాల్గొని కార్మికుల ఇబ్బందుల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని అన్నారు.

హైదరాబాదులో మార్క్సిస్టు సొసైటీ ఆధ్వర్యాన గోష్ఠి

హైదరాబాదు, అక్టోబరు 30

మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన స్థానిక వై. ఎం. సి. ఎ. లో ఈ నెల 27న జరిగిన గోష్ఠిలో "ఎవరు విప్లవకారి" అనే అంశంపై నేషనల్ హెరాల్డ్ విలేకరి శ్రీ డి. నరసింహారావు ప్రసంగించారు. గోష్ఠికి భగత్‌సింగ్ అనుచరుడు శ్రీ బి. కె. సిన్హా అధ్యక్షత వహించారు.

సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ రాఘవాచారి శ్రీ నరసింహారావును శ్రీ సిన్హాను సభికులకు పరిచయం చేశారు.

ప్రసంగం అనంతరం జరిగిన చర్చలలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ - ఆంధ్ర

మధ్యమ, రాష్ట్రభాష పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 30

దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) 1969 ఆగస్టులో నిర్వహించిన మధ్యమ, రాష్ట్రభాషా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి ఫలితాలు యీ క్రింద యిస్తున్నాం. -సం॥

మధ్యమ

ప్రథమ శ్రేణి

3731 41 48 75 నుండి 78 91 843 95 906 36 నుండి 40 43 44 84 93

4015 31 36 45 56 124 48 49 50 58 205 38 61 86 346 47 88 414 72 97 98 83 501 81 నుండి 90 686 756 57 72 908 18 19 45 నుండి 49 55

5002 14 44 91 126 46 225 33 42 55 58 63 69 314 21 405 56 62 67 72 90 91 94 96 97 98 604 29 36 49 62 66 71 75 91 98 615 20 33 49 92 93 705 55 56 75 77 99 807 14 52 54 925 26 35 36

6003 33 67 110 21 269 75 84 314 34 42 64 82 83 84 89 95 404 10 16 18 20 22 23 25 26 30 31 34 నుండి 37 39 42 44 47 69 77 78 92 97 502 03 04 08 12 47 52 65 600 35 760 829 31 94 98 900 05 06 08

7004 05 09 62 84 85 87 99 116 28 29 34 59 62 72 81 16 394 34 35 95 438 514 56 64 624 84 97 702 03 24 39 79

ద్వితీయ శ్రేణి

3578 80 82 83 85 88 92 93 96 99

3600 01 03 04 05 07 11 14 నుండి 19 23 27 28 29 31 33 34 38 40 43 44 45 47 48 49 51 నుండి 54 57 61 నుండి 65 67 68 69 75 78 నుండి 85 87 88 89 91 93 94.

3700 01 03 05 06 07 09 10 11 12 16 నుండి 19 25 27 32 33 35 నుండి 40 42 45 47 49 50 51 53 59 60 62 నుండి 65 67 69 71 74 79 80 85 88 92 94 నుండి 98.

3800 02 నుండి 05 07 09 11 12 14 16 నుండి 19 23 నుండి 29 33 34 37 39 నుండి 42 44 నుండి 47 49 52 53 57 59 నుండి 64 71 75 నుండి 86 88 89 93 94 96 97 99

3900 నుండి 04 07 నుండి 10 12 13 14 16 నుండి 26 28 29 31 32 34 35 41 45 46 48 50 నుండి 53 55 56 58 60 62 నుండి 66 69 76 78 80 నుండి 83 86 90 94 నుండి 99

4000 నుండి 14 16 నుండి 25 27 నుండి 30 32 నుండి 35 37 38 41 నుండి 44 47 50 నుండి 55 57 58 59 61 63 నుండి 67 72 76 77 79 నుండి 83 87 నుండి 90 93 94 99

4100 02 03 08 నుండి 09 13 16 20 నుండి 23 25 27 29 31 32 33 35 37 నుండి 45 47 51 52 53 59 నుండి 65 67 69 71 76 78 నుండి 81 83 86 నుండి 96 98

4201 04 08 09 10 12 14 17 19 20 25 26 30 నుండి 35 37 40 43 నుండి 47 49 50 60 64 66 67 70 71 72 73 77 81 నుండి 85 87 నుండి 94 96 99

4300 02 03 05 నుండి 07 11 13 14 15 17 24 27 28 29 31 33 35 37 నుండి 40 42 43 44 48 నుండి 52 54 నుండి 59 63 నుండి 67 70 71 73 నుండి 80 85 86 87 89 నుండి 94 96

4401 02 05 08 10 11 12 19 20 28 29 30 32 33 34 37 నుండి 39 42 45 నుండి 50 56 57 59 నుండి 65 67 68 70 73 74 75 80 81 82 84 86 92 93 95

4502 03 06 09 12 13 16 20 21 22 24 25 27 28 30 నుండి 34 39 41 42 44 నుండి 47 55 61 67 68 69 నుండి 71 73 74 77 నుండి 89 91 92 97 98

4604 నుండి 09 11 13 16 18 నుండి 26 29 30 31 38 40 నుండి 45 49 50 52 56 57 58 61 63 నుండి 66 68 69 70 72 74 నుండి 78 82 85 87 నుండి 90 93 94 95 97

4701 నుండి 14 16 17 18 21 22 23 29 నుండి 34 37 41 43 నుండి 46 52 54 55 60 63 64 66 68 69 70 74 75 77 78 80 82 85 నుండి 95 97 98 99

4801 04 నుండి 09 11 12 14 15 17 18 20 28 29 32 34 35 37 40 41 42 53 నుండి 59 61 నుండి 64 66 68 70 నుండి 73 77 78 79 81 83 నుండి 87 90 91 93 నుండి 99

4900 02 03 04 06 07 10 నుండి 17 23 నుండి 30 32 నుండి 35 39 40 42 44 50 నుండి 54 56 నుండి 62 64 నుండి 68 71 72 74 75 77 78 80 81 82 84 నుండి 88 92 నుండి 97

5000 07 09 12 13 15 17 నుండి 24 28 30 నుండి 33 36 37 40 42 43 47 49 నుండి 53 55 57 58 61 నుండి 64 67 69 72 73 77 84 85 89 92 97 99

5100 11 12 13 15 16 19 నుండి 24 28 నుండి 31 33 34 36 38 40 43 44 45 47 నుండి 50 52 58 59 61 63 64 65 67 70 72 73 77 నుండి 92 95 నుండి 99

5203 07 08 14 17 20 21 28 29 30 32 37 39 40 41 43 44 45 49 50 51 53 57 58 60 61 62 65 67 72 74 79 84 85 88 90 92 93 94 97 98

5300 నుండి 06 10 11 13 17 18 22 25 26 28 నుండి 37 40 43 51 52 53 56 57 59 60 61 65 నుండి 68 70 71 75 నుండి 78 81 82 83 91 నుండి 95 97 98 99

5401 02 03 13 15 25 నుండి 30 41 42 44 45 47 48 52 57 60 63 నుండి 66 67 69 70 71 73 74 78 85 86 87 89 92 93 95 99

5500 01 02 05 నుండి 11 13 నుండి 18 21 23 నుండి 28 30 నుండి 34 37 నుండి 41 44 45 46 50 52 55 నుండి 58 60 61 63 65 68 70 72 76 79 80 84 86 87 88 92 94 నుండి 97.

5600 01 03 05 06 07 10 11 12 14 17 19 21 23 24 25 28 30 31 32 34 నుండి 37 41 నుండి 44 50 నుండి 54 56 నుండి 63 65 నుండి 68 71 75 78 79 81 83 87 నుండి 91 94 నుండి 99

5700 02 04 06 10 18 23 నుండి 27 29 36 37 38 46 48 53 57 నుండి 67 70 71 72 74 76 79 నుండి 82 84 నుండి 87 89 నుండి 92 96 97 98

5804 05 12 13 16 18 19 22 23 24 28 34 41 47 49 50 57 59 61 నుండి 64 66 68 నుండి 73 75 నుండి 79 81 82 83 85 86 87 91

5901 02 04 05 07 11 12 14 15 16 18 19 20 27 29 31 37 39 41 42 45 నుండి 48 50 52 59 60 65 70 74 76 78 81 83 85 90 94 97 98 99

6000 01 02 04 నుండి 10 13 15 16 18 నుండి 21 25 నుండి 28 30 32 34 నుండి 38 49 నుండి 52 54 57 58 62 నుండి 65 68 70 71 73 79 నుండి 82 84 85 86 88 90 91.

6101 04 నుండి 08 13 14 16 నుండి 20 22 23 27 28 29 31 34 37 39 40 42 నుండి 46 47 49 నుండి 53 56 నుండి 59 62 65 67 68 71 72 74 77 80 81 83 87 నుండి 90 95 96 97 99.

6200 నుండి 20 22 23 25 నుండి 31 33 నుండి 38 41 నుండి 45 52 54 56 60 నుండి 63 65 66 67 69 71 72 74 76 నుండి 79 83 85 నుండి 89 91 92 93 95 97 98.

6300 03 నుండి 09 11 12 13 15 నుండి 18 20 22 24 25 26 32 33 35 37 నుండి 40 43 46 49 50 53 54 55 57 58 59 65 నుండి 70 72 74 నుండి 77 80 81 85 నుండి 88 91 92 93 96.

6401 03 06 07 09 11 13 14 17 19 21 24 27 28 29 32 38 40 41 43 45 46 48 49 56 57 61 64 65 67 68 70 71 73 నుండి 76 80 నుండి 84 86 నుండి 91 93 నుండి 96 98 99.

6500 01 06 07 09 10 13 14 16 17 18 20 నుండి 24 26 27 28 29 31 32 34 35 38 నుండి 41 48 51 58 62 67 68 73 77 79 81 నుండి 89 91 నుండి 97

6601 03 04 07 21 22 24 28 30 31 34 37 38 39 41 44 46 48 నుండి 58 60 నుండి 68 70 71 74 77 79 80 81 84 నుండి 87 90 91 95 96 99

6702 06 09 10 13 నుండి 17 22 నుండి 26 28 29 32 34 35 నుండి 38 41 42 44 46 47 48 50 54 55 58 59 61 నుండి 64 72 74 నుండి 79 82 87 నుండి 92 94 నుండి 99

6801 02 03 05 07 10 నుండి 17 20 నుండి 25 30 32 33 35 37 41 43 నుండి 46 51 52 54 56 58 59 86 87 88 90 92 95 98 99

6901 03 07 09 11 నుండి 14 16 నుండి 18 20 21 26 28 29 31 32 36 37 40 41 45 48 నుండి 51 54 56 57 62 నుండి 66 68 69 71 74 నుండి 79 81 82 84 నుండి 90 92 97 98 99

7001 02 06 07 08 10 నుండి 13 16 18 20 నుండి 27 30 నుండి 36 38 నుండి 44 46 నుండి 49 51 52 53 56 నుండి 59 61 63 65 66 68 74 75 79 82 83 89 90 91 93 96 97 98

7103 04 07 నుండి 15 18 నుండి 21 27 30 32 34 35 36 39 నుండి 58 60 64 నుండి 69 71 73 నుండి 80 82 నుండి 88 89 90 92 నుండి 95 99

7201 నుండి 06 09 10 12 13 14 17 18 21 నుండి 36 39 నుండి 51 53 57 58 60 62 64 65 66 70 నుండి 74 76 78 81 82 84 నుండి 87 90 92 93 98

7301 02 05 06 07 10 11 14 20 21 23 నుండి 33 36 నుండి 41 43 44 47 50 53 నుండి 57 60 62 63 64 66 68 69 72 నుండి 76 81 నుండి 86 89 93 97 98

7405 07 09 14 15 17 19 21 23 24 26 27 28 35 33 37 41 నుండి 45 47 48 53 55 60 61 72 73 78 79 84 87 నుండి 91

7504 06 09 12 13 15 నుండి 30 32 33 34 40 నుండి 44 46 48 52 నుండి 55 59 60 62 63 65 63 67 69 75 నుండి 83 87 92 93 97 98 99

7600 05 07 12 నుండి 18 20 25 26 27 28 30 నుండి 36 38 41 42 44 45 48 49 50 52 53 55 57 58 59 63 నుండి 69 71 72 73 76 77 79 83 85 నుండి 88 90 91 92 95 96 98

7704 05 07 నుండి 11 13 15 16 18 నుండి 23 25 26 29 30 32 33 37 38 42 44 45 48 నుండి 52 55 56 62 63 65 66 68 70 73 74 78 80

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు నిలిపి ఉంచబడినవి

5431 నుండి 40 6801 నుండి 83 7200

రాష్ట్రభాష

రాష్ట్రభాష పరీక్షలో కృతార్థులయిన వారి నెంబర్లు:

ప్రథమ శ్రేణి

1833 931

2021 53 56 120 23 24 32 58 232 341 400 22 516 21 42 44 47 48 54 56 57 66 779 821

3076 351 52 67 72 78 415 538 46 6 87 714 31 851 73 85 89 87 95 903 07 50

4004 150

ద్వితీయ శ్రేణి

1778 నుండి 85 87 88 90 91 92 94 95 96 98

1800 01 02 04 నుండి 08 16 నుండి 18 19 21 23 24 25 29 30 32 36 నుండి 40 43 45 50 నుండి 63 65 నుండి 68 72 73 75 నుండి 78 81 82 85 86 89 91 92 95 97 99

1900 02 03 06 07 13 నుండి 16 21 26 27 32 33 నుండి 36 39 నుండి 42 44 45 47 48 49 52 నుండి 56 59 నుండి 65 70 73 నుండి 79 81 84 85 88 94 96 97

2001 నుండి 04 06 12 నుండి 25 27 28 30 31 32 34 నుండి 38 40 41 42 44 45 47 నుండి 50 52 54 57 నుండి 65 68 నుండి 74 76 77 78 80 82 84 నుండి 88 94 95 98 99

2100 నుండి 03 09 నుండి 12 14 15 18 19 21 22 25 నుండి 31 33 నుండి 38 39 40 41 43 45 46 47 49 50 52 53 56 57 59 60 62 నుండి 64 71 72 74 75 77 78 80 81 83 నుండి 93 95 97 98

2200 02 04 నుండి 16 18 నుండి 22 25 నుండి 31 33 34 39 నుండి 44 47 50 53 54 58 నుండి 61 63 65 67 68 70 73 77 78 81 82 83 86 87 91 92 93 95 97 98

2300 01 04 05 07 08 15 20 21 24 28 30 33 39 42 43 46 47 49 54 నుండి 57 59 61 62 64 65 68 69 70 74 75 77 78 80 82 83 85 నుండి 88 91 92 93 96 97

2400 02 05 08 10 13 14 19 21 23 24 26 29 నుండి 37 38 41 నుండి 44 46 49 52 53 54 56 58 59 62 63 68 నుండి 71 73 74 78 79 80 83 84 88 98

2500 నుండి 12 14 17 నుండి 24 26 28 30 31 33 34 35 37 నుండి 40 43 46 49 నుండి 53 55 61 62 63 67 68 71 నుండి 74 76 నుండి 83 86 87 89 90 93 94 96 97 99

2601 నుండి 04 06 నుండి 11 13 16 18 19 20 22 26 30 31 32 34 36 నుండి 37 42 నుండి 45 47 48 49 51 నుండి 55 57 62 64 65 67 68 69 71 72 74 75 78 79 80 81 83 87 91 92 93 96 98 99.

2700 నుండి 09 12 నుండి 15 18 19 21 నుండి 28 31 32 35 36 38 39 41 నుండి 45 47 50 51 53 54 55 57 59 61 62 65 69 68 70 74 75 76 80 నుండి 87 91 96 నుండి 99

2800 02 03 05 06 07 09 10 12 13 16 17 18 20 22 నుండి 26 28 29 30 31 33 34 36 38 43 45 47 48 49 56 58 59 61 64 నుండి 68 70 72 నుండి 79 82 88 నుండి 91 96 నుండి 99.

2900 02 03 04 06 నుండి 12 14 15 18 19 21 25 28 29 30 32 35 నుండి 40 42 నుండి 45 48 52 55 నుండి 64 66 67 70 71 75 76 77 79 నుండి 83 85 నుండి 91 98 99

3002 03 05 06 07 08 10 11 13 14 15 17 19 20 21 22 24 27 నుండి 34 36 నుండి 40 42 నుండి 45 47 49 నుండి 55 58 59 60 62 63 64 69 79 80 81 83 84 86 నుండి 91 95 నుండి 99

3101 02 06 08 నుండి 16 21 23 27 28 30 39 42 46 48 50 51 53 54 56 57 59 60 63 68 69 70 71 75 నుండి 89 91 నుండి 96 98

3201 నుండి 05 10 12 13 14 16 నుండి 21 23 26 నుండి 31 33 34 36 నుండి 40 45 47 50 నుండి 55 57 నుండి 63 65 నుండి 69 72 73 74 76 నుండి 81 86 89 92 నుండి 99.

3300 నుండి 13 15 16 17 23 24 26 28 31 32 34 నుండి 40 46 49 50 54 నుండి 58 60 61 63 65 66 69 70 71 73 74 75 79 83 84 87 88 91 92 97 98 99

3400 నుండి 07 09 10 11 13 16 17 21 23 25 28 నుండి 32 34 నుండి 37 42 నుండి 46 48 49 51 53 నుండి 62 64 70 71 73 75 77 78 79 81 82 85 87 88 89 92 94 95 98

3500 01 05 నుండి 08 10 11 19 నుండి 20 22 23 25 నుండి 28 30 నుండి 35 37 38 41 44 48 49 50 56 57 59 60 70 71 74 76 నుండి 79 81 82 83 85 86 89 నుండి 94 97 99

3600 01 03 04 05 08 నుండి 12 14 15 17 18 19 23 నుండి 29 32 34 35 39 నుండి 42 44 45 46 48 51 నుండి 55 57 59 60 61 63 67 69 70 71 73 నుండి 77 79 81 82 83 86 88 90 91 93 95 నుండి 98.

3702 నుండి 09 12 17 నుండి 23 25 నుండి 30 33 నుండి 36 39 40 42 నుండి 52 55 60 62 నుండి 65 67 నుండి 74 78 79 81 83 86 90 91 97 98

3800 01 03 05 07 09 నుండి 17 19 20 24 26 28 31 33 34 38 నుండి 40 44 45 46 48 53 54 55 57 నుండి 68 70 71 72 74 75 77 నుండి 80 82 84 86 88 నుండి 94 97 98 99

3901 02 04 06 08 09 14 17 20 21 25 26 28 30 32 33 34 40 44 45 48 49 51 నుండి 58 60 నుండి 63 65 67 నుండి 70 74 75 77 78 80 81 85 88 నుండి 91 95 97 98 99

4000 01 03 04 05 07 09 10 13 నుండి 17 19 21 30 నుండి 35 37 నుండి 40 42 44 45 46 52 55 56 57 60 నుండి 63 65 నుండి 74 76 78 79 82 నుండి 86 89 90 95 97 99.

4100 01 02 06 నుండి 10 12 15 17 19 నుండి 24 26 నుండి 36 38 40 41 43 44 45 47 49 51 53 58 59.

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు నిలిపి ఉంచబడినవి

3561 నుండి 67 3900

విశాలాంధ్ర

1969 అక్టోబరు 31 శుక్రవారం

చండీఘర్ సమస్య

వత్తిడులకు, ఆందోళనలకు లొంగి ఏ సమస్యను పరిష్కరించబోమని భీష్మించుకొని కూచుని ఆ సమస్యను విషమింప చేయడం రాజకీయ చతురతా కాదు; బాధ్యతాయుత వైఖరీ కాదు. సరికదా, దేశాన్ని అనవసర ఆందోళనలకు, త్యాగాలకు గురిచేసే అవివేక విధానమే అవుతుంది.

చండీఘర్ సమస్యపై కేంద్రం ఇంతవరకు ఇట్టి అవివేక వైఖరినే ప్రదర్శించింది.

చిట్టచివరకు 85 సంవత్సరాల వృద్ధ దేశభక్తుడు దర్శన్ సింగ్ ఫెరుమాన్ 74 రోజుల దీర్ఘకాల నిరాహార దీక్షతో ఆత్మబలిదానం గావించుకోవలసిన పరిస్థితిని కల్పించింది.

ఫెరుమాన్ ఆత్మాహుతి తరువాతనైనా కేంద్ర ప్రభుత్వం ఒక సత్వర నిర్ణయం చేయకపోవడం క్షంతవ్యం కాని నేరం.

పంజాబ్-హర్యానాలు ఏర్పడిన నాటి నుండి ఉత్పన్నమైన చండీఘర్ సమస్యకు సూత్రబద్ధమైన పరిష్కార మార్గాన్ని కనుగొనడంలో కేంద్రం అంతులేని జాప్యం చేసింది.

పంజాబ్, హర్యానా సరిహద్దులను భాష, భౌగోళిక సామీప్యత, గ్రామాల ప్రాతిపదికపై పునర్నిర్ణయించడానికి కేంద్రప్రభుత్వం ఏనాడో ఒక భాషానిపుణుల కమిషన్ నియమించి ఉండవలసింది.

ఆ విధంగా చేసిఉంటే చండీఘర్, న్యాయంగా ఏ భూభాగానికి చెందినదన్న విషయం నిర్ధారణ అయిఉండేది. చండీఘర్ కోసం ఉభయ రాష్ట్రాల ప్రజలమధ్య ఎడతెగని తగవులతో అనవసర వైషమ్యాలు పెరగకుండా నివారించ వీలయ్యేది.

మిగిలిన రాష్ట్రానికి ప్రత్యామ్నాయ రాజధానినగరం నిర్మించుకోడానికి తగు పరిహారాన్ని యివ్వడంద్వారా ఆ రాష్ట్రం ప్రజలు సంతృప్తి చెందేవారు.

సూత్రబద్ధమైన ఇట్టి పరిష్కార విధానాన్ని అవలంబించడానికి బదులు పంజాబ్ హర్యానాలలోని కాంగ్రెసు నాయకులు చండీఘర్ కోసం ఉభయ రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చు రగిలించడం, కేంద్రంలో కూచున్న కాంగ్రెసునాయకులు ఈ అవకాశవాద ధోరణిని పెంచి పెద్దది చేయడం దారుణం.

భౌగోళిక సామీప్యతదృష్ట్యా, పంజాబీభాషమాట్లాడే పరిసర గ్రామాల ఉనికి దృష్ట్యా చండీఘర్, పంజాబ్ రాష్ట్రానికే చెందుతుందని కమ్యూనిస్టుపార్టీ స్పష్టం చేసింది. భాషా నిపుణుల సంఘాన్ని నియమించడంద్వారా పంజాబీభాష మాట్లాడే గ్రామాలను పంజాబ్‌లోను, హిందీ భాష మాట్లాడే గ్రామాలను హరియానాలోను చేర్చి ఉభయ రాష్ట్రాల సరిహద్దులను పునర్నిర్ణయించవలసిందిగా తెలిపింది. ఆవేశాలకు, అవకాశ వాదాలకు లోనుకాకుండా హేతుబద్ధంగా ఆలోచించే వారందరూ ఇదే పరిష్కారమార్గాన్ని కోరుతున్నారు.

చండీఘర్‌సమస్యకు ఒకపరిష్కారమార్గం ప్రకటించకుండా జాప్యం చేసినకొలదీ, ఇందుపై మరికొంతమంది నిరాహారదీక్షలకు పూనుకోవడం, వాతావరణాన్ని మరింత విషమింప జేయడం మాత్రమే కాగలదు. సంత్ ఫతేసింగ్ ఈసీ సమస్యపై ప్రాణత్యాగానికి పూనుకుంటున్నట్లు చేసిన ప్రకటన ఇందుకు తాజా ఉదాహరణ.

అంతులేని చర్చలతో ప్రొద్దుపుచ్చక నవంబరు 1 వ తేదీన జరిగే అఖిలపక్ష సమావేశంలోనైనా కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ప్రకటించడం అవసరం.

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికుల క్వార్టర్ల నిర్మాణానికి 10 లక్షలు

మంజూరు చేసినట్లు విద్యుచ్ఛక్తి మంత్రి వెల్లడి

శ్రీశైలం, అక్టోబరు 30

శ్రీశైలం ప్రాజక్టులో పనిచేసే కార్మికులకు ఈ సంవత్సరం క్వార్టర్లు నిర్మించుటకు రు. 10 లక్షలు మంజూరు చేశామని, దాన్ని దశలవారీ కార్యక్రమంగా చేసామని శ్రీశైలం ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ మజ్దూర్ యూనియన్ నాయకులిచ్చిన మెమోరాండానికి సమాధానమిస్తూ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టును విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ఈ నెల 21 న వచ్చిన సందర్భంగా యూనియన్ నాయకులు శ్రీయుతులు పూల సుబ్బయ్య, ఆర్. చెంచయ్య, భాస్కరన్ ప్రభృతులు యీ మెమోరాండంను సమర్పించారు.

ప్రాజెక్టులో పనిచేసే కార్మికుల నెవ్వరినీ రిట్రెంచ్ చేయకూడదన్న అంశానికి మంత్రి సమాధానమిస్తూ ఈ సంవత్సరంనుండీ అలా జరగకుండా చూస్తామని హామీ యిచ్చారు.

గత సంవత్సరంవరకు యిస్తున్న మలేరియా అలవెన్సును ఆపివేశారని, ఈ ప్రాజెక్టు పరిస్థితుల దృష్ట్యా దీనిని కొనసాగించాలని, శీలేరు ప్రాజెక్టులో యిచ్చిన విధంగా ఎన్. ఎమ్. ఆర్. వర్కర్లకుకూడా వర్తింపజేయాలని మెమోరాండంలో కోరారు. ఆ విషయమై ఆలోచిస్తామని మంత్రి సమాధానమిచ్చారు.

డిప్లమోహోల్డర్ల సర్వీసులను క్రమబద్ధం చేసి దానిని పి. డబ్ల్యు. డి. సర్వీసు క్రింద పరిగణిస్తామని తద్వారా వయః పరిమితి గణనతో లేకుండా చేస్తామని మంత్రి హామీ యిచ్చారు.

ఇదే సందర్భంగా ప్రాజెక్టుకు వచ్చిన ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డికి కూడ ఒక మెమోరాండం యిచ్చారు. ఎన్. జి. ఓలు కూడా ఒక మెమోరాండంను యిచ్చారు.

దేవాదాయ మంత్రికి మెమోరాండం

శ్రీశైలం దేవస్థానం ట్రాన్స్‌పోర్టు కార్మికుల కోర్కెలపై ఈ నెల 20వ తేదీన దేవదాయ ధర్మాదాయ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజుకు యూనియన్ అధ్యక్షుడు శ్రీ పూల సుబ్బయ్య ఒక మెమోరాండంను సమర్పించారు.

చేబ్రోలులో గాంధీ-లెనిన్ జయంతి

ఇస్కస్ ఆధ్వర్యాన

చేబ్రోలు, అక్టోబరు 30

గుంటూరుజిల్లా చేబ్రోలులో యీ నెల 22 న ఇస్కస్ ఆధ్వర్యాన గాంధీ-లెనిన్ శతజయంతి జరిగింది. జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ ఆర్. బీమారావు అధ్యక్షత వహించారు.

ముట్లూరు, శేకూరు, తుమ్మపూడి గ్రామాలలో ఇస్కస్ శాఖలు ప్రారంభించారు. గాంధీ-లెనిన్ జయంతి ఉత్సవాలు జరిపారు. నూతన కార్యవర్గాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

బంజర్ల తక్షణ పంపిణీకై ముఖ్యమంత్రికి మెమోరాండం

సంయుక్త కార్యాచరణ సంఘ ప్రతినిధి వర్గం చే

హైదరాబాదు, అక్టోబరు 30

ప్రభుత్వ బంజరు భూముల పంపకం విషయంలో తీసుకోవలసిన తక్షణ చర్యలపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రదేశ్ రైతు సంఘ ప్రతినిధులతో కూడిన సంయుక్త కార్యాచరణ సంఘం అక్టోబరు 28వ తేదీన మెమోరాండం సమర్పించింది.

ప్రతినిధి వర్గంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి సహాయ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యన్. గిరిప్రసాద్, కృష్ణాజిల్లా సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ దాసరి నాగభూషణరావు, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ స్వర్ణ వేమయ్య, ఎం ఎల్ ఎ. ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య ఎం. ఎల్. ఎ. పాల్గొన్నారు.

మెమోరాండంలో యీ క్రింది అంశాలు తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో దీర్ఘ కాలంగా పరిష్కారం కావలసిన బంజరు భూముల పంపకం సమస్యను, బంజరు సాగుదార్ల కోర్కెలను వెంటనే పరిష్కరించాలి. ఆంధ్రలోని భూమిలేని పేద బంజరు సాగుదార్లు తమ కోర్కెల పరిష్కారం నిమిత్తం దీర్ఘకాలం వేచి వున్న తర్వాత సెప్టెంబరు 16వ తేదీ నుండి రాష్ట్ర వ్యాపితంగా సత్యాగ్రహ ఉద్యమాన్ని బంజరు భూముల ఆక్రమణను ప్రారంభించారు.

కృష్ణాజిల్లా నూజివీడు, గుంటూరుజిల్లా దాచేపల్లి, పిడుగురాళ్ళ, నెల్లూరుజిల్లా కందుకూరు, నల్లగొండజిల్లాలో దగ్గూరు, వరంగల్లుజిల్లా కంబాలపల్లి (మహబూబాబాదు ప్రాంతం) లో శాంతియుత సత్యాగ్రహాలపై లాఠీచార్జి జరపడం విచారకరం. అనేక కేసులలో అరెస్టు చెయ్యబడిన బంజరు సత్యాగ్రహులను విచారణ జరపకుండా నిరవధికంగా రిమాండులో వుంచారు. అంతేకాక సబ్‌జైళ్ళలోనూ, పోలీసు కస్టడీలోనూ, ఖైదీలకు భోజనం సిద్ధపరచైనా కనీససౌకర్యాలు కూడా నిరాకరించారు.

అసంపూర్ణ కార్యక్రమం

బంజర్ల పోరాటం ప్రారంభమైన నెల రోజుల తర్వాత "ప్రభుత్వ బంజరు భూముల ముమ్మరపంపక కార్యక్రమాన్ని" గురించి ప్రకటించింది. లక్షలఎకరాల పోరంబోకు బంజరు భూమి, వేలాది బంజరు ఆక్రమణదారులను ఆకార్యక్రమ పరిధినుండి మినహాయించడం ద్వారా ఆ కార్యక్రమం అసంపూర్ణమే కాకుండా, బంజర్ల పంపకంకోసం నెలకొల్పిన యంత్రాంగంకూడా లోపభూయిష్టంగా వుంది.

సాగుకు లాయకీ అయిన పోరంబోకు బంజరు భూములు, లంక భూములు, ప్రత్యేకించి వల్లపల్లి జమీందారు చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కృష్ణలంకల భూముల పంపిణీ, 5 శాతం గైరాన్ భూముల మినహాయింపు సంబంధించిన కాలం తీరిపోయిన ప్రభుత్వ ఉత్తర్వు, ఇతర నిషేధపు జాబితాల రద్దు, ప్రాజెక్టుల క్రింది ప్రాంతాలలోని బంజరు భూముల ఉచిత పంపిణీ వగైరా ప్రధానమైన సమస్యలను యీ "ముమ్మర కార్యక్రమం"లో చేర్చలేదు.

లక్షలాదిభూమిలేని పేదకుటుంబాల వారు కొనసాగించే బంజరుపోరాటంలో పైడిమాండ్లు అత్యంత ప్రధానమైనవి.

అన్ని రకాల బంజరు భూములు అన్ని తరగతులకు చెందిన బంజరు సాగుదార్లకు ప్రభుత్వ బంజరు కార్యక్రమాన్ని వర్తింపచేస్తూ యీ క్రింది చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాం.

1. సాగుకు లాయకు అయిన అన్ని పోరంబోకు బంజరు భూములను భూమిలేని పేదలకు పంచి పెట్టాలి. అటువంటి భూములను పోరంబోకులనుండి విడగొట్టేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారం యివ్వాలి. పోరంబోకులను విస్తృత పరచేందుకు అవసరంగా వున్న బంజరు భూములను సేకరించడాన్ని ఆపు చెయ్యాలి.

అన్ని రకాల భూములు పేదలకు పంచాలి

2. అన్ని లంకభూములను భూమిలేని పేదలకు పంపిణీ చెయ్యాలి. వల్లపల్లి జమీందారు చట్టవిరుద్ధంగా ఆక్రమించి, ఇంకా విడిచిపెట్టకుండా వున్న భూముల విషయంలో ప్రభుత్వం వెంటనే రిసీవరును నియమించాలి. వాటిని భూమిలేని పేద ప్రజానీకానికి పంచిపెట్టాలి.

3. తెలంగాణా ప్రాంతంలోని 5 శాతం గైరాన్‌భూమి మినహాయింపు సిద్ధాంతాన్ని రద్దుచేయాలి.

4. భూమి లేని పేదల ఆక్రమణలో వున్న బంజరు భూములను రాజకీయ బాధితులకు కేటాయించరాదు.

5. పంపిణీ చేయుటకు అర్హమైన అన్ని పోరంబోకు భూములు, సాముదాయిక భూములు, ఇతర నిషిద్ధ జాబితాలలోని భూములను పంపిణీచేసే అధికారం తహశీల్దారులకు యివ్వాలి.

6. భూస్వాములకు కవులుకు యిచ్చిన అన్ని భూముల కవుళ్లను రద్దుచేసి, భూమి లేని పేద ప్రజలకు పంచిపెట్టాలి.

7. ప్రభుత్వ భూములపై జమీందార్లకు, భూస్వాములకు యిచ్చిన అన్ని పట్టాలను వెంటనే రద్దు చేయాలి.

8. ఇరిగేషన్ నిమిత్తం వినియోగించని చెరువులను రద్దుచేసి, అట్టి చెరువు పడకలను భూమి లేని పేదలకు పంచిపెట్టాలి. అంతే కాక, చెరువు నీటి మట్టానికి ఒక అడుగు పైబడి వదిలిపెట్టి, మిగతా లోతట్టు భూములను పేదలకు పంచిపెట్టాలి.

9. ప్రాజెక్టులక్రింద ఆయకట్టు భూములను ఉచితంగా పంచిపెట్టాలి.

10. భూముల పంపిణీ కార్యక్రమాన్ని త్వరితంగా పూర్తి చేసేందుకు అన్ని జిల్లాలలోను తగినంతమంది సర్వే సిబ్బందిని వెంటనే నియమించాలి.

11. పట్టణాలలో యిండ్ల స్థలాలను ఆక్రమించిన పేద ప్రజలకు వాటిని పంపిణీ చేసి, పట్టాలు యివ్వాలి.

12. గ్రామాలలో భూముల పంపిణీ కమిటీలలో గ్రామపంచాయతీలోని అందరు సభ్యులను, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (అఖిలభారత ఖేత్‌మజ్దూర్ యూనియన్‌కు అనుబంధించబడిన) ప్రతినిధిని చేర్చుకోవాలి.

13. తాలూకా బంజరు పంపిణీ [illegible] కమిటీలో అన్ని రాజకీయ పార్టీల, వ్యవసాయ కార్మిక సంఘ ప్రతినిధులను చేర్చుకోవాలి.

14. త్వరలో జరప తలపెట్టిన జిల్లా స్థాయి సభలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల, వ్యవసాయ కార్మిక సంఘ ప్రతినిధులను చేర్చుకునేందుకు వీలుగా విస్తృత పరచాలి.

15. ప్రభుత్వ బంజరు భూములను భూమి లేని పేద ప్రజలు ఆక్రమించకుండా వున్న నిషేధపు ఉత్తరువులను వెంటనే రద్దు చెయ్యాలి.

16. బంజరుభూముల ఆక్రమణ దారులపై పెట్టిన కేసు లన్నిటిని ఉపసంహరించుకుని, శిక్ష విధించబడిన వారందరినీ విడుదల చెయ్యాలి.

భూసంస్కరణలకు అధిక ప్రాధాన్యం

కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవనరామ్ వివరణ

కలకత్తా, అక్టోబరు 29

భూమిలేని పేదల సమస్యల పరిష్కారానికి భూ సంస్కరణల పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం తెలిపారు.

ఇటీవల పశ్చిమ బెంగాల్ రెవిన్యూమంత్రి శ్రీ హరే కృష్ణకోనార్ రాసిన లేఖకు ఆయన జవాబిస్తూ పై విధంగా అభిప్రాయపడ్డారు.

భూ సంస్కరణల అమలును సులభతరం చేసేందుకు వీలుగా రాజ్యాంగాన్ని యింకా సవరించాలన్న సూచనకు శ్రీ జగ్‌జీవన్‌రాం తన వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

రాష్ట్ర చట్టాలలో తగు సవరణలు చేయడంద్వారా న్యాయసమ్మతమైన చిక్కులను నివారించడం రాజ్యాంగం పరిధిలోనే సాధ్యమవుతుందని అన్నారు.

భూసంస్కరణలను త్వరితంగా, సమర్థవంతంగా అమలు జరపడానికి అనేకఅంశాలు ఆటంకంగా వున్నాయి. చట్టాలలో సైతం లోపాలు, బలహీనత లుండటం, చట్టంలో అంశాలను తప్పించుకొనడానికి భూస్వాములకు చాల అవకాశాన్ని కలిగిస్తూ వుండటం, చట్టాలకు, అమలుకు మధ్య చాల అఘాతం ఉండటం, పరిపాలనా ఏర్పాట్లు తగినంతగా లేకపోవడంవలన భూ సంస్కరణల అమలులో ఆటంకాలు ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు.

భూ సంస్కరణల చట్టాన్ని కాపాడడానికి రాజ్యాంగాన్ని 3 సార్లు సవరించడం జరిగిందని తెలియజేశారు.

త్రిపురాంతకం ఫిర్కాలో 28 వేల ఎకరాలకు సాగర్ నీరు

మంత్రిహామీ

ఎర్రగొండపాలెం, అక్టోబరు 29

నాగార్జునసాగర్ కుడికాలవ పనిని త్వరితగతిని పూర్తి చేయించి, 1972 నాటికి త్రిపురాంతకం ఫిర్కాలో సుమారు 28 వేల ఎకరాలకు సాగర్ నీరు సరఫరా అయ్యేటు చూస్తామని, త్రిపురాంతకేశ్వర ఆలయ ఉద్ధరణకు, శ్రీశైలం దేవస్థాన నిధుల నుండి తగిన సహాయం చేయిస్తామని ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కర్‌రెడ్డి దేవాదాయ మంత్రి శ్రీ రామలింగరాజు వాగ్దానంచేశారు.

ఈ నెల 20 వ తేదీన మంత్రులు త్రిపురాంతకం విచ్చేసిన సందర్భంగా జరిగిన సన్మానసభలో పై వాగ్దానం చేశారు.

సాగర్ కుడి కాలవ సత్వర నిర్మాణం, యీ ప్రాంతంలో అన్ని గ్రామాలకు విద్యుదీకరణ తమ కోర్కెలని శాసన సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య సభలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

శ్రీశైలం దేవస్థానం నిధి నుండి రు. 50 వేలు త్రిపురాంతకేశ్వరాలయానికి యిస్తామని బోర్డు అధ్యక్షులు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి సభలో ప్రకటించారు.

వ్యవసాయ విప్లవంపై జ్ఞానచంద్ విమర్శ

హైదరాబాదు, అక్టోబరు 26

దేశంలో "వ్యవసాయ విప్లవం" జరిగిపోతున్నదంటూ చేస్తున్న ప్రచారం వట్టి మోసమని ప్రఖ్యాత ఆర్థికవేత్త డాక్టర్ జ్ఞానచంద్ నేడు యిక్కడ అన్నారు.

ఈ ప్రచారంలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగంతోపాటు ఆర్థిక వేత్తలుకూడా భాగస్వాములని ఆయన విచారాన్ని వ్యక్తం చేశారు.

ఇస్కస్ ఆధ్వర్యాన ఏర్పాటైన గాంధీపై గోష్ఠి, అనే సదస్సుకు అధ్యక్షత వహిస్తూ "వ్యవసాయ విప్లవం" అని చెప్పబడే విప్లవం ద్వారా విప్లవ ప్రతీఘాతక శక్తులు మాత్రమే ఉద్భవిస్తాయని ఆయన అభిప్రాయ పడ్డారు.

గాంధీ బోధలకు వ్యతిరేకంగా జరుగుతున్న రాజకీయ అధికారోన్మాద పోరాటాలకు బలైన గ్రామసీమల్లోనే దేశభవిష్యత్తు వుండగా రాజకీయ పార్టీలన్నీ పట్టణాల ప్రాతిపదికపై పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు.

దోపిడీని, అణచివేత విధానాన్ని నిర్మూలించేందుకు సుసంఘటితమైన పోరాటం, ప్రజా సమీకరణ అవసరమని తద్వారా శాంతి పేర గాంధీ బోధనలను గౌరవించిన వారమౌతామని ఆయన అన్నారు.

గాంధీ దర్శన్ తమాషాలు

గాంధీ శతజయంత్యుత్సవాల సందర్భంలోనే ఒక పథకం ప్రకారం మైనారిటీ వర్గాల వారిని, హరిజనులను హత్యచేయటం వల్ల గాంధీ బోధలను ఉద్దేశపూర్వకంగా తిలోదకాలు యిచ్చినట్లు అభ్యూదావారు. రాంచీ తండాపూరులో జరిగిన ఘటనలవల్ల స్పష్టమైందని. అటువంటప్పుడు గాంధీదర్శన్ ఏర్పాట్ల తమాషా ఎందుకు అని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లా లారీఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విజయవాడ అక్టోబరు 30

కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశం ఈ నెల 28 వ తేదీన స్థానిక మనోరమ హోటల్లో జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షునుగా శ్రీ పెనమకూరు శేషగిరిరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు, శ్రీ గుమ్మడి అమ్మేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ అడుసుమిల్లి జితేంద్రనాథ్, కార్యదర్శులుగా శ్రీ బోయపాటి నాగేశ్వరరావు, శ్రీ చింతా వెంకట మల్లిఖార్జునరావు, కోశాధికారిగా శ్రీ నార్ల మోహనరావు మరో 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

రాష్ట్రంలో రోడ్లన్నీ మరీ అధ్వాన్నంగా వున్నందున లారీ యాజమానులనుండి వసూలు చేస్తున్న రోడ్ టాక్సును రోడ్ల నిమిత్తమే ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశం తీర్మానించింది

విజయవాడలో వి. ఐ. టి. ఐ. లో డ్రైవర్ల ట్రైనింగ్ స్కూలు ప్రారంభించవలసిందిగా డి. టి. ఐ. డైరెక్టరును ఈ సమావేశం కోరింది.

అతి వృష్టితో అర్ధ భాగం పంట నష్టం

నర్సాపురం తహసిల్‌దారు వివరణ

నర్సాపురం, అక్టోబరు 30

ఇటీవలపడిన కుంభవృష్టివలన నర్సాపురం తాలూకాలో దాదాపు సగం సార్వా పంట నష్టపోయినట్లు నర్సాపురం తహశీల్‌దార్ "విశాలాంధ్ర విలేకరికి తెలియజేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకాలో సుమారు 35 దుక్కుల వర్షం పడింది. పంటిచేతికి రాబోయే పంట పూర్తిగా నీట మునిగి పోయింది.

మొత్తం తాలూకాలోని ఆయకట్టులో నీట మునగని భూమిలేదు. దాళ్వాపంటకి తుపాను దెబ్బతగిలి నష్టపడింది.

ఈ సార్వాపంట ఇంతవరకు "తాటాకు" తెగులు వగైరా చీడల్ని ఎదుర్కొని విలద్రొక్కుకొని పంట చేతికి వచ్చేటప్పటికి ఈ భారీ వర్షాలవలన అపారమైన నష్టం కలిగింది.

మురుగు పారుదల సౌకర్యం ఈతాలూకాలో సరిగాలేదు. "మిత్రా" కమిటీ నివేదికలో ఈతాలూకాను చేర్చలేదు.

ఎగువనుండివచ్చే నీరు, స్థానికంగా వర్షాలవలన ప్రవహించేనీరు పురాతనకాలం నాటి మురుగు కాల్వలు అపుటవలన సకాలంలో మురుగు పారుదల జరుగుటలేదు.

ఒక్కొక్క మురుగు కాల్వ ఒక్కొక్కచోట పూర్తిగా గట్లు లేక పోవడంవలన పొలాల్ని ముంచివేస్తున్నది. ఒక్కోచోట గ్రామాలలోకి నీరు ప్రవహించి ముంచివేస్తున్నది. ఆచంట ఫిర్కాలోని "నక్కల కాల్వ" పరిస్థితి సరిగ్గా ఇలాగే వున్నది.

నర్సాపురం ఫిర్కాలోని "యస్తుంబాదా మురుగు కాల్వ" పూర్తిగా పూడి పోయింది. గట్లు గండ్లు పడిపోయినవి. మచ్చిపురివద్ద "గొంతేరు డ్రైన్" ఒక మడుగువలె వుంటున్నది.

ఈ విధంగా లోతు లేక, గట్లు లేక, వంద సంవత్సరాల క్రితం త్రవ్వబడిన మురుగు కాల్వలు ఇంతవరకు త్రవ్వి మరమ్మత్తు చేయకపోట వలన వందలాది ఎకరాల భూములు నీటమునిగి వేలాది బస్తాల ఆహారధాన్యాలు పాడై నష్టపోవడం ప్రతి సంవత్సరం పరిపాటైనది.

నర్సాపురం తాలూకాలో అత్యవసర ప్రాతిపదికపై వెంటనే మురుగు కాలవల్ని లోతుచేసి గట్లు బలపర్చి సస్యరక్షణకు పి. డబ్ల్యు. డి. అధికారులు పూనుకోవాలని, రైతులు కోరుతున్నారు.

8 ఏండ్ల బాలికను చెరచి హత్యచేసిన దురంతం

— బెల్లంపల్లిలో

బెల్లంపల్లి, అక్టోబరు 30

బెల్లంపల్లిలో ఓదెలు అనే యువకుడు తన స్నేహితుని 8 ఏండ్ల కుమార్తెను చెరచి - ఆ తర్వాత ఘోరంగా హత్యచేసిన ఘటన తెలియవచ్చింది. ఇంతచేసిన ఆ వ్యక్తి తన కేమాత్రం తెలియనట్లు నటించినా - ఫలితంలేక పట్టుబడిపోయాడు.

బెల్లంపల్లి వాస్తవ్యుడు డి. ఓదెలు అను యువకుడు ఈనెల 24 వ తేదీ నాటిసాయంత్రం సుమారు 5 గంటలప్పుడు తన స్నేహితుని కుమార్తె 8 ఏండ్ల బాలికను సినిమాకు తీసుకువెళ్తానని మభ్యపెట్టి తీసికెళ్ళి - ఒకచోట దాచాడు.

తరువాత ఆ బాలిక యింటికి వెళ్ళి అమ్మాయి లేదేమిటని అడిగి ఆ బాలిక తల్లిదండ్రులతోపాటు కొంతసేపు వెదికినట్లు నటించాడు.

ఆ విధంగా తనపై బాలిక తల్లిదండ్రులకు అనుమానం కల్గకుండా జాగ్రత్తపడ్డాడు. ఆ తర్వాత ఆ బాలికను బెల్లంపల్లికి పడమర దిక్కున ఒకమైలు దూరంలో నున్న అడవికి తీసికెళ్ళి క్రూరంగా చెరిచి, [illegible] అమ్మాయి పైటతోనే ఆమె గొంతు బిగించి అతి దారుణంగా హత్యచేశాడు.

ఇంతటి రాక్షసకృత్యానికి ఒడిగట్టి ఏమీ ఎరగనట్లే మరునాడు ఉదయం హంతకుడు బాలిక యింటికి వెళ్ళాడు. బాలిక తల్లిదండ్రులతోపాటు వెదుకుటకు అన్ని వీధుల తిరిగాడు. బాలిక కనిపించడంలేదని పోలీసు స్టేషన్‌కు వెళ్ళి రిపోర్టు యిచ్చాడు.

హత్య చేయబడ్డ సాయంత్రం హంతకుని వెంబడి ఆ బాలిక బజారులో కనపడినట్లు చూచినవారు చెప్పగా అనుమానించి పోలీసులు ఓదెలును అరెస్టుచేశారు.

25న రాత్రి సుమారు 11 గంటలకు డి. ఓదెలు తానే హత్య చేసినట్లు అంగీకరించి శవాన్ని చూపించాడు. పోలీసువారితోపాటు ఇక్కడి ప్రజలు గూడా వెళ్ళి ఆ దృశ్యాన్ని చూచి నివ్వెరపోయారు. ఈ ఘోర సంఘటన బెల్లంపల్లిలోని ప్రజలందరిని దిగ్భ్రాంతి గొల్పింది. ఒక్కగానొక్క తన గారాబు బిడ్డచచ్చిపడ్డవార్త తెలియగానే తల్లికి మతి చెడింది.

కీ. శే. అన్నాదురై చిత్రపటం ఆవిష్కరణ

తెనాలి గ్రంథాలయంలో

తెనాలి, అక్టోబరు 28

గుంటూరుజిల్లా, తెనాలి శాఖ గ్రంథాలయ భవనంలో తమిల్నాడు మాజీ ముఖ్యమంత్రి కీ॥ శే॥ అన్నాదురై చిత్రపటాన్ని ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి శ్రీ టి. సంజీవరెడ్డి యిటీవల ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో కొందరు ప్రముఖులు ప్రసంగిస్తూ జాతీయ సమైక్యతకు ప్రత్యేక కృషి జరగవలసిన యీ రోజుల్లో అన్నాదురై మనమధ్య లేకపోవటం దురదృష్టకరం. నైతిక విలువలకు ప్రాధాన్యతిచ్చిన విశిష్టవ్యక్తి అన్నాదురై చిరస్మరణీయుడన్నారు. ఆయనకు జోహార్లర్పించారు.

యువకుల్లో [illegible] దేశ ఐక్యతకే ప్రమాదం

అసిఫాబాద్, లక్సెట్టిపేట తాలూకా సదస్సును ప్రారంభిస్తూ యువజన నా

అసిఫా

నిరుద్యోగం, దారిద్ర్యం, ఆర్థిక అసమ ప్రతి వ్యక్తికీ పని, పనికి తగ్గ ఫలిత ల సమాజ నిర్మాణం యువలోకం పూనుకొన్న వహిం తుందని, కుల, మత, ప్రాంతీయ తత్వాలతో చీలికలు ఏర్పడితే, పరిస్థితులు యింకా విష ఐక్యత, స్వాతంత్ర్యానికే ముప్పువాటిల్లగలదని. లక్సెట్టిపేట తాలూకాల యువజన సదస్సుకు ప్రారంభ చేస్తూ ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. ఉద్ఘాటించారు.

ఢిల్లీ ప్రదర్శనకు 25 వేల సంతకాలతో 10 మంది ప్రతినిధులను పంపాలని సదస్సు తీర్మానించింది. సంతకాల సేకరణకు ప్రాంతాలవారీగా కోటాలు తీసుకొన్నారు.

బెల్లంపల్లిలో ఈ నెల 23వ తేదీన జరిగిన ఈ సదస్సుకు రెండు తాలూకాల నుండి 220 మంది ప్రతినిధులు హాజరయ్యారు. బెల్లంపల్లి ప్రధాన వీధులు యువజన సమాఖ్య బ్యానర్లతో అలంకరించారు.

సదస్సుకు జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె. అచ్యుతన్ అధ్యక్షత వహించారు. అంతకుముందు యువజన సమాఖ్య పతాకాన్ని జిల్లా సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ కె. మన్‌మోహన్‌రెడ్డి ఎగురవేశారు.

జిల్లా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావు ప్రతినిధులకు స్వాగతం చెపుతూ సమాఖ్య అవసరాన్ని వివరించారు.

సదస్సు ప్రారంభంలో డా॥ సోవిమిన్, మఖ్దూం, సత్యనారాయణరెడ్డి స్మృతికి సంతాపం తెలియజేశారు.

ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ వి. గంగారెడ్డి తమ సందేశంలో దేశ భవిష్యత్తు యువకులపై ఆధారపడి వుందన్నారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కుమారస్వామి ప్రసంగిస్తూ విద్యార్థి, యువకులు వారి పోరాటాన్ని ప్రజాశ్రేయస్సు కోసం వినియోగించాలన్నారు.

బంజరుభూముల ఆక్రమణ, బెల్లంపల్లిలో జూనియర్ కాలేజీస్థాపన తదితర విషయాలపై తీర్మానాలు ఆమోదించారు.

రెండు తాలూకాలకు విడివిడిగా కమిటీలను ఎన్నుకొన్నారు.

అసిఫాబాదు తాలూకా సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ బి. సత్యనారాయణ, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కార్యదర్శిగా శ్రీ బి. నారాయణ, కా శ్రీ కె. అచ్చయ్య, మరో కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

లక్సెట్టిపేట తాలూకా సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ ఎన్. కిష్టయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఎర్రయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ బి. ఓదెలు మరి 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

నిరుద్యోగ వ్యతిరేక ప్రచారానికి నిర్ణయం

అచ్చంపేట యువజన సంఘం చే

అచ్చంపేట అక్టోబరు 30

ప్రదేశ్ యువజన సమాఖ్య పిలుపు ననుసరించి నిరుద్యోగ వ్యతిరేక సదస్సు జరపాలని, విస్తృత ప్రచారం చేయాలని గుంటూరుజిల్లా, సత్తెనపల్లి తాలూకా అచ్చంపేట గ్రామ యువజన సంఘం తీర్మానించింది.

ఈ సంఘ సర్వసభ్య సమావేశం ఈ నెల 25 వ తేదీన శ్రీ డి. రమణయ్య అధ్యక్షతన జరిగింది.

ప్రదేశ్ యువజన సమాఖ్య నిర్ణయాలను శాసన సభ ఎదుట జరిగిన నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శన ప్రాముఖ్యతను కార్యదర్శి శ్రీ పున్నా కోటేశ్వరరావు వివరించారు.

తర్వాత శ్రీయుతులు వి. వీరభద్రరావు, బి. భావనారాయణ మాట్లాడారు.

సంఘ అధ్యక్షుడుగా శ్రీ డి. రమణయ్య, కార్యదర్శిగా శ్రీ పి. కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు టి. రాములు, ఎం. రామారావు, వి. వీరభద్రరావు, కె. ఉసేన్, బి. భావనారాయణలతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

సత్తెనపల్లి - అచ్చంపేట రోడ్డును హైవేస్‌లో కలపాలని, ఈ రూట్‌లోని వాగులకు సరైన వంతెనలు సత్వరమే నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

బంజరు ఆక్రమణ పోరాటానికి పూర్తి అండదండలు ప్రకటించారు.

10 వ తరగతి విద్యార్థుల రెండవ జాబితా ప్రకటించాలి

హైకోర్టు తీర్పు దృష్ట్యా

శ్రీ పి. శ్రీరామమూర్తి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 29

ఇటీవల హైకోర్టుయిచ్చిన తీర్పును దృష్టియందుంచుకొని 69 ఏప్రిల్‌లో జరిగిన 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థుల మరొక జాబితాను రాష్ట్ర విద్యాశాఖ తక్షణమే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో కోరారు.

అన్ని సబ్జక్టులలో కలిసియేగాక, ఏ ఒక్క సబ్జక్టులోనైనా పది మార్కులు తక్కువగా వచ్చిన 10వ తరగతి పబ్లిక్‌పరీక్షకుకూర్చున్న విద్యార్థి ఉత్తీర్ణుడైనట్లుగా ప్రకటించాలని రాష్ట్ర హైకోర్టు యిటీవల తీర్పుయిచ్చింది.

ఈ తీర్పును అర్హులైన విద్యార్థులందరికీ వర్తింపజేసి ప్రభుత్వ పరీక్షల కమిషన్ ఉత్తీర్ణులైన విద్యార్థుల మరొక జాబితాను ప్రకటించేట్లు ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర విద్యామంత్రిని, ఇతర అధికార్లను శ్రీ రామమూర్తి కోరారు.

సభలు - సమావేశాలు

ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడ తాలూకా గ్రామోద్యోగుల సంఘ భవనంలో జరుగుతుంది.

• • •

విజయవాడ రిటైల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ రజతోత్సవాలు నవంబరు 1, 2 తేదీలలో లక్ష్మీనారాయణ [illegible] కళ్యాణ మండపంలో జరుగు[illegible]

సింగరే[illegible]ంలో
కార్మికులు తేల్చుకొనేందుకు
యూని[illegible] పక్షాల పోరాటం

అధి[illegible]

కలుసుకొనేదిలేదని నిజలింగప్ప వెల్లడి

సింగరేణి కాలరీస్
కృషి ఫలితంగా
సర్వీసు యంత్రి
లీఘ తదితర
అనుకూలంగా ఆ

న్యూఢిల్లీ, అక్టోబరు 29

[illegible] 1 న జరుగనున్న కాంగ్రెస్ కార్యవర్గ సమా[illegible]ని అనుయాయులు, సిండికేటు నాయకుల ఈ అంగీకా[illegible] అనివార్యంఅని బలాబలాలు తేలగలవని.

ప్రకారం సర్వీ[illegible] కట్టుటకు 1967 లెక్క కట్టబ[illegible]ంత్రం బెంగుళూరునుంచి గతంలోచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు సర్వీసు లె[illegible] పత్రికలవారితో మాట్లాడుతూ సర్వీసు [illegible]తి ఇందిరాగాంధీని కలుసుకోవా (15-8-6[illegible])వసరం లేదని అన్నారు. చెల్లించవ[illegible] "అవసరం ఏమిటని" అయనఅన్నారు.

మైనారిటీ సకలలోనైనా రాజీ పుంధదని విరుద్ధున్నారా అన్నప్రశ్నకు సమాధానం ఇంచు[illegible] ఏదైనా రాజీ కుదరడం వాంఛనీయం ఇప్పటికైనా అవకాశంవుంది [illegible]నిని. యితర నాయకులను కలుసు[illegible] మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్, రాజీకి అవకాశం వున్నదని స్మరని నిజలింగప్ప అన్నారు.

సన్నాహాలుమేవీ లేకుండా తమ ఉభయులమధ్య జరిగే సమావేశంలో ఏదైనా ఫలితాలు కలుగుతాయా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ అది తాము చర్చించే విషయాలమీద ఆధారపడి వుంటుందని అన్నారు.

అగస్టు 25 న ఆమోదింపబడిన ఐక్యతా తీర్మానం తరువాతగూడా మీ అనుయాయులు శ్రీమతి ఇందిరా గాంధీని దింపివేయాలని అనుకొంటున్నారా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ అలాంటిదేమీ లేదనీ, అలాంటి అభిప్రాయం తనకెన్నడూ కలుగలేదని అన్నారు.

మద్యపాన నిషేధం, తదితర సమస్యలపై చర్చించడానికి వీలుగా, నవంబర్ 1 న జరిగే కార్యవర్గ ఉదయం సమావేశానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులను ఆహ్వానించబోతున్నామని అన్నారు. రెండురోజులపాటు జరిగే యీ సమావేశానికి ప్రత్యేకంగా ఎవరిని ఆహ్వానించడం లేదని అన్నారు.

కార్యవర్గం రిక్విజిషన్ నోటీసులేకుండానే ఎ. ఐ. సి. సి. సమావేశం ఎక్కడ, ఎప్పుడు జరిగేది నిర్ణయిస్తుందని అన్నారు.

యు. యన్. ఐ. విలేకరి యింకా యిలా వ్రాస్తున్నారు:

కాంగ్రెస్‌పార్టీ విస్తృత సమావేశంలో నైనా నిజలింగప్పను దింపివేయాలని ప్రధాని అనుయాయులు చూస్తున్నారు.

బలాబలాలు తేల్చుకోవడానికి విస్తృత సమావేశం మంచిదని సిండికేట్ భావిస్తున్నది.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు తమ చెప్పుచేతుల్లో వున్నాయని. కాబట్టి ప్రధాని అనుయాయులపై దెబ్బతీయ వచ్చునన్నది వీరి ఎత్తుగడ.

సిండికేటు రిక్విజిషన్ ప్రయత్నాన్ని యెదుర్కోవడానికి రెండురోజుల్లో తమ ఎత్తుగడలు రూపొందిస్తారు.

మురార్జీదేశాయి, యస్. కె. పాటిల్, కామరాజ్ రేపు ఢిల్లీ వస్తున్నారు.

అతుల్యఘోష్ 31 న వస్తారు.

రిక్విజిషన్ ఆమోదింపబడితే డిసెంబరు మొదట్లో ఎ. ఐ. సి. సి. జరుగవలసి వుంటుంది.

హరిజనుని బలి వార్త అబద్ధం

శ్రీ వెంగళరావు ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 29

హైదరాబాద్ జిల్లా చంగోలు గ్రామంలో ఒక హిందూ మతస్తుడు హరిజన బాలుణ్ణి దేవతకు బలి యిచ్చాడని పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ శంకరదేవ్ వెల్లడించిన విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు నిరాకరించారు.

ఆయన చేసిన ఆరోపణపై విచారించగా అలాంటి బలి జరగలేదని తేలిందని చెప్పారు.

అది హత్య కేసు అని, ముద్దాయిలపై కేసు కోర్టులో ఉన్నదని అన్నారు.

హత్యకు కారణం

20 యేండ్ల వయస్సు గలిగిన హరిజన బాలుడు యెల్లప్ప గ్రామ భూస్వామియైన చాకలి నాగప్ప యింటిలో పనిచేస్తూండేవాడు. ఆ యజమాని కోడలు (18యేండ్ల వయస్సు)తో అక్రమ సంబంధ మున్నదనే ఆరోపణపై హత్య జరిగిందని హైదరాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు అధికార సమాచారాన్ని తెలిపారు.

నాగప్ప, అతని స్నేహితుడు కిషన్‌రావు (స్థానిక పట్వారీ)లు యెల్లప్పను చంపడానికి కుట్రపన్ని, గత 8వ తేదీ రాత్రి ఆ హరిజన బాలుణ్ణి భూస్వామి యింటిలో కుట్రవారులు. మరి నలుగురు పట్టుకొని పీక పిసికి హత్య చేశారని, అనంతరం సమీపాన వున్న చెరకుతోటలో మృతదేహాన్ని పడవేశారని పోలీసు రిపోర్టులో తెలిపారు.

మరుసటిరోజున మృతిచెందిన అతని సోదరుడు మృతదేహాన్ని కనుగొని పట్వారీకి తెలిపాడని, ప్రమాదవశాత్తు మరణించాడని పట్వారీ తప్పుడు రిపోర్టు పంపించాడని తెలిపారు.

హరిజన బాలుణ్ణి హత్యచేయడానికి కుట్ర చేశారని పోలీసు దర్యాప్తులో వెల్లడైంది. దర్యాప్తులో 6 గురు ముద్దాయిల పైన కేసు నడుస్తున్నదని పోలీసు సూపరింటెండెంటు [illegible]

కేరళ ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు

శ్రీ గోవిందన్ నాయర్ వెల్లడి

తిరువనంతపురం, అక్టోబరు 29

కేరళలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి నాలుగు పార్టీలు యింకా ప్రయత్నం చేస్తున్నాయని కమ్యూనిస్టు నాయకులు శ్రీ గోవిందన్ నాయర్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు. రాష్ట్ర కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం జరుగుతున్నదని విన్న చెప్పిన దానికంటే విశేషాలు అదనంగా ఏమిలేవనీ అన్నారు.

"ఆర్. యస్. పి. నాయకులు కలకత్తా నుండిరావాలి. నాలుగు పార్టీలు ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించ వలసివుంది" అని అన్నారు.

రేపటికి తుదిరూపం వస్తుందా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ "రేపు మేము కలుసుకొని, సర్దుబాటుచేతే తుదిరూపం రావచ్చు. మేము కలుసుకొని నిర్ణయం వాయిదా వేస్తే అప్పుడు చెప్పలేం" అన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చలు కోరణి ఎలా వుందన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ యిలా అన్నారు:

సమ్మిలిత మంత్రివర్గ పతనంపై ప్రజల అభిప్రాయాలు యేమిటో, గమనిస్తున్నారో తెలియ చేశారు. ప్రజలు విచారంతో గాని, కోపంతోగానీ లేరన్నది సాధారణమైన అభిప్రాయం.

బేబీజాన్ ప్రకటన

ఐక్య సంఘటన ప్రభుత్వంలోని ఏ భాగస్వామి పార్టీ అయినా ఏర్పాటుచేసే మంత్రివర్గానికి సహాయపడటం మినహా మంత్రివర్గంలోచేరే సమస్య లేదని ఆర్. ఎస్. పి. రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ బేబీజాన్ నేడిక్కడ తెలియజేశారు.

కేరళ రాజకీయ పరిస్థితులపై కలకత్తాలోని ఆర్. ఎస్. పి. జాతీయ నాయకులతో చర్చలు జరిపి మాజీ ఆర్. ఎస్. పి. మంత్రి శ్రీ టి. కె. దివాకరన్, శ్రీ జాన్ నేడు తిరువనంతపురం చేరుకున్నారు.

ముందుగా ఐక్యసంఘటన ప్రభుత్వం పునరుజ్జీవింప జేయాలని తమపార్టీ కోరుతున్నదని, ఒకవేళ యిది సాధ్యంకాకపోతే మెజారిటీ పార్టీ అయిన మార్క్సిస్టుపార్టీని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తాము కోరతామని శ్రీ జాన్ తెలియజేశారు.

ఒకవేళ ఈ రెండు ప్రత్యామ్నాయ మార్గాలు సాధ్యంకానిపక్షంలో ఐక్యసంఘటనలోని ఏ యితర భాగస్వామ్య పార్టీ అయినా మంత్రివర్గం ఏర్పాటుచేస్తే దానిని తాము బలపరుస్తామని, కాని దానిలో చేరమని అన్నారు.

ప్రాణత్యాగానికి సంత్ ఫతేసింగ్ నిర్ణయం

అమృతసర్, అక్టోబర్ 29

ఆదివారం నాటికి చండీఘర్‌ను, భాక్రా-నంగల్ ప్రాజెక్టు పంజాబ్‌కు కేంద్రం యివ్వకపోతే ప్రాణత్యాగం చేయగలనని అకాలీదళ్ అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ నేడిక్కడ ఒక ప్రకటన యిస్తూ తెలియచేశారు.

కేంద్ర వైఖరి పంజాబ్‌కు వ్యతిరేకంగా వుందని ఆయన అన్నారు.

ఈ సమస్య మూడు సంవత్సరాలుగా నడుగుతున్నదనీ, ప్రధాని సకాలంలో వివేకంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

అయితే ఏరూపంలో ఆత్మత్యాగం చేస్తారో వెల్లడించలేదు.

ఫెరుమన్ గ్రామంలో జరిగిన దర్శన్‌సింగ్ అంత్యక్రియలకు హాజరైన సీనియర్ నాయకులతో చర్చలు జరిపిన అనంతరం సంత్ ఫతేసింగ్ యీ నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది.

ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 29

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పంజాబ్ పరిణామాలపై సీనియర్ మంత్రులతో చర్చలు జరిపారు. చర్చలకు హాజరైన వారిలో హోంమంత్రి చావన్, ఆహారమంత్రి జగ్జీవన్ రామ్, పారిశ్రామికాభివృద్ధి మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ వున్నారు.

కొంతమంది సీనియర్ అధికారులు గూడా వున్నారు.

105 మంది రాయబారం

చండీఘర్ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నదని కేంద్ర పాలిత ప్రాంతం అయిన చండీఘర్ పట్టణానికి చెందిన 105 మంది ప్రతినిధివర్గానికి కేంద్ర హోం మంత్రి శ్రీ వై.బి. చావన్ హామీ యిచ్చారు.

ప్రధానికి శ్రీమతి తారకేశ్వరిసిన్హా సలహా

న్యూఢిల్లీ, అక్టోబరు 29

ప్రస్తుతం కాంగ్రెస్ సంక్షోభంలో తన వైఖరిని మార్చుకొని పార్టీ ఎదుర్కొంటున్న వినాశనాన్ని నివారించవలసిందిగా ప్రధానికి శ్రీమతి తారకేశ్వరిసిన్హా ఒకలేఖ వ్రాస్తూ విజ్ఞప్తి చేశారు.

అనేక తప్పులు జరిగాయనీ, వాటిని సరిదిద్దుకోవాలని అన్నారు.

రిక్విజిషన్ ప్రయత్నం, సోషలిస్టు నినాదాల పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఆత్మహత్యకు, అంతర్యుద్ధానికి దోవతీస్తుందని అన్నారు.

వాణిజ్య విషయాలపై భారత-నేపాల్‌ల మధ్య చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 29

భారత నేపాల్ దేశాల మధ్య వాణిజ్య విషయాలకు సంబంధించి చర్చలు ప్రారంభమయ్యాయి.

ఉభయ దేశాల ప్రభుత్వ సంయుక్త కమిటీలు ఈ చర్చల్లో పాల్గొంటున్నాయి.

నేపాల్‌కు చెందిన తొమ్మిదిమంది సభ్యుల ప్రతినిధిబృందానికి డాక్టర్ పుష్కరనాథపంత్ నాయకత్వం వహిస్తున్నారు.

భారతదేశ ప్రతినిధి బృందానికి శ్రీ కె. ఎస్. రఘుపతి నాయకత్వం వహిస్తున్నారు. ఈయన విదేశాంగ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి.

గుజరాత్ కల్లోలాల్లో పాక్ ప్రమేయంలేదని శ్రీ చవన్

ఇండోర్, అక్టోబరు 29

గుజరాత్‌లో ఇటీవల జరిగిన మత కల్లోలాల వెనుక పాకిస్తాన్ హస్తమున్నదనడానికి ఎలాంటి ఆధారాలు లేవని హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నిన్నయిక్కడ తెలియజేశారు.

మధ్యాహ్నం ఢిల్లీ వెళ్ళబోయే ముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హిందూ, ముస్లింలలోని మతపరమైన రాజకీయాలు, మతశక్తులు మతకల్లోలాలకు కారణాలని ఆయన తెలియజేశారు. ఈ శక్తుల కార్యకలాపాలను అణచివేయటానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం హెచ్చరించినప్పటికి సకాలంలో తగినచర్యలు తీసుకోవటంలో గుజరాత్ ప్రభుత్వం విఫలమైందా? అని ప్రశ్నించగా సమాధానం చెప్పటానికి ఆయన నిరాకరించారు.

మతరహిత లౌకిక వ్యవస్థను కాపాడటానికి తోడ్పడవలసిందిగా అధికారులను, సైనికులను, సరిహద్దు దళాలను ఆయన కోరారు.

కల్లోలాలకు విదేశశక్తుల ప్రోత్సాహం

ఐ. యన్. టి. యు. సి. కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబరు 29

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న కల్లోలాల్లో విదేశీ శక్తుల ప్రోత్సాహం, నిధుల వినియోగం ఉన్నట్లు కనిపిస్తున్నదని ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గం నేడు ఆమోదించిన ఒక తీర్మానంలో తెలిపింది.

దేశంలో శాంతిని భగ్నంచేస్తూ సమగ్రతను, భద్రతను ఇబ్బందులు సృష్టిస్తున్న ధోరణులు, శక్తుల పెరుగుదలపట్ల ఆందోళనను వ్యక్తం చేసింది.

రెండు రోజులుగా యిక్కడ జరిగిన కార్యవర్గ సమావేశం నేడు ముగిసింది.

ప్రాంతీయ, కుల, మత, భాషా ప్రాతిపదికపై ప్రజల మనోభావాలను వినియోగించుకొని జాతీయ సమైక్యతా భావానికి కొందరు తీరని హానికలిగిస్తున్నారని సమావేశం భావించింది.

సామాజిక విధానానికి నిరుద్యోగ సమస్య ఒక సవాలుగా ఉన్నదని మరొక తీర్మానంలో కార్యవర్గం తెలిపింది.

ఇటీవల దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రత్యేకించి అహ్మదాబాదులో జరిగిన మత కలహాలను పరిశీలించి, మత, ప్రాంతీయ శక్తులను, సంకుచిత ధోరణుల జాడ్యాలను పారద్రోలడంలో కార్మికవర్గం వహించవలసిన బాధ్యత ప్రత్యేక స్థానాన్ని ఆక్రమిస్తున్నదని భావించింది.

కార్మికవర్గ సంక్షేమాన్ని చూడడానికి నూతన రాజకీయ పార్టీని రూపొందించాలని, ఐ. యన్. టి. యు. సి. రాజకీయంగా వ్యవహరించాలనే విషయాన్ని కార్యవర్గం పరిశీలించింది.

ప్రత్యామ్నాయ ప్రభుత్వం పట్ల కాంగ్రెసు వైఖరి

ప్రధాన కార్యదర్శి వివరణ

కోజికోడ్, అక్టోబరు 30

కేరళలో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పరచటానికి నాలుగు పార్టీలకు తాము పూర్తి సహకారం యివ్వగలమని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. విశ్వనాథన్ తిరిగి ప్రకటించారు.

నాలుగు పార్టీలకు తాము ఇచ్చే సహకారాన్ని 'బాధ్యతాయుతమైన సహకారం'గా ఆయన వర్ణించారు. అయితే ప్రభుత్వం ఏర్పాటయితే తామిచ్చే సహకారం సమస్యా యోగ్యతా యోగ్యతలనుబట్టి వుంటుందని ఆయన తెలియచేశారు. కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. ఓ. బావా, శాసనసభ కాంగ్రెసు నాయకులు శ్రీ కరుణాకరన్ కలిసిచేసిన నిర్ణయం ఇదేనని శ్రీ విశ్వనాథన్ తెలియచేశారు.

ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని తాము బలపరుస్తామని కాంగ్రెసుచేసిన ప్రకటనను కమ్యూనిస్టుపార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీలు బహిరంగంగా త్రోసిపుచ్చగా మళ్ళీ మీ రెందుకు సహకార మిస్తున్నారని శ్రీ విశ్వనాథన్‌ను ఒక విలేకరి ప్రశ్నించగా కేరళలో రాష్ట్రపతి పరిపాలనను నివారించటమే తమ ముఖ్యోద్దేశమని శ్రీ విశ్వనాథన్ జవాబిచ్చారు.

యస్. యస్. పి. వైఖరి

కేరళలో ఏర్పడిన రాజకీయ గందరగోళ పరిస్థితి నివారించబడాలంటే మధ్యంతర ఎన్నికలే శరణ్యమని కేరళ సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కె. ఎ. శివరామ భారతి ఈ రోజు కొచ్చిన్‌లో ప్రకటించారు.

కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగ్, ఐ యస్ పి, ఆర్.యస్.పి. లు గనుక ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే 1967 సాధారణ ఎన్నికల్లో ప్రజ లిచ్చిన తీర్పును ఉల్లంఘించటమేనని ఆయన అన్నారు.

ఈనాలుగుపార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి చేస్తున్న ప్రయత్నాలు 'రాజకీయ వంచన' అని ఆయన ఆరోపించారు.

లెబనాన్ సంక్షోభం: మధ్యవర్తిత్వానికి ఈజిప్టు అంగీకారం

కైరో, అక్టోబరు 30

లెబనాన్‌లో అరబ్ గెరిల్లాలు, ప్రభుత్వం మధ్య ప్రజ్వరిల్లిన ఘర్షణలవల్ల ఏర్పడ్డ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు నేడు ఈజిప్టు అంగీకరించింది.

అరబ్ గెరిల్లాలతో సంపూర్ణంగా సహకరిస్తానని నిన్న రెండవసారి ఈజిప్టుతో చర్చలు జరిపినపుడు లెబనాన్ అంగీకరించిన దృష్ట్యా మధ్యవర్తిత్వానికి ఈజిప్టు తన సుముఖతను తెలిపింది.

లెబనాన్‌తో సహా అన్ని అరబ్ రాజ్యాలలో అరబ్ గెరిల్లాలకు సంపూర్ణ స్వేచ్ఛ వుండాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ అభిప్రాయ పడుతున్నారు.

అరబ్ గెరిల్లాలతో ఘర్షణలను నివారించుకునేందుకు లెబనాన్ నాయకులు కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేశారని ఈజిప్టు అధికారులు పేర్కొన్నారు. వాటి వివరాలు ప్రకటింపబడలేదు.

24 గంటల కాల్పుల విరమణ

లెబనాన్ ప్రకటించిన 24 గంటల కాల్పుల విరమణను అంగీకరిస్తున్నామని అరబ్ గెరిల్లాలు నిర్వహిస్తున్న పాలస్తీనా విముక్తి సంఘటన రేడియో గతరాత్రి ప్రకటించింది.

లెబనాన్ నాయకులు చేసిన ఈ ప్రతిపాదనలు వెలువడిన నాలుగు గంటల తరువాత అవి ఉల్లంఘించబడ్డాయని అరబ్ గెరిల్లాలు విమర్శించారు.

విద్యార్థులలో ఘర్షణ

బీరుటలోని అమెరికా విశ్వవిద్యాలయంలో గెరిల్లా అనుకూల విద్యార్థులు, యితర విద్యార్థుల మధ్య నిన్న ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా అయిదుగురు విద్యార్థులు గాయపడ్డారు.

స్పెయిన్ మంత్రివర్గంలో పెద్ద మార్పులు

మాడ్రిడ్, అక్టోబరు 29

స్పెయిన్‌లో గతరాత్రి జనరల్ ఫ్రాన్సిస్కో ఫ్రాంకో తన మంత్రివర్గంలోని 12 గురు మంత్రులను తొలగించారు.

మంత్రివర్గంలోని ఉపప్రధాని మరో ఐదుగురు మంత్రులు మాత్రమే తమ పాత పదవులను కోల్పోలేదు.

లేబర్ కమిషన్ సిఫార్సులపై త్రైపాక్షిక మహాసభ

న్యూఢిల్లీ, అక్టోబరు 30

జాతీయ లేబర్ కమిషన్ నివేదికపై చర్చ జరిపేందుకు ఉన్నతాధికార త్రైపాక్షిక యంత్రాంగం నవంబరు 8 వ తేదీన యిక్కడ సమావేశం కానున్నది.

ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల కార్మిక శాఖా మంత్రులు, ప్రధాన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు, యజమానుల సంఘాలు పాల్గొంటాయి.

మహాసభకు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ అధ్యక్షత వహిస్తారు.

లేబర్ కమిషన్ చేసిన సిఫారసులలో ప్రధానమైన తొమ్మిదింటిని ఎజెండాలో చేర్చారు.

అందులో (1) వేతన విధానం, కనీస వేతనాలు, ప్రోత్సాహకాలు (2) వేతన నిర్ణాయక యంత్రాంగం (3) ప్రతిపాదనలో వున్న కేంద్ర, రాష్ట్ర పారిశ్రామిక సంబంధాల కమిషన్ ఉద్దేశం, విధులు (4) ట్రేడ్ యూనియన్లు, (5) యూనిట్ స్థాయిలో సంయుక్త సంప్రదింపులు, (6) వ్యవసాయ కార్మికులు, సంఘటిత కార్మికులు (7) కార్మిక సంక్షేమం (8) సాంఘిక భద్రత (9) జాతీయ ఎంప్లాయిమెంటు సర్వీసు, శిక్షణ.

మార్క్సిస్టు పార్టీ ఐ.యన్.టి.యు.సి సంయుక్త ప్రదర్శన

పుదుచ్చేరిలో మిశ్రమ మంత్రివర్గాన్ని నిందిస్తూ నినాదాలు

పుదుచ్చేరి, అక్టోబరు 29

మార్క్సిస్టుపార్టీ కాంగ్రెసు పక్షపు ఐ. యన్. టి. యు. సి అధ్వర్యాన ఇక్కడ జరిగిన కార్మికుల ఊరేగింపులో పుదుచ్చేరిలో డి. యం. కె కమ్యూనిస్టు మిశ్రమమంత్రివర్గానికి వ్యతిరేకంగా నినాదాలు యిచ్చారు.

బోనసును పెంచాలని ఒక మిల్లు కార్మికుల సమ్మె సందర్భంగా ఈ ఊరేగింపు జరిగింది.

బోనసు సమస్యను పునఃపరిశీలించవలసిందిగా మిల్లు మేనేజిమెంటును ప్రభుత్వం తెలిపిందని, సంప్రదింపులు జరుగుతున్నాయని కమ్యూనిస్టు మంత్రి శ్రీ సుబ్బయ్య ప్రదర్శకులకు తెలిపారు.

ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళు రువ్వగా నలుగురు పోలీసులు గాయపడ్డారు.

లోయలో బస్సుపడి ఆరుగురి మృతి

సిమ్లా అక్టోబరు 21

ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరంలోగల ఉద్ది వద్ద 120 మీటర్ల లోతుగల లోయలో నేడు ఒక బస్సు పడిపోయినందువల్ల ఆరుగురు చనిపోయారు.

పార్లమెంటరీ యూనియన్ మహాసభ

1 వ పేజీ తరువాయి

అది సమర్థవంతమైన సాధనం అని ఆయన అన్నారు.

అలాంటి పార్లమెంటు ఈ భవనంలో ఇమ్మింది పురోగమించిందన్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానం, ప్రపంచ దేశాల సంస్థలానికి నిర్మాణకర్త అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్ అని తెలుపుతూ ఐరాసలో కన్నా ఈ మహాసభలో చాల స్వతంత్రంగానూ, అరమరికలు లేకుండానూ అభిప్రాయాలను వ్యక్తీకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఏ రూపంలోనైనా వున్న వెనుకబాటుతనాన్ని నిర్మూలించడంలో పార్లమెంటేరియన్ల పాత్రపై శ్రీ పథక్ నొక్కి చెప్పారు.

సామాజిక-ఆర్థిక పురోగతి సాధనకు, అంతర్జాతీయ శాంతి సాధనకు పార్లమెంటేరియన్ల పాత్ర ప్రధానమైనదని అంతర్జాతీయ పార్లమెంటరీ యూనియన్ అధ్యక్షుడు ఆంద్రీ చాందేర్నగోర్ అన్నారు. ఆయన ఫ్రెంచి భాషలో ప్రసంగించారు.

ప్రధాని ప్రభృతుల హాజరు

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, కొందరు మంత్రివర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు హాజరైనారు.

800 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు.

బొకారో కార్మికులపై పోలీసుల కాల్పులు

ఒకని మృతి

పాట్నా, అక్టోబరు 29

బిల్డింగ్ నిర్మాణసంస్థ ఒకటి కార్మికులను రిట్రెంచ్ చేయడాన్ని నిరసిస్తూ బొకారోలో ప్రదర్శనజరుపుతున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరిపిన కారణంగా ఒకవ్యక్తి మరణించాడు. పోలీసులు 14 రౌండ్లు కాల్చినందువల్ల కొందరు గాయపడ్డారు. ప్రదర్శకులు వారిని తమతో తీసుకొనిపోయారు.

ఘర్షణలో అక్కడవున్న రెండు స్కూటర్లు, ఒక కారు, షెడ్డుతోపాటు తగులబెట్టబడ్డాయి.

నిషేధాజ్ఞలు

కాల్పులు జరిపిన తర్వాత పోలీసులు నిషేధాజ్ఞలను విధించారు. ఇప్పటికి 35 మందిని అరెస్టు చేశారు.

అరెస్టు అయిన వారిలో కమ్యూనిస్టుపార్టీ వారు కూడా వున్నారు. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

అమానుషమైన హత్యలకు గురౌతున్న హరిజనులు

శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 30

హరిజనులు పక్షులవలె చంపబడుతున్నారని, వారికి రక్షణ ఇవ్వాలని ఎవరూ బాధపడటం లేదని శ్రీ సంజీవయ్య నేడు పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

దేశంలో అను నిత్యం ఈ దుస్సంఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుస్సంఘటనలు జరిగినపుడు ఎవ్వరినీ అరెస్టు చేయనందుకు తన నిరసనను వ్యక్తంచేశారు.

హరిజనులు తమ స్వశక్తిమీద తాము నిలబడి రాజ్యాంగ రక్షణలను తమ హక్కులను రక్షించుకోవాలని ఆయన ఉద్బోధించారు.

ఇలాంటి దుస్సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయో, వీటిని ఏ విధంగా నివారించాలో అన్న విషయాన్ని పరిశీలించటానికి అధికారయుతమైన సంఘాన్ని నియమించాలని తాను పదేపదే విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన చెప్పారు.

రాష్ట్రాల్లో సంక్షేమశాఖను ముఖ్యమంత్రులు స్వీకరించాలని, కేంద్రంలో హోంమంత్రి స్వీకరించాలని, వారు అప్పుడప్పుడు సమావేశ మవ్వాలని ఆయన కోరారు.

పౌరుల ప్రాణాలను, ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుందని, అదేవిధంగా అధిక కులాలవారు, వర్గాలవారికి కూడా ఇదే బాధ్యత వుందని శ్రీ సంజీవయ్య చెప్పారు.

బలహీనమైన వర్గాలమీద, వెనుకబడిన కులాలమీద సానుభూతి చూపి, రక్షణ కల్పించవలసిన బాధ్యతవుంది అని శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

కొట్టాయం జిల్లాలో లూటీలకు నక్సలైట్ల సన్నద్ధం?

కొట్టాయం, అక్టోబరు 21

కొట్టాయం జిల్లా కొంత ప్రాంతాలలో సాయుధ దళాలను నిర్మించడానికి ప్రథమ దశగా ఇండ్లను లూటీచేసే కార్యక్రమానికి పూనుకోవాలని నక్సలైట్ల గ్రూపు నిర్ణయించి నట్లు పోలీసులు ఒక అభిప్రాయానికి వచ్చారు.

శ్రీయుతులు థామస్, దామోదరన్‌లను పోలీసులు నిర్బంధంలోకి తీసుకొని దర్యాప్తు జరిపారు.

అక్టోబరు 20 వ తేదీన 15 మంది యువకుల బృందం ఒక గ్రామంలో యింటిపై దాడిచేసి రెండు బంగారపు గొలుసులను తీసుకవెళ్లారు. ఈ బృందం శ్రీ కున్నిక్కల్ నారాయణతో సంబంధమున్న గ్రూపుగా కనిపిస్తోంది.

ఆ గ్రూపు రహస్య కేంద్రంపై పోలీసులు దాడిజరిపి పెద్దయెత్తున మావో సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇంతవరకు ఆ గ్రూపులోని 9 మందిని పోలీసులు గుర్తించారు.

మహిళలకు శ్రీమతి గిరి సలహా

న్యూఢిల్లీ, అక్టోబరు 29

దేశం గడ్డురోజుల్ని యెదుర్కొంటున్న ఈ సమయంలో శాంతి సహనాలు ఆవశ్యకమని చెప్పి, ఆ పని సాధించడానికి మహిళలు అంకితం కావాలని శ్రీమతి సరస్వతీ గిరి నిన్న ఢిల్లీ మహిళాసమాజం వార్షికోత్సవంలో ఉద్బోధించారు.

స్త్రీలు ప్రకృతిసిద్ధంగా ఓపికగలవారు. కాబట్టి సామరస్యాన్ని, సౌహార్ద్రాన్ని పెంచటానికి కృషిచేయాలని అన్నారు.

ఆమె తన ఉపన్యాసంలో సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి మహిళలు ప్రముఖపాత్ర వహించాలని కోరారు.

విదేశాలకు అమెరికన్ సాయంలో పెద్ద కోత

వాషింగ్టన్, అక్టోబరు 29

విదేశాలకు యిచ్చే సహాయాన్ని అమెరికన్ పార్లమెంటు విదేశ వ్యవహారాలకమిటీ నేడు 219 కోట్ల డాలర్లకు కుదించింది. ఇందులో 40 కోట్ల డాలర్ల సైనిక సాయంక్రింద కేటాయించింది.

నిక్సన్ పరిపాలనా వ్యవస్థ కోరిన మొత్తంలో దాదాపు 50 కోట్ల డాలర్లు కోత పెట్టబడింది.

పార్లమెంటులో ఈ 219 కోట్ల డాలర్ల సహాయంలో యింకా పెద్దమొత్తంకోత పెట్టబడగలదని భావిస్తున్నారు.

కడప సమీపాన రెండుగ్రూపుల ఘర్షణ ఒక వ్యక్తి మృతి

కడప, అక్టోబరు 29

ఇక్కడికి 15 మైళ్ళ దూరంలో వున్న కమలాపురం రైల్వేస్టేషన్ వద్ద రెండుముఠాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మరణించాడు. యిద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

కొప్పోలు గ్రామంలో యింతకుపూర్వం జరిగిన దాడి ఫలితంగా రెండు గ్రూపుల వారు కమలాపురం సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు కోర్టుకు హాజరవ్వడానికి వెళుతుండగా ఘర్షణపడ్డట్లు యిక్కడికి అందినవార్తల ప్రకారం తెలుస్తోంది.

నవంబరు 7 న అనంతపూర్‌కు ఉపరాష్ట్రపతి రాక

హైదరాబాద్, అక్టోబరు 2[illegible]

ఉప రాష్ట్రపతి శ్రీ జి. యస్. పథక్ అనంతపూర్‌లో నవంబరు 7 వ తేదీన శ్రీ సత్యసాయి సైన్స్ అండ్ ఆర్ట్సు కళాశాలకు ~~శంకుస్థాపన చేస్తారని నేడిక్కడ అధికార~~ పూర్వకంగా ప్రకటించారు. వారు మరుసటి రోజు యిక్కడనుండి బెంగుళూరుకు వెళతారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ

చిట్ టెండరు నోటీసు

1632/ D. B/ K. M R/ 69 - 1   Dated [illegible]3-10-1969

పేరుపొందిన సంస్థలనుండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్) వెస్టు సర్కిల్ 1-2-20 గగన్‌మహల్‌రోడ్ హైదరాబాద్ - 29 ఆంధ్రప్రదేశ్ వారిక్రింద తెలియపరచిన పనికి ఎదురుగా చూపిన తేదీన సాయంత్రం 3.00 గంటలవరకు (ఇండియన్ స్టాండర్డ్ టైము) తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సాయంత్రము 4.00 గంటలకు (ఇండియన్ స్టాండర్డ్ టైము) తెరువబడును. అధికారముపొందిన టెండర్ల రిప్రజంటేటివ్‌లు పాల్గొనుటకు అంగీకరింతురు.

వరుస నెంబరు	పని పేరు	కాంట్రాక్టు పద్ధతి	ఎస్టిమేటు మొత్తం రూ.	పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు సెట్టు ఒకటికి (సేల్సు టాక్సుతో) రూ.	టెండరు డాక్యుమెంట్లు అమ్మకమునకు నిలిపించుటకు మొదలవు తేదీ	టెండరు డాక్యుమెంట్ల సప్లయి కొరకు వాటి ఖరీదుతో దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ	టెండరు తీసుకొనుటకు ఆఖరు తేదీ
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
1.	కరీంనగర్ వాటర్‌సప్లై ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కొరకు సి. ఐ. డిటాచబుల్ జాయింట్స్‌తో ఎ.సి. ప్రెషర్ పైపులు తయారుచేసి సప్లయి చేయుటం - డెలివరీ ఇవ్వటం. ఎ. సి. ప్రెషర్ పైపులకు అనుగుణ్యమైన సి.ఐ. ఫిట్టింగులతో వీటిని పంపటం	కె-2	రూ. 1,174-00	6 నెలలు	రూ. 12-40	5-11-69	12-11-69	28-11-69

1. టెండరు డాక్యుమెంట్లు, ప్లానులు, స్పెసిఫికేషన్ కాపీలతో పైన తెలియపరచిన తేదీవరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, (పబ్లిక్ హెల్త్), వెస్టు సర్కిల్, 1-2-20 గగన్ మహల్‌రోడ్, హైదరాబాద్-29 (ఆం. ప్ర.) వారి ఆఫీసునుండి ఆఫీసు పనిచేసే ఏ రోజునైనా తీసుకొనవచ్చును.
2. కాంట్రాక్టరు టెండరు పెట్టుకొనలేకపోయిన, డిపార్టుమెంటుచే వాయిదా వేయబడిన టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరిగి ఇవ్వబడదు.
3. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఈ క్రింది హెడ్‌కు ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైనా లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు మరియు దాని బ్రాంచీలలో డిపాజిట్ చేయాలి.
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు "యు రెమిటెన్సెస్ - బి రెమిటెన్సెస్" ఖాతాకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్: పబ్లిక్ హెల్త్ డివిజన్, వరంగల్ వారిపేర జమకట్టి ఆ చలాను దరఖాస్తుకు జతపరచి పంపాలి.
4. ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్ ఈ క్రింది హెడ్‌కు జమకట్టాలి.
"టి డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ పార్ట్ II - డిపాజిట్ - నాట్ బేరింగ్ ఇంటరెస్ట్, రెవిన్యూ డిపాజిట్స్ - ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్" ఖాతాకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, వరంగల్ వారిపేర కట్టాలి.
5. టెండరు డాక్యుమెంట్లు స్వయంగా వచ్చి తీసుకోవాలి పోస్టులో పంపమని అడిగిన అదనంగా రు 3/- (మూడు రూపాయలు మాత్రం) ప్రభుత్వ ట్రెజరీలోగాని లేక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, వరంగల్ వారిపేర పైన నెం 3 లో తెలియపరచిన హెడ్‌కు జమకట్టి చలాను దరఖాస్తుకు జతపరచి పంపాలి.

(సం.) పి. రామయ్యనాయుడు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
(పబ్లిక్ హెల్త్) వెస్టు సర్కిల్,
హైదరాబాద్.

భారత క్రికెట్ స్థాయి పూర్తిగా పడిపోలేదు

మద్రాసు, అక్టోబరు 30

ఇటీవల సంభవించిన పరాజయాల దృష్ట్యా భారత క్రికెట్ స్థాయి పూర్తిగా దిగజారిపోయిందన్న అభిప్రాయానికి ఒక్కసారిగా రాగూడదని ఇటీవల ఎన్నికైన భారత క్రికెట్ కంట్రోలు బోర్డు అధ్యక్షులు శ్రీ ఎ. యన్. ఘోష్ హెచ్చరించారు.

ఇంతవరకు ఎన్నికైన క్రికెట్ బోర్డు అధ్యక్షులలో కెల్లా ఘోష్ పెద్ద వయస్కులు. ఆయన వయస్సు 70.

మన జట్టుకు తగిన ప్రాక్టీసు లేదని, ఇదియే మన వైఫల్యానికి కారణమన్నారు. అధిక వర్షాలవల్ల చెడిపోయిన పిచ్‌ల పరిస్థితి గూడ కొంత కారణమన్నారు. అయితే న్యూజిలాండు జట్టు బాగా మెరుగైందని ఆయన అంగీకరించారు.

కొలది సంవత్సరాలుగా మన క్రికెట్ స్థాయి దిగజారిపోతున్నదన్న విమర్శను ఆయన ఖండించారు. 'గొప్ప ఆటగాళ్ళ' వున్నప్పటికన్నా, కొలది సంవత్సరాలుగా ఎక్కువ విజయాలను సాధించామన్నారు. ఆస్ట్రేలియాతో మన జట్టు బాగా ఆడగలదన్న ఆశాభావాన్ని శ్రీ ఘోష్ వ్యక్తపరిచారు.

ఇటీవల యువక ఆటగాళ్ళను బొంబాయిలో శిక్షణకు పిలచినదృష్ట్యా వాళ్ళనుఅందరినీ ఎన్నిక చేయటం జరుగుతుందని భావించవద్దని, జట్టును ప్రకటించేముందు అన్ని విషయాలూ జాగ్రత్తగా పరిశీలించబడుతాయని శ్రీ ఘోష్ చెప్పారు.

మనదేశంలో స్కూలు విద్యార్థుల ఆట స్థాయిపట్ల శ్రీ ఘోష్ సంతృప్తి ప్రకటించారు.

ఆస్ట్రేలియాలో ఆడే భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌ను రెండు, మూడు రోజులలో ఎన్నిక చేస్తారు. క్రికెట్ బోర్డు పదవులకు ఇటీవల ఎన్నిక జరిగిన దృష్ట్యా అక్టోబరు 30 న జరగవలసిన కెప్టెన్ ఎన్నిక వాయిదా పడింది.

1971 లో మన జట్టు వెస్టిండీస్ ఇంగ్లాండులలో పర్యటించగలదని, 1971 నవంబరులో యం. సి. సి జట్టు మన దేశంలో పర్యటించగలదని బోర్డ్ కార్యదర్శి శ్రీ శ్రీరామన్ తెలియజేశారు.

పిల్లల చదువులు
శ్రీగౌరీ గైడ్స్
3, 4, 5 తరగతులకు

శ్రీ డాంగే ఫొటోలు

70 వ జన్మదినోత్సవ సందర్భంగా అచ్చు వేయించిన శ్రీ డాంగే ఫొటోలు (ఫ్రేమ్ కట్టుకోవటానికి వీలైనవి) యింకా కొద్దిగా మిగిలి వున్నాయి. కావలసినవారు

వానపల్లి ఆదినారాయణ, ఏలూరు
కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు
అడ్రసుకు వ్రాయ గోరుతున్నాను.

కావలయును

ఒక ఎక్కౌంటెంటు, మరియు ప్రఖ్యాతి గాంచిన మా హెర్క్యులస్ టీని అమ్ముటకు ఇన్‌స్పెక్టర్లు, డిపో సేల్సు మేనేజర్లు, స్టాకిస్టులు, సేల్సు [illegible] గలవారు కూడా దరఖాస్తు పెట్టుకోవచ్చును.

వివరములకు :
రామ్‌సీన్ టీస్ ఇండియా లిమిటెడ్.,
డి టి. రావు సందు, ప్రకాశం రోడ్,
సిండికేట్ బ్యాంక్ ప్రక్కన,
గవర్నరుపేట — విజయవాడ-2.

ఆంధ్రా స్కూల్స్ క్రికెట్ జట్టు

గుంటూరు, అక్టోబరు 29

అంతర్ రాష్ట్ర దక్షిణమండలం స్కూల్స్ క్రికెట్ పోటీలో పాల్గొనే ఆంధ్రజట్టుకు శ్రీ యన్. దామోదరరావు నాయకత్వం వహిస్తారు.

జట్టులోని పూర్తిసభ్యులు. యన్. దామోదరరావు (కెప్టెన్ : కె. రమేష్‌చంద్ర. బి. యస్. రాజు; మహమ్మద్ యం, శ్రీకాంత్; బి. వి. రమణారావు: కె యస్. బి. రామమూర్తి; సి. హెచ్. బోస్‌కుమార్; వి రామకృష్ణ; వి. వి. రామారావు; కె. రమేష్; సి. యస్. దేవ్‌కుమార్; మహమ్మద్ రిజవాన్; పి. ఆర్. విజయ కుమార్. జయంతభోటే.

ఆస్ట్రేలియా టెస్ట్ పోటీల వివరాలు

బొంబాయి, అక్టోబరు 29

లాలరీ నాయకత్వాన ఆస్ట్రేలియా జట్టు నిన్న ఇక్కడకు వచ్చింది. బ్రెబోర్న్ స్టేడియంలో ప్రాక్టీసు చేస్తుంది.

1876 లో టెస్టురంగంలో ప్రవేశించిన ఆస్ట్రేలియా ఇంతవరకు 304 టెస్ట్ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఇంగ్లండ్‌తో 203 టెస్టులలో పాల్గొన్నది. 80 టెస్టులు గెల్చింది. 66 టెస్టులలో ఇంగ్లండు గెల్చింది. 57 టెస్టులు డ్రా అయ్యాయి.

దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా 41 టెస్ట్‌లలో పోటీ చేసింది. వీటిలో ఆస్ట్రేలియా 21 టెస్టులు గెల్చి, 7 ఓడిపోయింది. 13 డ్రా అయ్యాయి.

పాకిస్తాన్‌తో ఆరు టెస్టులు ఆడగా రెండు టెస్టులలో గెల్చింది. పాకిస్తాన్ ఒకటి గెల్చింది. మూడు డ్రా అయ్యాయి.

ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో 25 టెస్టులలో పాల్గొంది. వీటిలో 15 గెల్చింది. వెస్టిండీస్ టెస్టులు గెల్చింది. ఐదు టెస్టులు డ్రా అయ్యాయి, ఒకటి 'టై' అయ్యింది. ఈ టెస్టు క్రికెట్ చరిత్రలో నూతనాధ్యాయం సృష్టించింది. ఆస్ట్రేలియా 505, 232 చేయగా, వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 453 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్స్‌లో 284 చేసి ఆగియింది. రెండు సరిగ్గా దేశాలు 737 పరుగులు చేశాయి.

భారతదేశం 1947 లో ఆస్ట్రేలియాతో టెస్టు సంబంధాలు ప్రారంభమయ్యాయి. ఇంతవరకు జరిగిన 20 టెస్టు పోటీలలో ఆస్ట్రేలియా 13 టెస్టులలో విజయం సాధించింది. భారత జట్టు రెండు టెస్టులలో మాత్రం విజయం సాధించింది, మిగిలిన ఐదు టెస్టుల ఫలితం తేలలేదు.

టెస్ట్ కార్యక్రమం

మొదటి టెస్ట్ బొంబాయిలో నవంబర్ 4 - 9
రెండవ టెస్ట్ కాన్పూర్‌లో నవంబరు 15-20
మూడవ టెస్ట్ ఢిల్లీలో నవంబరు 28 డిసెంబరు 3
నాల్గవ టెస్టు కలకత్తాలో డిసెంబరు 12-17
ఐదవఆఖరిటెస్టుమద్రాసులో డిసెంబరు 24-29

భారతదేశంలో హంగరీ ఫుట్‌బాల్ జట్టు పర్యటన

మద్రాసు, అక్టోబరు 30

కలకత్తా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ప్లాటినమ్ జూబిలీ ఉత్సవాల సందర్భంగా హంగరీ ఫుట్‌బాల్ టీమ్ మనదేశంలో వచ్చే సంవత్సరం పర్యటిస్తుంది.

ఈ విషయాన్ని అఖిలభారత ఫుట్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యం. దత్తారాయ్ ఈరోజు యిక్కడ తెలియజేశారు. ఈ సందర్భంగా రష్యా టీముకూడా ఆహ్వానింపబడింది.

సోషలిస్టు ప్రజాస్వామిక వ్యవస్థ నిర్మాణ కృషిలో వైఫల్యం

శ్రీ నిజలింగప్పకు ముగ్గురు కాంగ్రెస్ నాయకుల లేఖ

న్యూఢిల్లీ, అక్టోబరు 21

సోషలిస్టు ప్రజాస్వామ్య లౌకిక భారత దేశాన్ని నిర్మించేందుకు పీఠంగా కాంగ్రెసు సంస్థ పని చేసేటట్లు చర్యలు తీసుకొనడంలో నిజలింగప్ప విఫలమైనందుకు విచారం ప్రకటిస్తూ సీనియర్ కాంగ్రెస్‌నాయకులు సయ్యద్ అహ్మద్ టి. యన్. తివారీ, కృష్ణకాంత్, ఎం. వి. కృష్ణప్ప నేటిరాత్రి ఆయనకు ఒక లేఖ వ్రాశారు.

బ్యాంకుల జాతీయకరణ తర్వాత మత శక్తులకు వ్యతిరేకంగా ప్రజాశక్తులను సంఘటితపరచి, ప్రధానమైన ఆర్థిక సమస్యల వైపు ప్రజల దృష్టిని మళ్ళించుటకు ఏమి చర్యలు తీసుకొన్నారో తమకు తెలపాలని ఆయనను కోరారు.

దశసూత్ర ఆర్థిక ప్రణాళికను అమలు చేయడంలో మన పార్టీ పూర్తిగా విఫలమైంది. ఈ దశసూత్ర ప్రణాళికను అమలు చేయవలసిన అవసరాన్నిగూర్చి మన పార్టీపై ప్రజలకు తెలియజెప్పవలసిన బాధ్యత వుంది. బెంగుళూరు ఆర్థిక ప్రణాళిక ప్రజలలో ఎంతో ఆసక్తి కల్గించింది, అని వారు పేర్కొన్నారు.

మన పార్టీపై ప్రజలకు కలిగిన విశ్వాసాలను సద్వినియోగం చేసుకోవలసినబాధ్యత మన పార్టీ యంత్రాంగం మీదవుంది అని నాయకులు హెచ్చరించారు.

దేశంలో మతశక్తులను రెచ్చగొట్టటం ద్వారా ప్రజలలో కల్గిన ఉత్సాహాన్ని వమ్ము చేయాలని కొన్ని అభివృద్ధి నిరోధకశక్తులు ప్రయత్నించాయి. భారతదేశ లౌకిక రాజ్యాంగంపై ప్రజలకుగల నమ్మకాలను చెదరగొట్టాలని కొన్ని రాజకీయపార్టీలు ప్రయత్నించాయి. ఈ విధంగా ఆర్థిక విధానాలపై ప్రజలలో గల్గిన ఆసక్తిని కులమత ఘర్షణలవైపు ఈ అభివృద్ధి నిరోధక శక్తులు కేంద్రీకరింప చేశాయి" అని వీరు తమ లేఖలో పేర్కొన్నారు.

ఇలాంటి క్లిష్ట సమయంలో కాంగ్రెసు సంస్థ ఎంతో నిర్మాణాత్మకమైన కృషి చేయవలసింది. ప్రజలలో ఆర్థిక ప్రణాళికపై విశ్వాసాన్ని పెంపొందింపచేయటానికి కృషి చేయుటమేగాక, సోషలిస్టు ప్రజాస్వామ్య లౌకిక భారత దేశాన్ని నిర్మించటానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసింది అని వారు పేర్కొన్నారు.

కాని, ఈలాంటి క్లిష్ట సమయంలో కాంగ్రెసు యంత్రాంగాన్ని పని చేయించటానికి కాంగ్రెసు అధ్యక్షులుగా మీరు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విషయం మీ దృష్టికి తేవలసి వచ్చినందుకు విచారిస్తున్నామని వారు వ్రాశారు.

'దశసూత్ర ఆర్థిక ప్రణాళికద్వారా ప్రజలలో కలిగిన చైతన్యాన్ని సద్వినియోగపరచటానికి వివిధ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలకు గాని, కాంగ్రెసు వ్యక్తులకుగాని మీరు ఎలాంటి ఆదేశాలూ పంపలేదని మేం భావిస్తున్నాము. సాహిత్యం, కరపత్రాల ద్వారా మన పార్టీ కార్యకర్తలకు విషయాలన్ని బోధపరచి, ప్రజలలోకి వెళ్ళి బోధించటానికి కార్యకర్తలను తయారు చేయవలసిందని మేం భావిస్తున్నాం అని వారు తమ లేఖలో స్పష్టం చేశారు.

కాంగ్రెస్ సంస్థను ఈ విధంగా తీర్చి దిద్దటంలో మీరు ఎలాంటి ప్రయత్నాలు చేశారో మాకు తెలియచేయగలరా అని వారుకోరారు.

'మీరు చేసిన ప్రయత్నాలు మాకు సాధ్యమైనంత త్వరలో తెలియచేయగలరని మేం కోరుతున్నాం అని ఈ నాయకులు తమ లేఖలో స్పష్టంచేశారు.

వివిధ రాష్ట్రాలలో పరిస్థితి

పశ్చిమబెంగాల్‌లోని 56 మంది ఎ.ఐ.సి.సి. సభ్యుల్లో 20 మంది రిక్విజిషన్‌పై సంతకాలు చేశారు. ప్రస్తుతం ఎ. ఐ. సి. సి. సభ్యులు కలకత్తాలో లేనందువల్ల ఎక్కువ సంతకాలు చేయించలేక పోయామని, మరికొంతమంది సంతకాలు చేయగలరని ప్రధాని అనుచరు లొకరు తెలియచేశారు.

, 20 మంది సంతకాలతో గూడిన ఉత్తరాన్ని తీసుకొని పశ్చిమ బెంగాల్ మాజీ కాంగ్రెసు మంత్రి అరుణకాంతఘోష్ కలకత్తా నుండి రేపు ఢిల్లీ చేరారు.

ఉత్తరప్రదేశ్‌లోని సి. బి. గుప్తావర్గంలోని కొంతమంది ప్రధాని వర్గంలోకి చేరినట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది తమవైపు చేరారో తెలపటానికి ప్రధాని వర్గీయులు నిరాకరిస్తున్నారు.

రాజస్థాన్‌లోని 35 మంది ఎ. ఐ. సి. సి. సభ్యుల్లో 31 మంది రిక్విజిషన్‌పై సంతకాలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కొంతమంది కాంగ్రెసువర్కింగ్ కమిటీ సభ్యులతోకలసి వేరే పత్రంపై సంతకం చేశారని తెలుస్తూంది. ఈరోజు రాత్రి ముఖ్యమంత్రి నివాసంలో రాజస్థాన్ ఏ. ఐ. సి. సి సభ్యులు సమావేశమయ్యారు. రిక్విజిషన్‌పై సంతకాలు చేసినా పార్టీ ఐక్యత కాపాడాలని తాము వాంఛిస్తున్నట్లు శ్రీ సుఖాడియా పత్రికా విలేకరులకు తెలియచేశారు.

తమిళనాడు రాష్ట్రంలోని 44 మంది సభ్యుల్లో 20 మంది సంతకాలు చేశారు. కామరాజ్ ముఖ్య అనుచరుడైన శ్రీ కె. టి. కోసలరాం, మాజీ ముఖ్యమంత్రి యం. భక్తవత్సలం ఇందుకు నాయకత్వం వహించారు. అయితే సంతకాలు చేసినవారిని కామరాజ్ అనుచరులు బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. 'రిక్విజిషన్' యొక్క నిజ పరిస్థితి' తెలుసుకొన్న పిదప సంతకాలు చేసిన వారు తిరిగి తమను సమర్థిస్తారని కామరాజ్ అనుచరులు వాదిస్తున్నారు.

కేరళలో గూడ ప్రధానికి అనుకూలంగా పరిస్థితి మారుతున్నట్లు గోచరిస్తుంది. రాజ్యసభ కాంగ్రెసు నాయకుడైన శ్రీ కరుణాకరన్ రిక్విజిషన్‌పై సంతకం చేస్తారని తెలుస్తోంది. కేరళ రాష్ట్ర కాంగ్రెసులో ఇది గణనీయమైన మార్పుగా భావింపబడుతుంది. అయితే ఇటీవల బెంగుళూరులో జరిగిన సిండికేటు నాయకుల సమావేశానికి కేరళ రాష్ట్ర కాంగ్రెసుపార్టీ అధ్యక్షులు శ్రీ టి. సి. దావా హాజరవటం గమనార్హం.

మాంసం త్వరగా ఉడకాలంటే....

న్యూఢిల్లీ, అక్టోబరు 30

ఎంతటి ముదురుమాంసమైనా సరే తొందరగా ఉడకాలంటే అందులో అనాసపండు ముక్క వేస్తే సరిపోతుంది.

అనాసపండులో మాంసాన్ని తొందరగా ఉడికించే ద్రవం వుంటుందని మనీలాలోని పశు సంవర్ధకశాఖకు చెందిన ఒక పత్రిక కనిపెట్టింది.

మాంసాన్ని తొందరగా ఉడికించేందుకు కూరగాయల పదార్థాన్ని వాడాలనే విషయం భారతీయులకు సుపరిచితమే. ప్రెషర్ కుక్కర్లుకొనే తాహతులేని గృహిణులు కేరళలో బొప్పాయి ముక్కలువేసి మాంసాన్ని తొందరగా ఉడికిస్తారు. బొప్పాయి ముక్క ఒకటి ఉడికే మాంసంలో వేస్తే చాలు ఎంత ముదురుమాంసమైనా సరే యిట్టే ఉడికిపోతుంది.

బ్యాంకుల దగాచేసిన విద్యార్థుల పట్టివేత

మీరట్, అక్టోబరు 29

దొంగ పత్రాలతోనూ, దొంగ సంతకాలతోనూ చాలా బ్యాంకుల్లోనుండి డబ్బును పొందిన ముగ్గురు విద్యార్థులను నేడు ఇక్కడి పోలీసులు అరెస్టు చేశారు.

ఇక్కడి పంజాబు నేషనల్ బ్యాంకునుండి శ్రీ ప్రేమ్‌శాహ్ ఖాతానుండి దొంగతనంతో రు. 1900 చెక్కును విడిపించుకునేందుకు ప్రయత్నించిన ఒక కాలేజీ విద్యార్థి పట్టుబడ్డాడు.

అతని సాయంతో మిగతా యిద్దరు విద్యార్థులను పోలీసులు పట్టుకున్నారు. వారినుండి కావలసినన్ని పాసుబుక్కులు, చెక్కుబుక్కులు, రబ్బరు స్టాంపులు తదితరపత్రాలు స్వాధీనం చేసుకోబడ్డాయి.

గత మూడునెలలుగా వీరు ఇక్కడి బ్యాంకులనుండి దొంగ సంతకాలతో రు. 10 వేలకుపైగా డబ్బు పొందారు.

భవనం కప్పు కూలి నలుగురి దుర్మరణం

సిమ్లా, అక్టోబరు 29

ఇక్కడికి 70 కిలోమీటర్ల దూరంలోగల జుబ్బల్‌లో మాజీ సంస్థానాధీశుని భవనంకూలినందువల్ల నేడు నలుగురు మరణించారు.

భవనంపై కప్పుకు మంటలు వ్యాపించటంవల్ల కూలిపోయింది. మంటలవల్ల భవనం ముందుభాగమంతా కాలిపోయింది. నష్టం రు. 2 కోట్లు వుంటుందని అంచనా.

మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినవారిలో 20మంది గాయపడ్డారు.


దిగ్విజయముగా ప్రదర్శింపబడుచున్న
3 వ వారంలో
సాధనా వారి
సంతానం
దర్శకత్వం : రంగనాథదాస్ ☆ యస్. వి. ప్రసాద్
... జయలక్ష్మి రిలీజ్ ...


జాతీయ పొదుపు ఉద్యమసంస్థ ప్రపంచమంతటా వున్న పొదుపు సంస్థలతో కలిసి ప్రపంచ పొదుపు దినాన్ని జరుపుకొంటున్నది.

ఈరోజుతో ప్రారంభించి జాతీయ పొదుపు పక్షాన్ని భారత దేశమంతటా మేము జరుపుతున్నాము.

కఠినమైన ఆచరణ ఎప్పుడూ ఎన్నదగినదే, ఈనాడు మీరు, మీ కుటుంబానికి ఇది యెంతో అవసరమైనది

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో కోట్ల రూపాయలు సేకరించటము చిన్న మొత్తాల పొదుపు ఉద్యమము లక్ష్యముగా పెట్టుకొన్నది. ఆర్థికాభివృద్ధిని కొనితెచ్చే ప్రణాళికలకు ఈ సొమ్ము వినియోగపడుతుంది.

దేశవ్యాప్తమైన ఈ ప్రయత్నంలో ప్రతి పొదుపూ తన పాత్ర పూర్తిగా నిర్వహించాలని దేశం ఆశిస్తున్నది.

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ
69/318

దళిత వర్గాలకు మేలు చేయలేని ప్రభుత్వ విధానాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 30

సమాజంలోని దళితవర్గాల ఉద్ధరణకు ప్రత్యేక చర్యలు అవసరమనీ, ప్రస్తుత ప్రభుత్వ విధాన పరిధిలో వారికి చాలా కొద్ది మేలు మాత్రమే జరుగుతుందని ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులుగా గాడ్గిల్ స్పష్టం చేశారు.

ప్రభుత్వ మూలవిధానాలు దళిత వర్గాల సమస్యల జోలికిపోకుండా వున్నాయనీ అందువల్లనే దళితవర్గం పరిస్థితిలో మార్పు లేకుండా పోతున్నదని నాల్గవ ప్రణాళికపై కమ్యూనికేటర్ తాజా సంచికలో రాశారు.

సమాజంలోని వ్యత్యాసాలను తొలగించాలంటే ప్రత్యేక చర్యలు తీసుకోవటం అవసరమనీ అటువంటి చర్యలు తీసుకోవటం "సులభం" మాత్రం కాదనీ ఆయన అన్నారు.

ప్రగతిపథంలో అడ్డంకులు

ప్రగతి పథంలో రెండు అడ్డంకులు వున్నాయని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.

వెనుకబడిన దేశంలో జరుగుచున్న అభివృద్ధి క్రమంలో దళితవర్గాల ప్రయోజనం పొందలేరు. ఇదివరకే కీలక స్థానాల్లో వున్నవారుమాత్రమే డబ్బు చేసుకుంటారు. వీరి సంపద ఒక పెద్ద పట్టణంలోని కీలక స్థానంలోగల భూమికి పెరిగేవిలువమాదిరిగా వుంటుందని గాడ్గిల్ చమత్కరించారు.

రెండవ అడ్డంకి ప్రభుత్వ విధానం అమలులో వుంది. ప్రభుత్వం యిచ్చే సహాయం అది ఏ విధంగా పొందాలనే పద్ధతులు తెలిసినవారే పొందుతున్నారు. ఈ విధంగా ధనికులు మధ్యతరగతివారే లాభపడి దీనవర్గం స్థితి ఎప్పటి మాదిరిగానే వుండిపోయున్నది.

భూమిలేని కార్మికుల మెరుగుదలకు సూచన

భూమిలేని కార్మికులు, ఆదివాసులు ఇతర వెనుకబడిన జాతులను ఉద్ధరించేందుకు దేశ వ్యాపితంగా ప్రయోగిక పథకాలు అనుసరించాలని గాడ్గిల్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు నిర్వహణవల్ల పొందిన అనుభవంతో ఐదవ పంచవర్ష ప్రణాళికలో పెద్ద పథకాన్ని చేపట్టవచ్చునని ఆయన అన్నారు. (పి. టి. ఐ)

కాశ్మీర్‌లో 6,200 అడుగుల ఎత్తుగల ఒక కొండపై ఒక టెలివిజన్ స్టేషను నిర్మిస్తారు. ఇది 1971 కి పూర్తికావచ్చు.

కాకినాడ స్త్రీల కళాశాల విద్యార్థిని ఆత్మహత్య

ప్రిన్సిపాల్ అవమానించిన ఫలితంగా

కాకినాడ, అక్టోబరు 28

కాకినాడ ప్రభుత్వ స్త్రీల కళాశాలలో చదువుచున్న బూదేవి అనే పి. యు సి. విద్యార్థిని క్వార్టర్లీ పరీక్షల్లో కాపీ చేస్తున్నదనే అనుమానం చేత వారు. ప్రిన్సిపాల్ కలిసి ఆ అమ్మాయిని తీసుకువెళ్ళి వివస్త్రను చేసి దుస్తులన్నీ పరిశోధించినప్పటికి ఏమీ దొరకలేదట. ఈ అవమానాన్ని భరించలేక ఆ అమ్మాయి 23వ తేదీ విజయదశమినాడు ఎండ్రిన్ త్రాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయమై ప్రజలు ఆందోళన చెందుచున్నారు. విద్యార్థినులు చాల భయభ్రాంతులై ఉన్నారు. ఈ విషయంలో ప్రిన్సిపాలు చాల నిరంకుశంగా ప్రవర్తించారని అంటున్నారు.

ఇదివరకే ఈ ప్రిన్సిపాల్‌మీద అవినీతి ఆరోపణలు ఉన్నట్లు, బిల్డింగు, లేబరేటరీ పరికరాల విషయంలోను వేల రూపాయలు గల్లంతైనట్లు. ఈ విషయమై జరిగిన ఎంక్వయిరీలో విద్యాశాఖలో ఉన్న ఒక ఉన్నతాధికారి ఈ ప్రిన్సిపాల్‌కు సాయంచేస్తున్న మూలంగా ఏచర్యతీసుకోలేదని తెలుస్తూంది. ఈమె చర్యలలో తనతో సహకరించని వారిని ఏదో ఒక నెపంతో కొంతమంది లెక్చరర్లను అధికారంలోవున్న తన మిత్రుల మద్దతు ద్వారా ట్రాన్సుఫరు చేయించినట్లు అనుకొంటున్నారు.

ఈ కాలేజీ స్థాపించిన మొదటి రోజులలో ప్రిన్సిపాల్ ఉద్యోగానికి వచ్చిన పి. హెచ్. డి. లను, ప్రథమ తరగతి ఎం. ఎ. లను కాదని మూడవ తరగతి అయిన ఈమెను స్వర్గీయ కాంగ్రెసు మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి రికమెండేషన్ వల్ల అనాటి అన్నవరం దేవస్థానం అధ్యక్షుడు శ్రీ గోపాలరావు సహాయంతోనూ నెల్లూరునుంచి వచ్చిన ఈమె ప్రిన్సిపాల్ అయినారు. అప్పటినుంచి ఈ కాలేజి కుంటుపడుతూ అభివృద్ధి కాకుండాపోయింది.

ఈమె విద్యార్థినుల ఉత్తరాలే కాకుండా చుట్టాల లెక్చరర్ల ఉత్తరాలు కూడా చింపి చదువుకొంటుండటం చేత కాలేజి పోస్టుబాక్సు అధికారులకు రిపోర్టు చేసి తమ ఉత్తరాలు ఈమెకు ఇవ్వకుండా చేశారట.

ఈమె నిరంకుశ ప్రవర్తన, అవినీతి మొదలగు విషయాలలో విద్యాశాఖచేత, ఉన్నత పోలీసు ఎంక్వయిరీ చేయించాలని, రిపోర్టులు గల్లంతు చేయకముందే ఈమెను సస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. (పి. వి.)

సెకండరీగ్రేడ్ ట్రైనింగ్ రద్దుకు ప్రభుత్వ యోచన

రాష్ట్ర విద్యామంత్రి వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 29

వచ్చే సంవత్సరం నుంచి ఉపాధ్యాయులకు సెకండరీగ్రేడ్ ట్రైనింగును రద్దుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని నేడిక్కడ విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలిపారు.

సామాజికాభివృద్ధి సమితి, భారత అంతర్జాతీయ కేంద్రాల ఆధ్వర్యాన జరిగిన సెమినార్‌లో 'జాతీయసమైక్యతకు యువజనుల శక్తి' అనే అంశంపై ప్రసంగిస్తూ పై విషయాన్ని వెల్లడించారు.

భవిష్యత్తులో ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంటుకు కనీస అర్హతగా ఇంటర్మీడియట్‌ను నిర్ణయిస్తామని అన్నారు.

అప్పుడు ఉపాధ్యాయుల అర్హత ప్రమాణాలలో మెరుగుదల ఉంటుందని చెప్పారు.

కొఠారి కమిషన్ సిఫార్సులను ప్రస్తావిస్తూ సిఫార్సుల అమలుకు వనరుల పరిస్థితి అననుకూలంగా ఉన్నదని, ఉపాధ్యాయునికి ఒకరికి రు. 5 లు పెంచితే యేడాదికి రు. 3 కోట్లు అదనంగా వ్యయమవుతుందని అన్నారు.

జాతీయ విద్యా సమితి సిఫార్సు పైననే విద్యా విధానంలో మార్పు చేయటం జరిగిందని, పరిశోధనను సాధించేంతవరకు విద్యా సంస్కరణలపై ప్రయోగాలు యింకా కొంత కాలంపాటు జరుగుతాయని ఆయన తెలిపారు.


జలుబు దగ్గు అనోలియమ్ క్షణాల్లో రాస్తే చప్పున తగ్గిపోతాయి
జలుబులను దగ్గులను నివారించే మరొక అమోఘమైన శక్తి
అనోలియమ్‌లో 6 శక్తివంతమైన ఔషధాలు ఉంటాయి. ఒక్కొక్కటి ప్రత్యేకమైన శక్తికలది. వైద్యశాస్త్ర ప్రమాణమైనవి. ప్రగాఢమైన శక్తిగలవి.
జలుబులు, దగ్గులు, రొంపభారం వగైరాలంటే ముక్కు, గొంతుక, రొమ్ము వీటిమీదా, వీటి చుట్టూ కొంచెం అనోలియమ్ మర్దనా చెయ్యండి.
అనోలియమ్ చప్పున చల్లగా గుణం ఇస్తుంది. సరసమైన వెలకలది.
ఇది అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి
అనోలియమ్


యస్. వి. యస్. ఫిలిమ్సు
నిండుహృదయాలు
నిర్మాత: యం. జగన్నాథరావు దర్శకత్వం: కె. విశ్వనాథ్
తన తండ్రిని చంపిన హంతకుడి రక్తాన్ని కళ్ల జూస్తానన్నవాడు. హంతకుడి కొడుకుని రక్తసంబంధానికి మించి ఆదరించి ప్రేమించి తమ్ముడిలాగా చూసుకున్నాడు! దాని ఫలితం ఏమిటి?
ఎన్నో "నిండుహృదయాల" కుటుంబగాథ! సకుటుంబంగా నేడే చూడండి!!
2 వ వారం

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్టుప్రింటర్స్, విజయవాడ-4.